

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

10-10-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 251, పేజీలు : 10+4 వెల : 6.50


## దేశంలో కులగణనకు సిడబ్ల్యుసి ఏకగ్రీవ మద్దతు

5లో

## బిజెపి ఫేర్‌వెల్‌కు మోగిన నగారా: ఖర్గే

# మార్చి, ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు





సోమవారం విజయవాడలో జరిగిన వైఎస్సార్సీ విస్తృత స్థాయి సమావేశంలో ప్రసంగిస్తున్న సిఎం జగన్. హాజరైన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు

- రాష్ట్రంలో మళ్లీ మన ప్రభుత్వమే
- వైఎస్సార్సీ విస్తృత సమావేశంలో సిఎం జగన్
- 99% వాగ్దానాలు నెరవేర్చాం.. ఫిబ్రవరిలో కొత్త మేనిఫెస్టో
- 25 నుంచి 3 ప్రాంతాల్లో బస్సు యాత్రలు
- నవంబర్ 10 దాకా జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులు
- డిసెంబర్ 11 నుంచి 'ఆడుదాం ఆంధ్ర'
- అన్ని ప్రాంతాల అభివృద్ధికే 3 రాజధానులు
- చంద్రబాబుపై రాజకీయ కక్షలేదు, అరెస్టు సమయంలో లండన్‌లోనే ఉన్నా
- చంద్రబాబును మోయడమే పవన్ పని: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో మళ్లీ తమ ప్రభుత్వమే వస్తుందని, ప్రజలను నమ్ముకున్నాం, వారికిచ్చిన వాగ్దానాలన్నింటిని నేరవేర్చాం కాబట్టే ఇంత నిర్భయంగా,ధీమా ఈ విషయం చెబుతున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వైఎస్సార్సీ తప్ప ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న పార్టీ దేశంలోనే లేదన్నారు.2018లో ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో అధికారం ఇచ్చారన్నారు.వారి ఆశల మేరకు పాలన అందించామన్నారు. ప్రజలు మనలను ఈ సారి ఎన్నికల్లో గతంలో కన్నా ఘన విజయం అందిస్తారని తెలిపారు.పరిపాలన వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశలో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామన్నారు.52 నెలలుగా ప్రజలకు తొలి సేవకుడిగా బాధ్యతగా వ్యవహరించానన్నారు. అధికారం బాధ్యతను ఇచ్చిందన్నారు. మన ప్రభుత్వం సువర్ణాక్షాలతో లిఖించేలా పాలన అందించామన్నారు.మూడు ప్రాంతాల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ మూడురాజధానుల ఏర్పాటు చేస్తామన్నారు. వైఎస్సార్సీపీ తప్ప ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్న నమ్మకంతోనే ప్రజల ముందుకు వెళ్తున్నామన్నారు.విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో వైకాంగ్రెస్‌పార్టీ క్షేత్రస్థాయి నుంచి ఎంఎల్ఏలు తదితర ప్రజాప్రతినిధులు, పార్టీనేతలు, ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా సిఎం జగన్ మాట్లాడుతూ వైకాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలంతా నా కుటుంబసభ్యులే నన్నారు. 52నెలల పాలనలో వ్యవస్థలో అనేకమార్పులు తీసుకువచ్చా

≫2



## అర్థశాస్త్రంలో క్లాడియాకు నోబెల్

**స్టాక్‌హోం, అక్టోబరు 9:** 2023 సంవత్సరానికి గాను ఆర్థిక శాస్త్రంలో అమెరికాకు చెందిన క్లాడియా గోల్డిన్‌కు నోబెల్ పురస్కారం లభించింది. మహిళల లేబర్ మార్కెట్ ఫలితాలపై విశేష కృషి చేసినందుకుగాను ఆమెకు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ ఈ బహుమతిని కేటాయించింది. క్లాడియా గోల్డిన్ అమెరికాకు చెందిన ప్రముఖ లేబర్ ఎకనమిస్ట్. హార్వర్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. మహిళా శ్రామికశక్తి, సంపాదనలో లింగ వ్యత్యాసం, ఆదాయ అసమానత, సాంకేతిక మార్పు, విద్య, వలసలతో సహా అనేక రకాల అంశాలపై ఆమె పరిశోధన చేశారు. 1990 ల్లోనే హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక విభాగంలో పనిచేసిన ఏకైక మహిళ క్లాడియా గోల్డిన్. మహిళా ఆర్థిక శక్తిపై ఆమె తీవ్రమైన పరిశోధన చేశారు. నోబెల్ బహుమతుల విజేతలను ప్రకటించే క్రమంలో ఇప్పటికే వైద్య, భౌతిక రంగాల్లోని అవార్డు గ్రహీతలను ప్రకటించిన కమిటీ బుధవారం రసాయన శాస్త్రం, గురువారం సాహిత్యం, శుక్రవారం నోబెల్ శాంతి రంగాల్లో బహుమతుల విజేతలను ప్రకటించింది. చివరగా ఈ నెల 9న ఆర్థికశాస్త్రంలో విజేతను ప్రకటించింది జ్యూరీ. నోబెల్ విజేతలకు డిసెంబరు 10న బహుమతులను ప్రదానం చేస్తారు. గత యేడాది నోబెల్ గ్రహీతలకు 10 మిలియన్ల స్వీడిష్ క్రోనర్లు అందజేశారు. ఈసారి ఆ బహుమతిని మరింత పెంచుతూ 11 మిలియన్ల క్రోనర్లు ఇవ్వనున్నారు.



# నవంబర్ 30న తెలంగాణలో పోలింగ్

- మరో నాలుగు రాష్ట్రాలకూ షెడ్యూలు విడుదల చేసిన సిఇసి రాజీవ్ కుమార్
- చత్తీస్‌గఢ్‌లో రెండు దశలుగా పోలింగ్
- మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరంలో ఒకే విడతలో ఎన్నికలు
- డిసెంబర్ 3న కౌంటింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 9:** 2024 సార్వత్రిక సమరానికి ముందు కీలకమైన ఐదు రాష్ట్రాల ఎన్నికలకు నగారా మోగింది. తెలంగాణతో పాటు రాజస్తాన్, మిజోరాం, మధ్య ప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం సోమవారంనాడు ఢిల్లీలో షెడ్యూల్ ప్రకటించింది. మధ్యప్రదేశ్, రాజస్తాన్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఇసి వెల్లడించింది. రాజస్తాన్‌లో నవంబర్ 23న,మధ్యప్రదేశ్‌లో నవంబర్ 17న ఎన్నికలు జరగనున్నాయి. చత్తీస్‌గఢ్‌లో రెండు విడతల్లో పోలింగ్ జరపనున్నట్లు ఈసీ తెలిపింది. నవంబర్ 7,17వ తేదీల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొంది. మిజోరంలో నవంబర్ 7న... చివరగా నవంబర్ 30న తెలంగాణలో పోలింగ్ నిర్వహించనున్నారు. అన్ని రాష్ట్రాల ఎన్నికల కౌంటింగ్ డిసెంబర్ 3న జరగనుంది. కౌంటింగ్ పూర్తయిన వెంటనే అదే రోజు ఫలితాలు విడుదల చేయనున్నట్లు ఈసీ ప్రకటించింది. తెలంగాణలో మొత్తం 119 స్థానాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా... మధ్యప్రదేశ్‌లో 230,రాజస్తాన్‌లో 200,చత్తీస్‌గఢ్‌లో 90,మిజోరాంలో 40 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. షెడ్యూల్ విడుదలతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చింది.

ఐదు రాష్ట్రాల్లో మొత్తం ఓటర్లు 16 కోట్లు, పురుష ఓటర్లు 8.2 కోట్లు, మహిళా ఓటర్లు 7.8 కోట్లు, తొలిసారి ఓటు వేసేవారు 60.2లక్షలు ఉన్నారు. మొత్తం పోలింగ్ స్టేషన్లు 1.77 లక్షలు ఏర్పాటు చేయనున్నారు. రాజస్తాన్‌లో అక్టోబర్ 30న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు తుది గడువు నవంబర్ 6న, నామినేషన్ల పరిశీలన నవంబర్ 7న, నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 9న ఉండనుంది. ఇక్కడ మొత్తం ఓటర్లు 5కోట్ల 25లక్షల మంది ఉన్నారు. మధ్యప్రదేశ్‌లో అక్టోబర్ 21న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇక్కడ మొత్తం ఓటర్లు ఐదు కోట్ల 60లక్షల మంది ఉన్నారు. చత్తీస్‌గఢ్‌లో అక్టోబర్ 13న తొలి విడత నోటిఫికేషన్, అక్టోబర్ 21న రెండో విడత నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇక్కడ

≫2



## హైకోర్టులో చంద్రబాబుకు షాక్

# 3 కేసుల్లో పిటిషన్లు కొట్టివేత

### ముందస్తు బెయిలు అభ్యర్థనకు తిరస్కృతి

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో విపక్షనేత నారా చంద్రబాబు నాయుడుకు హైకోర్టు షాకిచ్చింది.ఆయన ఫైబర్‌నెట్, అమరావతి ఇన్నర్‌రింగ్‌రోడ్డు,అంగళ్లు కేసులో హైకోర్టులో దాఖలు చేసిన మూడు ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తూ సోమవారం హైకోర్టు తీర్పును వెలువరించింది.ఈ మూడు కేసులపై హైకోర్టు ఇటీవల విచారణ పూర్తి చేసి తీర్పును రిజర్వు చేసింది. ఎపిలో అమరావతి పరిధిలో మాస్టర్ ప్లాన్ డిజైనింగ్, ఇన్నర్‌రింగ్ రోడ్డు,దానిని అనుసంధానించే రహదారుల ఎలైన్‌మెంట్ వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని అదికార పార్టీకి చెందిన మంగళగిరి ఎంఎల్ఏ ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సిఐడి గత ఏడాది మే 9న పలువురిపై కేసును నమోదు చేసింది.చంద్రబాబును మొదటి నిందితునిగా ఈ కేసులో సిఐడీ పేర్కొంది.ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ చంద్రబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.ఈ కేసులో చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సిద్దార్ధ లూథ్రా వాదనలు వినిపించారు. సిఐడి తరపున ఏజీ శ్రీరామ్ వాదనలువ వినించారు.ఉభయ పక్షాల వాదనలు పూర్తయిన తరువాత న్యాయస్దానం తీర్పు రిజర్వ్ చేసింది.ఈ రోజు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.గత ప్రభుత్వహాయంలో ఫైబర్‌నెట్ అక్రమాలు జరిగాయంటూ చంద్రబాబు సిఐడి కేసు నమోదు చేసింది,ఈ కేసులో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు సిద్దార్ధ లూథ్రా,సిద్దార్ధ అగర్వాల్ వాదనలు విన్పించారరు.ప్రభుత్వ విధాన నిర్ణయాలకు చంద్రబాబును బాధ్యున్ని చేయడం సరికాదని,ఈ కేసులో ఆయన ప్రమేయం లేదని వాదించారు.ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు.చంద్రబాబుపై ఈ కేసులో పక్కా ఆధారాలున్నాయని, విచారణ జరుపకుండానే ఆయన ముందస్తు బెయిల్ కోరడం,కేవలం సాక్షులను ప్రభావితం చేయడానికని సిఐడీ తరపున ఎజి శ్రీరామ్ వాదించారు.

ఈ బెయిల్ పిటిషన్ హైకోర్టు కొట్టివేసింది."సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధబేరి" ఆగస్టు 4న అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు వివాస్పదంగా మారాయి.ఈ నేపథ్యంలో అంగుళ్ళలో వైకాంగ్రెస్‌పార్టీ, టిడిపి కార్యకర్తల మధ్య ఘర్షణలు చెలరెగాయి.ఈ సందర్భంగా ఇరువర్గాలపై నమోదైన కేసుల్లో టిడిపి నేతలపై చంద్రబాబుతో సహా 179మందిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకున్నారు.ఈ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది.

**చంద్రబాబు బెయిల్, సిఐడి కస్టడీ పిటిషన్లను డిస్మిస్ చేసిన ఎసిబి కోర్టు**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్. సిఐడి కస్టడీ పిటిషన్లు రెండింటిని ఎసిబి కోర్టు సోమవారం మధ్యాహ్నాం తరువాత డిస్మిస్ చేసింది.తీర్పు సమయంలో ఎసిబి కోర్టు న్యాయవాది ఎటువంటి కీలక వ్యాఖ్యలు చేసినట్లు సమాచారంలేదు.ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి వుంది.చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే, సిఐడి తరపున ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదించారు.గత శుక్రవారం విజయవాడ ఎసిబి కోర్టులో వాదనలు ముగిసాయి.ఈ కేసులో తీర్పును కోర్టు రిజర్వు చేసినట్లు న్యాయమూర్తి హిమబిందు ప్రకటించారు. ఈ రోజు తీర్పును

≫2

## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై 'సుప్రీం' విచారణ నేటికి వాయిదా

2లో

## ఐఆర్ఆర్ కేసులో మరో ఐదుగురు నిందితులు

### వారిలో నారాయణ భార్య రమాదేవి

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది.ఈ కేసులో ఇప్పటికే మాజీ సిఎం చంద్రబాబు, మాజీ మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ మరికొంత మంది నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో నారా లోకేష్, నారాయణలను తదుపరి ఆదేశాల వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. లోకేష్ ముందస్తు బెయిల్ పిటిషన్ న్యాయస్దానం విచారణ పరిధిలో ఉంది.తాజాగా ఈ కేసులో నిందితుడు నారాయణ భార్య రమాదేవితో సహా, నారాయణ కళాశాల ఉద్యోగి ధనుంజయ్‌కుమార్ భార్య ప్రమీల, నారాయణ బంధువు ఆవుల మణిశంకర్, నారాయణ భార్య రమాదేవి బంధువు రాపూరి సాంబశివరావు, వరుణ్‌కుమార్ కొత్తాపు పేర్లును సీఐడీ నిందితుల జాబితాలో చేర్చింది.

ఈ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌ను ఎపి హైకోర్టు సోమవారం కొట్టివేసింది. ఇక ఈ కేసులో నారాయణ, లోకేష్‌లను విచారణకు హాజరు కావాల్సింది సిఐడి ఆదేశించింది.

# కృష్ణాజలాలపై న్యాయపోరాటం

### కేంద్ర నోటిఫికేషన్ వ్యతిరేకిద్దాం: సిఎం జగన్



ఇరిగేషన్ శాఖ అధికారులతో సిఎం జగన్ ఉన్నతస్థాయి సమావేశం

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జలాలపై పునః సమీక్షను చేసేందుకు కేంద్రం ప్రభుత్వం కొన్ని విధి,విధానాలను మార్పుస్తూ జారీ చేసిన నోటిఫికేషన్ అంశంపై తీవ్రంగా స్పందించాలని ఎపి ప్రభుత్వం అభిప్రాయపడుతుంది. ఈ క్రమంలో కేంద్రం నీటి జలాల కేటాయంపు అంశాలపై జారీ చేసిన మార్గదర్శకాల అభ్యంతరం తెలుపుతూ ప్రధాని నరేంద్రమోడీ,కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలకు మరో పర్యాయం లేఖ రాయాలని నిర్ణయించారు.కృష్ణానది జలాల పంపిణీపై రాష్ట్ర ప్రయోజానికి సంబంధించి ఏ మాత్రం రాజీ పడొద్దని అధికారులకు సిఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు.

జలవనరుల శాఖ అధికారులతో తన మజిలీ కార్యాలయంలో సిఎం జగన్ సోమవారం కీలక సమీక్షా సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాలపై కేంద్రం తాజా విధివిధానాలు జారీ చేసిన దృష్ట్యా వీటిపై సమావేశంలోచర్చించారు. మంత్రి అంబటి రాంబాబు, జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్‌తో ఇతర ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.కృష్ణా జలాల పునః సమీష ద్వారా రాష్ట్రానికి జరిగే నష్టంపై సీఎం జగన్ సమీక్షా సమావేశంలో అధికారులు వివరించారు. సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపైన సమగ్రంగా చర్చించారు. కృష్ణా జలాల పంపిణీపై గతంలో ఇచ్చిన కేటాయింపులపై సమగ్రంగా చర్చించారు. కెడబ్ల్యుడిటి-2 తీర్పుద్వారా మిగులు జలాల కేటాయింపుల్లోను నష్టం జరుగుతోందని అధికారులు సీఎం జగన్ దృష్టికి తెచ్చారు. కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాలతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ రాష్ట్ర పునర్ వ్యవస్దీకరణ చట్టాన్ని ఉల్లంఘించేలా ఉందన్నారు.ఇప్పటికే సుప్రీం కోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉండగా,గెజిట్ విడుదల చేసారని వివరించారు.,అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టంలోని క్లాజ్-4ను సైతం ఉల్లంఘించి ఈ విధి విధానాలు జారీ చేసారన్నారు ట్రిబ్యునల్ కేటాయింపులు, పంపకాలను పునఃపరిశీలించరాదని చట్టం చెబుతున్నా,, దానిరి విరుద్దంగా కేంద్రం విధివిధానాలను చేసిందని సిఎం జగన్ దృష్టికి తీసుకునివెళ్లారు. అదే తెలంగాణా 214 టీఎంసీలు తరలిస్తున్నా, ఆ మేరకు ఎపి వాటాలపై మౌనం వహించడంపైనాసమావేశంలో చర్చించారు. ఈ అంశంలో న్యాయపోరాటంతో పాటు కేంద్రంపై తీవ్రవత్తిడి తేవాలని సిఎం జగన్ ఆదేశించారు.



వాడపల్లిలో వినూత్న రీతిలో పడవలపై జెండాలు, ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న దృశ్యం

# ప్రజాస్వామ్యానికే ప్రమాదకరం

### టిడిపి నిరసన దీక్షల్లో పార్టీ శ్రేణులు

### రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు

**అమరావతి, అక్టోబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడిన పాలనంతా కక్ష తీర్చుకోవటం, దాడులు చేయటం మాత్రమేనని రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నేతలు హోరెత్తారు.. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో పైసా అవినీతి నిరూపించకుండా చంద్రబాబుపై కక్షసాధంపులో భాగంగానే అరెస్టుచేశారన్నారు.. రెండేళ్లుగా విచారణ సాగిస్తూ కూడా ఇప్పటికీ రూపాయి చంద్రబాబుకు చేరిందనటానికి ఆధారాలే చూపలేకపోయారన్నారు. ఇంతకన్నా దిక్కుమాలిన పాలన ఇంకెక్కడైనా ఉంటుందా అని నేతలు పేర్కొన్నారు.. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ 'బాబుతో నేను' కార్యక్రమాన్ని 27వ రోజు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు.. ఎవరెన్ని కుట్రలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావటం తథ్యమని అన్నారు.. శింగనమల నియోజకవర్గ బుక్కరాయ సముద్రంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు ఆమరణ దీక్ష 2వ రోజు కొనసాగుతోంది... పార్లమెంట్ పారీన అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు.. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడులోమండలంలోని నాడు కోనాయపాలెంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేపట్టారు.. గుడిమెట్ల గ్రామంలో ద్వారకా వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కొత్తపేట నియోజకవర్గంలో బండారు సత్యానందరావు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కడప ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బెస్తసాధికార

≫2

## ఖర్గేతో రఘువీరా, గిడుగు భేటీ

2లో

# మార్చి, ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు

≫ మన్నారు. గ్రామ స్థాయిలోనే సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చామన్నారు.ప్రతి 50 ఇళ్ళకు ఒకరు ఉండేలా వలంటీర్ వ్యవస్థను తీసుకునివచ్చామన్నారు.మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 99శాతం హామీలను నేరవేర్చామన్నారు. వైఎస్ జగన్ అంటే మాట నిలబెట్టుకుంటాడని నిరూపించుకున్నామన్నారు. వ్యవస్థలోగాని, పాలనలోగాని ఇన్ని మారు ్పలు తెచ్చిన పార్టీ లేదన్నారు.ఫ్రిబవరిలో వైఎస్సార్పీ మేనిఫెస్టోతో ప్రజల వద్దకు వెళదామన్నారు. మారి ్చలో ఎన్నికలకు సన్నద్ధమవుదామన్నారు.వైఎస్సార్పీపీ శ్రేణులంతా గ్రామ స్థాయి నుంచే మమేకమవ్వాలన్నారు.నేతలు,కార్యకర్తలు కలిసికట్టుగా అడుగులు వేయాలన్నారు,.రాబోయేది కురుక్షేత్రం యుద్ధం,పేదవాడికి,పెత్తందార్లుకు మధ్య యుద్ధమన్నారు,పేదవాడి పార్టీ వైఎస్సార్సీపీ.రాబోయే రోజుల్లో జరిగేది క్లాస్‌వార్ అన్నారు.పేదవాడు ఒక వైపు,పెత్తందార్లు మరో వైపు పేదవాళ్ళు మొత్తం ఏకం కావాలన్నారు.అప్పుడే పెత్తందార్లను ఎదుర్కోగలమన్నారు.ఎన్నికల సంగ్రామంలో పొత్తు ప్రజలతోనే, మీ బిడ్డ పొత్తులపై ఆధారపడడు. దేవుడిని, ప్రజలనే నమ్ముకున్నానన్నారు. సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించిన ప్రభుత్వం మనదన్నారు. రాష్ట్రంలోని 87శాతం కుటుంబాలకు సంక్షేమాన్ని అందించామన్నారు.ఎక్కడా లంచాలకు తావులేదన్నారు.వివక్షకు చోటులేదన్నారు.మనం అమలు చేసిన ప్రతీ కార్యక్రమం ఒక విప ్లవమన్నారు. ధైర్యంగా ప్రతి ఇంటికి వెళ్లి అడగడం ఒక చరిత్ర అన్నారు.ఎన్నికల తరువాత కుడా ఎప్పుడూ ఎమ్మెల్యేలు ప్రజల మధ్యలోనే ఉన్నారు,వైఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని మనం ప్రజలకు మరింత మంచి చేయడానికి తీసుకుని వస్తున్నామన్నారు.

నవంబర్ 1 నుంచి వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని చేపడతామన్నారు.ఈ కార్యక్రమం డిసెంబర్ 10 వరకు కొనసాగుతుంది. వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలోకి తీసుకు వెళ్ళాలన్నారు,.మండల స్థాయి నేతలు సచివాలయాలను సందర్శించాలన్నారు, రాష్ట్రంలో జరిగిన మంచి గురించి ప్రజలకు చెప్పాలన్నారు.2019లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న విషయాన్ని చెప్పాలన్నారు.రాష్ట్రానికి, ప్రతి ఇంటికి జరిగిన మంచిని తెలపాలన్నారు. టిడిపి,దత్తపుత్రుడి మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. చంద్రబాబుపై నాకు రాజకీయ కక్షలేదు,ఆయన అరెస్ట్ సమయంలో లండన్‌లో ఉన్నానన్నారు, ఆయన బయట వున్నా,బయట ఉన్నా ఒక్కటే,మోసాలు,వెన్నుపోట్లు,విధ్వంసం చేయడం తప్ప అన్నారు. దత్తపుత్రుడు బిజెపితో ఉన్నానంటున్నాడు. మళ్లీ టిడిపితో పొత్తు ప్రకటించాడన్నారు.బహుశా అతని ఉద్దేశం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలితో సహా అంతా సగం టిడిపి వాళ్లే అని కాబోసునన్నారు.15ఏళ్ళ రాజకీయాల్లో ఉండి పవన్ చేసిందేమీటీ,చంద్రబాబును భుజాన మోయడం తప్పగ్రామాల్లో క్యాడర్ లేదన్నారు.మన ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిద్దామన్నారు.అందుకోసం అక్టోబరు 25 నుంచి డిసెంబర్ 31 వరకు బస్సు యాత్ర,మూడు ప్రాంతాల్లో బస్సు యా త్ర ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర ఉంటుంది.ఎమ్మెల్యేలు,సీనియర్ల ఆధ్వర్యంలో బస్సు యాత్ర జరుగుతుంది.ఈ బస్సు యాత్ర బృందంలో ఎస్సీ.ఎస్టీ,బీసీ,మైనార్టీ నేతలుంటారు.ప్రతీరోజు మూడు మీటింగ్‌లు జరుగుతాయి, ప్రభుత్వం చేసిన మంచి,సామాజిక న్యాయం,సాధికారత గురించి తెలియజేయాలన్నారు,.ఇది బస్సు యాత్ర మాత్రమే కాదన్నారు.

సామాజిక న్యాయయాత్ర అన్నారు. పేద వారికి జరిగిన మంచిని వివరించే యాత్రన్నారు. బస్సు యాత్రలో పార్టీ శ్రేణులు పాల్గొనాలన్నారు.రాష్ట్రంలో జరి గిన మంచి గురించి ప్రజలకు చెప్పాలన్నారు. టిడిపి, దత్తపుత్రుడి మోసాలను ప్రజలకు వివరించాలన్నారు,ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తామన్నారు.డిసెంబర్11 నుంచి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జనవరి15 వరకు ఆడుదాం,ఆంధ్రా క్రీడా సంబురం జరుగుతుందన్నారు,గ్రామ స్థాయిలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులను గుర్తిస్తామన్నారు.భారత్‌లో వైనాట్ ఎపి పరిస్థితి రావాలన్నారు, విజేతలు రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటారు. జనవరి1వ తేది నుంచి పెన్షన్ పెంపు కార్యక్రమం ఉంటుంది,ఇచ్చిన మాట ప్రకారం రూ.3000 పెన్షన్ పెంపు అందిస్తామన్నారు.

అవ్వాతాతలు, వితంతువులకు రూ.మూడు వేల పెన్షన్‌ను వచ్చే జనవరి నుంచి ఇచ్చిన మాట ప్రకారం ఇస్తామన్నారు.వైఎస్సార్సీపీ అధికారంలోకి రాక ముందు 39లక్షల మందికి పెన్షన్లు ఉండేవన్నారు.మేము అధికారంలోకి వచ్చాక 66 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చామన్నారు. నెలకు రూ.2వేల కోట్లు భారం చిరునవ్వుతో భరిస్తున్నామన్నారు.జనవరి10 నుంచి జనవరి20వరకు వైఎస్సార్ చేయూత అందిస్తామన్నారు.


రూ.19వేల కోట్లు చేయూత ద్వారా అందిస్తున్నామన్నారు.జనవరి10 నుంచి జనవరి 20 వరకు వైఎస్సార్ చేయూతను అందిస్తామన్నారు.రూ.19వేల కోట్లు చేయూత ద్వారా అందిస్తున్నామన్నారు.జనవరి 20 నుంచి 30వరకు వైఎస్సార్ ఆసరా ఇస్తామన్నారు. ఇప్పటికే మూడు దఫాలుగా ఆసరా ఇచ్చామన్నారు. పొదుపు సంఘాలకు మొత్తంగా రూ.31వేల కోట్లు అందిస్తున్నామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని పార్టీ నుంచి చేపడుతున్నామన్నారు. వచ్చే రెండు కార్యక్రమాలు చేపడతామన్నారు.గతంలో చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల చాలా పాజిటీవ్ వచ్చిందన్నారు.దాదాపు 98 లక్ష సర్టిఫికెట్లు ఇచ్చామన్నారు.అర్హులైనవారికి అవసరమైన ధృవ పత్రాలను జారీ చేసామన్నారు.ఇప్పుడు ఆరోగ్య సురక్షను చేపట్టామన్నారు. ఆరోగ్యపరంగా ప్రతి ఇంటిని జల్లెడపడతామన్నారు.1.60కోట్లు కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు.ఇప్పటికే ఈ కార్యక్రమం కింద 15వేలకుపైగా ఆరోగ్యశిబిరాలను నిర్వహించే కార్యక్రమం రోజువారిగా జరుగుతుందన్నారు.

నవంబరు10 నాటికి ఈ కార్యక్రమం ముగిస్తే ఆ వెంటనే ఇంకో కార్యక్రమం మొదలవుతుందన్నారు.హెల్త్ క్యాంపుల్లో ఉచితంగా మందులు, పరీక్షలు చేస్తామన్నారు. గుర్తించిన వారికి చేయూతనిచ్చి వారికి మెరుగైన చికిత్సలు అందిస్తామన్నారు.నయం అయ్యేంత వరకు విలేజీ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో వారికి చేయూతనిస్తామన్నారు.ఇందులో ప్రజాప్రతినిధులను, పార్టీ శ్రేణులను మమేకం చేస్తామన్నారు,మొత్తం 5 దశల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు.మొదటి దశలో వాలొంటీర్లు.గృహ సారధులు ప్రతి ఇంటికీ వెళ్లి ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి వివరిస్తారు.రెండో దశలో ఏఎన్ఎంలు, సీహెచ్‌దవోలు,ఆశా వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్లి పరీక్షలు చేయడానికి వెళ్తారు. ఆరోగ్యశ్రీపైన అవగాహన కల్పిస్తారన్నారు.

మూడో దశలో వాలంటీర్లు.గృహ సారధులు, ప్రజా ప్రతినిధులు క్యాంపు ఏర్పాటు,తేదీ. వివరాలు తెలియచేస్తారన్నారు.నాలుగో దశలో క్యాంపులను ఏర్పాటు చేసామన్నారు,వీటికి మంచి స్పందన వచ్చిందన్నారు.ఐదో దశలో అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వారికి నయం అయ్యేంత వరకు చేయూత నిస్తారని వివరించారు. ఏఎన్ఎం/సిహెచ్‌ఓల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో అవసరమైన శిక్షణను, ప్రచార సామాగ్రిని టెస్టింగ్ కిట్లను, ఔషధాలను,అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలని సూచించారు.ఫిబ్రవరిలో ఎన్నికల ప్రణాళిక వస్తుందన్నారు.బహుశా మార్చి, ఏప్రిల్ నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతా యన్నారు.మనం ఘన విజయం సాధిస్తామన్నారు.

## ఖర్గేతో రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు భేటీ

**విజయవాడ,అక్టోబరు 9, ప్రభాత'వార్త' ప్రతినిధి :** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేతో సిడబ్లుసి సభ్యులు ఎన్ రఘువీరారెడ్డి, పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు సోమవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం జరిగిన మర్యాదపూర్వక భేటీలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పలు విషయాలు చర్చకువచ్చాయి. పార్టీ సంస్థాగత అంశాలతో పాటు రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీబలోపేతం పైన నేతల మధ్య చర్చ జరిగింది.



ఖర్గేకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గిడుగు రుద్రరాజు, రఘువీరారెడ్డి

## పోలింగ్

≫ మొత్తం ఓటర్లు 2 కోట్ల 30 లక్షల మంది ఉన్నారు. మిజోరంలో అక్టోబర్ 13న నోటిఫికేషన్ విడుదల కానుంది. మొత్తం ఓటర్లు 8 లక్షల 52వేల మంది ఉన్నారు. ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాలలో నాలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు వచ్చే ఏడాది జనవరిలో గడువు ముగియనుంది. మిజోరం ప్రభుత్వానికి డిసెంబర్ 17 వరకు గడువు ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ఒకేసారి షెడ్యూల్ విడుదల చేసింది.

**నాలుగు రాష్ట్రాలలో..**

మధ్యప్రదేశ్ - నవంబర్ 17
రాజస్థాన్ - నవంబర్ 23
మవిజోరం - నవంబర్ 7
చత్తీస్‌గఢ్ - నవంబర్ 7, 17

## తిరుమలలో తెలంగాణ సిఎం కెసిఆర్ సతీమణి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్9:** బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సతీమణి కల్వకుంట్ల శోభ తిరుపతికి వెళ్లారు. హైదరాబాద్ నుంచి తిరుపతి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న అనంతరం ఆమె తిరుమలకు వెళ్లారు. ఈ సందర్భంగా టిటిడి అధికారి రామకృష్ణ పుష్పగుచ్ఛం ఇచ్చి ఆమెకు స్వాగతం పలికి బస ఏర్పాట్లు చేశారు. తిరుమలలో సోమవారం రాత్రికి అక్కడే ఉండి మంగళవారం ఉదయం స్వామి వారిని ఆమె దర్శించుకోనున్నారు.

## ప్రజాస్వామ్యానికే ప్రమాదకరం

≫ కమిటీ కన్వీనర్ రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఒంటిమిట్ట రామాలయం వరకు పాదయాత్ర చేశారు.. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్‌శ్రీనివాసులు రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి హరిప్రసాద్ పాల్గొన్నారు.. చీరాలలో యాదవ సామాజిక వర్గం నాయకులు మెడలకు ఉరితాళ్లు బిగించుకుని వినూత్నంగా నిరసన తెలిపారు.. నెల్లూరులో కోటంరెడ్డిశ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో మేము సైతం.. దీక్ష చేపట్టారు.. గేదె మెడలో పోస్టర్‌వేసి పాలిచ్చే గేదెల్లారా.. మీరన్నా పరిపాలించటం నేర్పండి.. ఈమూర్ఖపు దున్నపోతు జగన్‌రెడ్డికి అంటూ వాల్‌పోస్టర్లు వేశారు. బత్తలపల్లిలో శివాలయం నుంచి పోట్లమరీ గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం వరకు తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐటిడిపినేతలు పాదయాత్రగా వెళ్లారురు. కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం గుడిపల్లిలో మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు చౌదరి ఆధ్వర్యంలో చిత్రలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలునిర్వహించారు.. అనంతరం చేతులకు సంకెళ్లు వేసుకుని వినూత్ననిరసన తెలిపారు. పెనుగొండ నియోజకవర్గం పెద్ద చెరువు కట్ట (గేట్) శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం గేట్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి పెనుగొండ పట్టణ కేంద్రంలో కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం వదరకు 7కి.మీ మేర పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి బికె పార్థసారధి, మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జి గుండుమల తిప్పేస్వామి పాదయాత్ర చేపట్టి సంఘీభావంతెలిపారు.. ఒంగోలు నియోజకవర్గంలో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.. సిపిఐ రాష్ట్ర కమిటీ కార్యదర్శి రామకృష్ణ సంఘీభావం తెలిపారు.. యలమంచిలి నియోజకవర్గం వాడపల్లిలో వినూత్న రీతిలో అవలో పడవలపై జెండాలు,ప్లకార్డులతో చెవిలో పువ్వులతోనిరసన తెలిపారు. మాజీఎంపి పప్పల చలపతిరావు, పార్లమెంట్‌పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగ జగదీశ్వరరావు. యలమంచిలి నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ నిరసన కార్యక్రమాల్లో పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు, బొండా ఉమామహేశ్వరరావు, రెడ్డప్పగారి శ్రీనివాసులరెడ్డి, వంగలపూడి అఅనిత, కాల్వ శ్రీనివాసులు,పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్, జ్యోతుల నవీన్, గన్ని వీరాంజనేయులు, కొనకళ్ల సత్యనారాయణ, నెట్టెం రఘురామ్, తెనాలి శ్రావణ్‌కుమార్, ఏలూరి సాంబశివరావు, పల్లా శ్రీనివాసరావు, మల్లెల రాజశేఖర్‌గౌడ్, బికె పార్థసారధి, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, వెలగపూడి రామకృష్ణబాబు, పిజివిఆర్ నాయుడు (గణబాబు), నిమ్మకాయల చినరాజప్ప,వేగుళ్ల జోగేశ్వరరావు, గోరంట్ల బుచ్చియ్యచౌదరి,నిమ్మలరామానాయుడు, మంతెన రామరాజు, గద్దె రామ్మోహనరావు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటిరవికుమార్, డోలా బాల వీరాంజనేయస్వాఇ, పయ్యావుల కేశవ్, మాజీ మంత్రులు దేవినేని ఉమా, ప్రత్తిపాటి పుల్లారావు, కిదారి శ్రావణ్‌కుమార్, కిమిడి కళావెంకట్రావు, గొల్లపల్లి సూర్యారావు, పితాని సత్యనారాయణ, కొల్లు రవీంద్ర, కన్నా లక్ష్మీనారాయణ, భూమా అఖిలప్రియ, పరిటాల సునీత, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిలు, రాష్ట్ర, మండల నాయకులు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:09/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 348714
2nd Prize Rs.7000/- 69878
3rd Prize Rs.3500/-
07226 07561 10950 13966 23007
26559 30261 47030 49780 68887
4th Prize Rs.200/-
0825 1585 2433 2710 4022 5466 6088
6970 7981 9037
5th Prize Rs.100/-
0247 0629 2271 2573 4322 4572 6544
7268 8329 9449
6th Prize Rs.50/-
0008 1235 2306 4105 6006 7504 8934
0018 1362 2521 4181 6190 7632 9026
0034 1402 2529 4243 6604 7725 9416
0108 1476 2769 4415 6665 7882 9470
0270 1500 2771 4511 6700 8101 9544
0352 1525 2787 4519 6753 8133 9670
0359 1698 2795 4601 6779 8157 9716
0523 1791 2986 4716 6876 8163 9787
0623 1866 3167 4990 7112 8375 9796
0738 1961 3175 5041 7128 8540 9880
0785 2004 3246 5043 7237 8602
0812 2032 3570 5086 7321 8715
0826 2042 3652 5187 7359 8717
1080 2045 3851 5421 7375 8721
1191 2289 3862 5847 7398 8874

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 485206
2nd Prize Rs.7000/- 87500
3rd Prize Rs.3500/-
18249 29333 34056 36349 44214
51184 52999 79429 88766 97904
4th Prize Rs.200/-
0286 0402 1145 1312 2005 4720 5057
5856 7181 7735
5th Prize Rs.100/-
0641 3026 3442 3454 3460 3760 7514
7762 8817 9757
6th Prize Rs.50/-
0108 1754 3356 4652 6500 7487 8857
0309 1891 3375 4813 6584 7572 8988
0353 2212 3401 4843 6635 7740 9027
0557 2246 3446 4871 6704 7819 9479
0805 2278 3500 4888 6937 7865 9560
1051 2344 3531 4930 6970 7876 9573
1092 2744 3688 5008 7080 8198 9603
1094 2805 3748 5045 7127 8243 9858
1126 2889 3799 5185 7229 8326 9881
1134 3082 3837 5405 7308 8392 9895
1187 3133 3874 5658 7394 8406
1457 3180 3959 5853 7409 8471
1503 3200 3966 6242 7412 8476
1557 3267 4110 6260 7450 8601
1598 3319 4169 6493 7485 8706

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:09/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 132150
2nd Prize Rs.7000/- 79758
3rd Prize Rs.3500/-
03310 09734 19885 20048 21747
33086 41763 74406 87449 95209
4th Prize Rs.200/-
2996 3569 4141 5976 6640 8250 8654
8963 9880 9994
5th Prize Rs.100/-
0376 0460 4205 4611 4800 6139 6223
6321 8339 9630
6th Prize Rs.50/-
0012 1272 2761 4427 6271 7866 9268
0018 1287 2773 4442 6365 7923 9365
0020 1299 3154 4617 6418 7936 9443
0082 1311 3396 4645 6505 8177 9457
0247 1421 3537 4648 6584 8321 9508
0336 1641 3656 4676 6637 8334 9641
0431 1776 3716 4945 6964 8521 9705
0458 1889 3865 5456 6996 8669 9813
0485 1897 4015 5486 7026 8718 9926
0487 2003 4029 5508 7239 8799 9954
0664 2077 4128 5580 7450 8860
0680 2100 4156 5585 7513 8895
1074 2301 4193 6030 7559 8927
1092 2658 4218 6179 7603 9049
1257 2662 4332 6209 7682 9194

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 966372
2nd Prize Rs.7000/- 77053
3rd Prize Rs.3500/-
06145 16848 24974 29255 31814
38191 72282 75540 76309 97082
4th Prize Rs.200/-
0913 1007 1872 3729 5285 5368 6104
7865 8450 9512
5th Prize Rs.100/-
0403 1432 1823 3800 7376 8381 8781
9621 9689 9979
6th Prize Rs.50/-
0035 1939 3286 4480 6166 7670 9095
0110 1986 3464 4668 6263 7682 9163
0182 1998 3524 4710 6295 7778 9327
0246 2105 3701 4759 6493 7784 9335
0549 2144 3703 4795 6548 8031 9411
0661 2145 3799 5043 6626 8036 9417
0766 2313 3867 5248 6672 8284 9509
0840 2393 3968 5533 6968 8517 9568
0898 2407 4019 5739 7001 8528 9725
1403 2540 4166 5761 7049 8678 9974
1444 2603 4214 5787 7129 8693
1574 2642 4264 5805 7403 8793
1628 2703 4333 5882 7405 8915
1630 3009 4374 5975 7544 8941
1668 3128 4451 5979 7623 9046

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:09/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 759438
2nd Prize Rs.7000/- 08527
3rd Prize Rs.3500/-
10917 12929 13906 21709 32627
60930 62760 70087 76446 86605
4th Prize Rs.200/-
0164 0266 0497 1230 2993 4039 6294
6563 7518 9777
5th Prize Rs.100/-
0036 0426 1932 4008 4354 4394 7073
7377 7701 7722
6th Prize Rs.50/-
0028 1767 3346 4722 6263 7058 8932
0375 1811 3392 4840 6310 7539 9051
0399 1901 3403 4845 6354 7564 9199
0408 2078 3642 4923 6407 7712 9229
0457 2379 3678 4996 6415 7763 9259
0652 2505 3832 5055 6553 7890 9620
0721 2583 3873 5187 6565 7984 9815
0767 2594 3932 5236 6580 8015 9817
0819 2642 3961 5301 6682 8272 9835
0908 2667 4207 5311 6694 8519 9982
1096 2753 4363 5328 6834 8536
1380 2905 4367 5547 6904 8548
1514 2952 4399 5826 6922 8561
1537 2978 4411 5995 6971 8597
1712 2989 4611 6110 7029 8912

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 479797
2nd Prize Rs.7000/- 76991
3rd Prize Rs.3500/-
06620 08769 22980 40237 40397
55704 60587 61165 74565 75764
4th Prize Rs.200/-
2802 3447 3531 4109 5099 6286 6462
6494 6579 7625
5th Prize Rs.100/-
0014 0110 0677 2076 2216 2689 6311
7843 8209 8695
6th Prize Rs.50/-
0045 1365 2862 4810 6191 7598 8902
0173 1398 3198 4838 6386 7635 8922
0318 1454 3262 4920 6449 7716 9025
0356 1510 3305 4971 6468 7718 9182
0400 1565 3348 5182 6563 7732 9583
0463 1667 3529 5258 6676 7752 9590
0606 1932 3664 5326 6804 7857 9718
0692 2093 4058 5511 7063 7862 9854
0837 2372 4340 5559 7118 7993 9884
0854 2438 4454 5631 7159 8042 9984
0905 2468 4599 5659 7162 8190
1013 2611 4635 5830 7197 8251
1055 2658 4655 5838 7329 8313
1104 2745 4657 5943 7399 8757
1305 2842 4700 6001 7487 8814

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:09/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 963204
2nd Prize Rs.7000/- 52599
3rd Prize Rs.3500/-
23870 29633 37199 38428 53848
53896 89613 91313 96104 99303
4th Prize Rs.200/-
0133 0844 1798 2866 3837 5912 5919
9346 9550 9685
5th Prize Rs.100/-
1512 1772 2099 3764 4652 4894 5733
7088 9345 9839
6th Prize Rs.50/-
0034 1675 2807 4297 5915 7493 8570
0130 1734 2896 4342 5927 7507 8617
0279 2003 2905 4354 6050 7593 8729
0294 2024 3202 4370 6273 7699 8793
0383 2049 3291 4637 6277 7856 8870
0578 2094 3427 4742 6429 7919 9319
0911 2257 3432 4829 6609 8023 9433
1008 2318 3461 5011 6616 8035 9646
1088 2362 3823 5177 6633 8172 9736
1206 2521 3835 5279 6729 8175 9845
1230 2610 3839 5589 6841 8328
1305 2659 3841 5666 6955 8386
1370 2686 4105 5710 7136 8390
1552 2722 4194 5746 7156 8406
1611 2776 4229 5749 7301 8521

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 187736
2nd Prize Rs.7000/- 67989
3rd Prize Rs.3500/-
02752 03386 21524 31679 36773
39191 56986 72353 75311 82936
4th Prize Rs.200/-
0686 1337 2175 2944 4880 6219 8416
8811 9312 9586
5th Prize Rs.100/-
1864 3537 4892 4987 6085 6319 6403
6665 6839 7669
6th Prize Rs.50/-
0153 1564 3175 4355 5925 7376 8714
0320 1721 3242 4391 5967 7384 8837
0381 1729 3293 4463 6448 7415 8892
0485 1851 3321 4588 6547 7464 9160
0488 1856 3352 4600 6674 7493 9201
0602 1888 3544 4941 6747 7533 9421
0930 1905 3615 5135 6857 7778 9536
0959 2216 3654 5323 6927 7837 9656
0971 2516 3684 5354 6959 7864 9918
0988 2585 3731 5542 7005 7930 9955
1110 2702 3751 5561 7040 7936
1215 2834 3794 5700 7124 8173
1266 2949 3795 5764 7276 8259
1277 3145 3803 5814 7280 8309
1366 3163 3863 5842 7355 8706

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:09/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 638544
2nd Prize Rs.7000/- 35300
3rd Prize Rs.3500/-
01237 04563 12483 19126 22977
67593 74021 82588 90991 93670
4th Prize Rs.200/-
0443 1575 1783 3263 4358 7202 7970
8956 9457 9521
5th Prize Rs.100/-
2471 2857 4444 5134 5154 5590 5981
6877 7101 8833
6th Prize Rs.50/-
0053 2360 3139 4476 6212 7495 8959
0144 2382 3210 4557 6230 7510 8973
0167 2562 3226 4819 6243 7560 9159
0188 2631 3517 4834 6265 7568 9264
0402 2642 3555 5114 6330 7586 9281
0587 2644 3724 5395 6611 7598 9398
0772 2727 3734 5442 6663 7671 9435
0907 2767 3884 5521 6688 7872 9584
0959 2841 3937 5603 6715 7974 9836
1560 2842 3948 5682 6716 8280 9924
1860 2921 4027 5721 6931 8287
2036 2988 4066 5835 6935 8372
2273 3009 4248 5859 7216 8678
2301 3047 4376 5880 7300 8820
2345 3091 4449 6069 7355 8936

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 347105
2nd Prize Rs.7000/- 75901
3rd Prize Rs.3500/-
16839 31278 34648 35778 37213
37583 58406 62903 79942 97910
4th Prize Rs.200/-
0584 1145 1206 1583 1902 3296 4884
5756 8921 9821
5th Prize Rs.100/-
0825 2219 2652 4781 5819 6565 7048
7336 9096 9749
6th Prize Rs.50/-
0029 1623 3670 5731 7277 8498 9285
0078 1678 3744 5736 7346 8573 9302
0120 1965 3897 5755 7547 8627 9357
0177 2233 4147 5783 7588 8670 9360
0192 2530 4155 5925 7889 8696 9486
0199 2606 4182 6002 7891 8736 9642
0342 2675 4356 6191 7896 8763 9713
0357 2812 4517 6416 8031 8810 9720
0528 2908 5331 6633 8189 8837 9777
0632 2963 5369 6958 8259 8874 9826
0648 3249 5373 7038 8268 9055
0743 3550 5380 7043 8390 9064
1238 3630 5514 7079 8410 9111
1317 3633 5519 7161 8447 9187
1529 3668 5665 7250 8470 9227

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:09/10/23

DAY - SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 436792
2nd Prize Rs.7000/- 25517
3rd Prize Rs.3500/-
14587 36248 47266 47409 58387
58578 58744 82882 93334 93560
4th Prize Rs.200/-
0169 1020 2029 3391 5355 5424 5924
6390 7569 9342
5th Prize Rs.100/-
0154 0711 0725 1988 2143 6366 8339
9258 9514 9823
6th Prize Rs.50/-
0211 0966 3201 4444 5312 7020 8614
0249 1502 3208 4458 5506 7074 8665
0287 1503 3260 4463 5616 7075 8832
0488 1586 3351 4502 5737 7308 8963
0646 1703 3400 4562 5996 7406 8974
0662 1755 3504 4623 6020 7542 8999
0718 1813 3551 4625 6085 7580 9408
0741 2137 3599 4656 6207 7638 9635
0806 2209 3640 4731 6377 7747 9653
0843 2323 3878 4749 6403 7750 9939
0908 2374 4002 4757 6494 7890
0917 2408 4045 4834 6531 8211
0940 2499 4123 5143 6590 8243
0953 2759 4391 5202 6690 8320
0965 2979 4396 5310 6874 8356

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 135985
2nd Prize Rs.7000/- 92525
3rd Prize Rs.3500/-
13269 13477 24641 35532 46254
46773 57585 68389 79253 81475
4th Prize Rs.200/-
1200 2274 2602 4781 5322 6698 6729
7581 9629 9703
5th Prize Rs.100/-
3940 4904 5347 5374 7133 7948 8457
8672 8762 9638
6th Prize Rs.50/-
0033 1516 3178 5072 6456 8234 9071
0109 1623 3179 5129 6538 8280 9136
0183 1651 3180 5147 6581 8306 9227
0465 1707 3209 5176 6747 8358 9287
0501 1709 3257 5301 6784 8414 9383
0595 1723 3313 5448 6859 8426 9407
0645 1756 3415 5752 6897 8428 9510
0780 2122 3666 5822 6983 8557 9590
0830 2403 4058 5864 7481 8635 9761
0881 2417 4113 5957 7564 8708 9886
0946 2436 4530 5986 7711 8756
1225 2445 4669 6051 7797 8819
1277 2826 4751 6065 7807 8841
1404 2880 4955 6098 8046 8860
1499 3156 5043 6442 8137 8921



సోమవారం న్యూఢిల్లీలో 'అగ్రి-ఫుడ్ సిస్టమ్'పై సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై 'సుప్రీం' విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో సీఐడీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని ఏపీ శాసనసభలో విపక్షనేత నారా చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సోమవారం జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం విచారించింది. కేసు తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.నేటి విచారణలో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు హరీష్ సాల్వే,అభిషేక్ మను సింఘ్వీ, సిద్దార్ధ లూథ్రా సుదీర్ఘవాదనలు వినిపించారు.17-ఏ ప్రకారం చంద్రబాబును గవర్నర్ అనుమతిలేకుండా అరెస్ట్ చేయకూడదని వాదించారు ఈ కేసులో మంగళవారం ఉదయం వాదనలు వినిపించేందుకు అనుమతిని ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గీ కోరారు..దీంతో రోహత్గీ అభ్యర్ధనకు సుప్రీం కోర్టు అనుమతినిచ్చింది..ఇందుకు చంద్రబాబు న్యాయవాదులు అభ్యంతరం చెప్పగా కేసులో ఒక వైపు వాదనలతో ఏలా ఏకీభవిస్తామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. విచారణ నేడు కొనసాగాలని ధర్మాసనాన్ని అభ్యర్దించారు,దాంతో ధర్మాసనం రెండో వైపు వాదనలు వినాలిగా,ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సమయాన్ని పరిగణనలోకి తీసుకుంటే 17-ఏ వర్తించదనే వాదనను పరిశీలించాలిగా?,మీరు ఎందుకు 17-ఏ వివరించారు,ఇందులో ముఖ్య ఉద్దేశం చూడాలి కదా అని అభిప్రాయపడింది.చట్టం అనేది అవినీతి నిరోధానికి ఉండాలే తప్ప,అవినీతిని కాపాడేందుకు కాదు కదా? అవినీతి నిరోధించడంలో నష్టం జరుగకూడదనే బాధ్యతను మనం గుర్తించాలి కదా అని వ్యాఖ్యానించింది.ఈ రోజు ధర్మాసనం ఎదుట దాదాపు మూడుగంటల పాటు వాదప్రతివాదనలను నిందితుని పక్ష న్యాయవాదులు, సిఐడి పక్ష న్యాయవాదులు విన్పించారు. నేటికి కోర్డు వ్యవధి ముగుస్తుండటంతోను, సిఐడీ తరపు న్యాయవాదుల అభ్యర్దన మేరకు విచారణను రేపటికి వాయిదా వేసింది.

## 3 కేసుల్లో పిటిషన్లు కొట్టివేత

≫ వెల్లడిస్తామని స్పష్టం చేసారు..స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నేరాభియోగాలను ఎదుర్కొంటున్న ఎపి అసెంబ్లీ విపక్షనేత చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు.ఇప్పటికి ఏసీబీ కోర్టు ఆయన రిమాండ్ వ్యవధిని మూడు పర్యాయాలు పెంచింది.ఈ క్రమంలో చంద్రబాబుకు ఈ కేసులో ఎటువంటి నేరం చేయలేదని,ఆయనకు బెయిల్ ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాదులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసి వాదనలువ విన్పిస్తూ వచా ్చరు. ఆయనను ఏసీబీ కోర్టు ఇప్పటికే రెండు రోజులపాటు సిఐడి కస్టడీకి ఇచ్చింది.ఈ కస్టడీ సమయంలో చం ద్రబాబు సహకరించలేదని,ఆయనను మరో అయిదురోజులు కస్టడీకి అనుమతించాలని సిఐడి ఎసిబి కోర్టులో పిటిషన్ వేసింది.వీటితో పాటు చం ద్రబాబుపై మరో రెండు కేసుల్లో సిఐడిఎసిబి కోర్టులో పీటీ వారెంటు దాఖలు చేసింది.ఈ క్రమంలో శుక్రవారం ఎసిబి కోర్టు చంద్రబాబు తరపున సుప్రీం కోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే, సిఐడి తరపున ఎఎజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు విన్పించారు.వారు తమపరిధిలో వివిధంశాలను ఉటంకిస్తూ కోర్టులో వాడి,వేడి వాదనలు విన్పించారు..ఈ క్రమంలో ఇరువురి వాదనలను ఏసీబీ కోర్టు న్యాయమూర్తి విని,నమోదు చేసుకున్నారు.నేడు తీర్పును వెల్లడిస్తూ .బెయిల్, సిఐడి కస్టడీ పిటిషనులను డిస్మిస్ చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 10-10-2023, మంగళవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
ఏకాదశి మ.3.08, ఆశ్లేష ఉ.9.02,
వ.రా.7.14-9.02
దు.ఉ.8.21-9.09
2) రా.10.41-11.30
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం - మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** సంస్థను విస్తృత పరచడానికి మీరు తీసుకునే చర్యలు లాభిస్తాయి. ఇంటర్వ్యూలలో విజయాన్ని సాధిస్తారు.

**వృషభం :** వివాదాలలోకి మిమ్మల్ని లాగబడే యత్నాలు సాగుతాయి. ఆశించిన ఋణాలు మంజూరవుతాయి.

**మిథునం :** వృత్తి వ్యాపారాలలో నిష్కర్షగా వ్యవహరిస్తారు. టెండర్స్, ఎగుమతి ఆర్డర్లు అనుకూలిస్తాయి.

**కర్కాటకం :** ఆంతరంగిక చర్చలు జరిగేచోట కొత్త వారికి ప్రవేశం కల్పించకండి.

**సింహం :** వ్యాపారస్తులు మెలకువతో వ్యవహరించడం మంచిది. ఆర్థిక విషయాలలో జాగ్రత్తలు అవసరం.

**కన్య :** ఆశ్చర్యకరమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి.వ్యాపారస్తులకు లాభాలు కలిసి వస్తాయి.

**తుల :** సంతాన విషయం పట్ల అధిక శ్రద్ధను కనబరుస్తారు. దైవ సందర్శనం చేసుకుంటారు.

**వృశ్చికం :** జాయింట్ ఖాతాలను ప్రారంభిస్తారు. జీవితభాగస్వామి సహకారాలను అందుకుంటారు.

**ధనుస్సు :** మీ అంచనాలు చాలా వరకు నిజమవుతాయి. మీ మంచితనమే మీకు శ్రీరామ రక్ష.

**మకరం :** పెట్టుబడులు వాయిదా వేయడం మంచిది. మంచిరోజులు వచ్చినట్లుగా తోస్తుంది.

**కుంభం :** మీరు చెప్పిన పనికి ఎదుటి వారి నుండి ప్రతిస్పందన బాగుంటుంది.

**మీనం :** పొదుపు పాటిస్తారు. సాంకేతిక విద్యను ఆధారంగా చేసే ఉద్యోగయత్నాలు అనుకూలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అలిపిరిలో అనునిత్యం శ్రీనివాస హోమం



సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం దృశ్యం

## శ్రీనివాసా సొసైటీ కింద మెరుగైన సేవలు

### టిటిడి ధర్మకర్తల మండలి సమావేశంలో ముఖ్య నిర్ణయాలు

**తిరుమల, అక్టోబరు9, ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశంలో నిర్వ హించారు. తిరుపతిలోని అలిపిరి వద్ద గల సప్త గోప్రదక్షిణ మందిరంలో అనునిత్యం శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. టిటిడి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల కింద విధులు నిర్వహిస్తున్న దాదాపు 5 వేల మంది ఆరోగ్యశాఖలోని కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులు, ఎఫ్ఎంఎస్ పారిశుద్ధ్య కార్మికుల వేతనాన్ని రూ. 12 వేల నుండి రూ. 17 వేలకు పైగా పెంచేందుకు ఆమోదం, మున్సిపాలి టీల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో సమానంగా ఈ వేతనం పెంపు ఉటుందన్నారు. లక్ష్మీ శ్రీనివాసా మ్యాన్ పవర్ కార్పొరేషన్ ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ఇంత వరకు వారి వేతనాలలో ప్రతి సంవత్సరం ఎటువంటి పెరుగుదల ఇవ్వటం జరగలేదు. దాని పర్యవసానంగా ఈ ఉద్యోగస్తుల వేతనాలు గత కొన్ని సంవత్సరాలుగా ఒకే రకంగా ఉన్నాయి.

ఉద్యోగస్తులను ప్రోత్సహించడంలో భాగంగా వారి వేతనాలలో ఇక నుంచి ప్రతి సంవత్సరం 3 శాతం వేతనం పెంచేందుకు ఆమోదం. తద్వారా దాదాపు 6600 మంది ఉద్యోగస్తులకు లబ్ధి చేకూరుతుంది. దూర ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు తమ బస్సులు, ఇతర వాహనాలను అలిపిరిలో పార్క్ చేసి తిరుమలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. అలిపిరిలో పార్క్ చేసి తిరుమలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. అలిపిరిలో ప్రస్తుతం 130 వాహనాలను పార్క్ చేసేందుకు 2.47 ఎకరాలు మాత్రమే అందుబాటులో ఉంది. రోజురోజుకు పెరుగుతున్న యాత్రికల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అదనంగా మరో 156 బస్సులు, 683 కార్లు, జీపులు, 1325 ద్విచక్రవాహనాలు పార్కింగ్ చేసుకునే విధంగా 7 అదనపు టాయ్‌లెట్లు, యాత్రికులు వంట చేసుకునేందుకు అనువుగా మూడు షెడ్లు నిర్మాణానికి మరో 11.34 ఎకరాలు అభివృద్ధి చేసి, ఇక్కడ బిటి రోడ్లు, భూదేవి కాంప్లెక్సు వద్ద దర్శన టికెట్లు పొందే భక్తులకు క్యూలెన్లు, లైటింగ్ తదితర వసతులు కల్పించేందుకు రూ. 21.60 కోట్లతో పరిపాలన అనుమతికి ఆమోదం.

ఈ సమావేశంలో టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి, దేవాదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలవన్, కమిషనర్ సత్యనారాయణ, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు పల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

# న్యాయ వ్యవస్థల మీద అనుమానాలు కలిగేలా తీర్పులు : మాజీ మంత్రి కొల్లు

**అనంతపురం, అక్టోబరు 9 ప్రభాతవార్త బ్యూరో:** న్యాయ వ్యవస్థల మీద అనుమానాలు కలిగేలా నేడు తీర్పులు వస్తున్నాయని, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అభిప్రాయపడ్డారు. సోమవారం రాం నగర్‌లో కొనసాగుతున్న రిలే నిరాహ్వార దీక్ష శిభిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయస్థానంలో కొన్ని తీర్పులు అనుమానాలు కలిగించే విధంగా ఉన్నాయని, 43వేల కోట్లు దోచుకుని, 38 కేసులలో ముద్దాయిగా, 10 సంవతసత్రాలు బెయిల్ మీద ఉన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై ఎటువంటి చర్యలు తీసుకోలేక పోతున్నారని, ఎటువంటి తప్పు చేయని కేవలం ఆరోపణలతో చంద్రబాబును ఇప్పటికీ నెల రోజులుపాటు జైల్లో ఉంచారన్నారు. ముఖ్యమంత్రి అన్ని వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అందరిపై చర్యలుంటాయని, ఏఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. చంద్రబాబు అక్రమ కష్టడీని తెలుగు వారంతా అవమానంగా భావిస్తున్నారని, 44 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయచరిత్ర 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 30లక్షలకోట్ల బడ్జెట్‌ప్రవేశ పెట్టిన ఘనత చంద్రబాబుదన్నారు. పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు మెరుగైన స్కిల్ పెంపొందించాలనే లక్ష్యంతో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఏర్పాటుచేశారని, లక్షలాదిమంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారని వేలాది మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధజంచారన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అనేది లేకపోతే బెంగుళూరు, హైదరాబాద్‌లోనూ శిక్షణ తీసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఏర్పాటు చేసిన సెంటర్లలో రోబోటిక్, కార్ల డిజైన్, ఆర్టిఫఙషియల్ ఇంటెలిజెన్స్ వంటి అధునాతన సౌకర్యాలు ఉన్నాయని, అప్పట్లో నేను మంత్రిగా వాటిని పరిశీలించానన్నారు. మన బిడ్డల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు తేవడం తప్పా అన్నారు.



## టిటిడి ట్రస్టులకు రూ. 31 లక్షలు విరాళం

**తిరుమల, అక్టోబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి :** టిటిడి ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రాజమండ్రికి చెందిన డాక్టర్ నారాయణ రాజ్ రూ. 11 లక్షల 11 వేల 116 పశ్చిమగోదావరికి చెందిన వెన్న హరిబాబు ఎస్వి అన్న ప్రసాదం ట్రస్టుకు రూ. 10 లక్షలు సోమవారం విరాళంగా అందించారు. అదే విధంగా ముంబైకి చెందిన ప్రముఖ గాయని లతా మంగేష్కర్ వీలునామ మేరకు, వారి సోదరి ఉషా మంగేష్కర్ రూ. 10 లక్షలు టిటిడి ట్రస్టులకు అందించారు.

ఇందుకు సంబంధించిన డిడిని తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డికి దాతలు అందజేసారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శేషబాబు, మిలింద్ నర్వేకర్ తదితరులు పాల్గొన్నారు.

# రామనామస్మరణతో సాగిన అయోధ్యకాండ అఖండ పారాయణం

**తిరుమల, అక్టోబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీ వారి అనుగ్రహంతో సృష్టిలోని సకల జీవరాశులు సుభిక్షంగా ఉండాలని, సకల కార్యాలు సిద్ధించాలని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై సోమవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు 4వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం భక్తజనరంజకంగా జరిగింది. శ్రీ హనుమత్ సమేత సీతారామలక్ష్మణుల ఉత్సవమూర్తుల సమక్షంలో కార్యక్రమం అద్యంతం రామనామస్మరణతో సాగింది. ఇందులో 12,13వ సర్గలలోని 142 శ్లోకాలను పారాయణం చేశారు. యోగవాసిష్ఠం - ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు పారాయణం చేశారు. వేద పండితులు అఖండ పారాయణం చేయగా పలువురు భక్తులు భక్తిభావంతో వారిని అనుసరించి శ్లోక పారాయణం చేశారు. ధర్మగిరి వేద పాఠశాల పండితులు ఆచార్య రామానుజాచార్యులు, అనంత గోపాల కృష్ణ పివిఎస్ఎస్ మారుతి శ్లోక పారాయణం చేశారు. అఖండ పారాయణంలో ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేద అధ్యయన సంస్థకు చెందిన వేదపారాయణదారులు, రాష్ట్రీయ సంస్కృతి విశ్వవిద్యాలయానికి చెందిన పండితులు పాల్గొన్నారు. పారాయణం ప్రారంభానికి ముందు టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు లావణ్య బృందం ఓ రామ నీ నామమేమి రుచిరా చివర్లో రామ రామరత్న జతిత సింహాసన భజన కీర్తనలను వీనుల విందుగా ఆలపించారు.

## 17 నుంచి రైల్వే సహకార సొసైటీ పాలక మండలి ఎన్నికలు

### తెలంగాణ హై కోర్టు స్టే వెకేట్

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 9 ప్రభాతవార్త :** దక్షిణమధ్య రైల్వే ఉద్యోగుల సహకార పరపతి సొసైటీ పాలక మండలి ఎన్నికలపై తెలంగాణ రాష్ట్ర హై కోర్టు విధించిన స్టే ఎత్తి వేయడంతో, ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం అయింది. రానున్న కాల వ్యయధిలో సొసైటీ పాలకమండలిని ఎన్నుకొనేందుదకు ఈ నెల 17, 19 తేదీల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సోమవారం సాయంత్రం రీ షెడ్యూల్ ఎ న్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ముందుగా నిర్ణయించిన నోటిఫికేషన్ ప్రకారం ఈ నెల 10, 12 తేదీల్లో సొసైటీకి ఎన్నికలు జరగాల్సిన ఉంది. సొసైటీ సభ్యుడు తెలంగణ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించడంతో, ఈ నేల 06న జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి ఏకసభ్యబెంచ్ స్టే విధించడంతోపాటు, తదుపరి విచారణను సోమవారానికి (ఈనెల 09న )వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. దీతంఓ సోమవారం జరిగిన వాదోపవాదాల అనంతరం స్టేను వెకెట్ చేయడంతో, ఎన్నికల నిర్వహణ అనివార్యం అయింది. ఈ నేపథ్యంలో ఈ నెల 11 నుంచి 18 వరకు సికింద్రాబాద్‌లోని 14 నియోజకవర్గాలతోపాటు, విజయవాడ, నాందేడ్ డివిజన్‌లలోని రెండేసి చొప్పున, గుంతకల్లు డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఒక పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలలో ఎన్నికల ప్రక్రియను చేపట్టనున్నారు. అనంతరం ఈ నెల 17న జోనల్ ప్రధాన కేంద్రంలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, ఈ నెల 19న, డివిజన్ల పరిధిలోని ఓపెన్ లైన్ పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. ఈ నెల 25 నుంచి 29 వరకు ఉదయం 9 గంటల నుంచి సికింద్రాబాద్‌లోని సౌత్ లాలాగూడ రైల్వే ఇన్స్‌టట్యూట్ కేంద్రంలో ఎన్నికల కౌంటింగ్, ఫలితాలను వెల్లడిస్తామని ఎన్నికల అధికారి తమ రీ షెడ్యూల్ ఎన్నికల నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

# చంద్రబాబుకు శత్రు పీడన విముక్తి కలగాలి

## సర్వమత ప్రార్థన నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే వనమాడి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ, అక్టోబరు 9, ప్రభాతవార్త:** చంద్రబాబుపై వైఎస్సార్సీ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులు నుండి విముక్తి కలగాలని కోరుతూ కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు 27వ రోజు చేపడుతున్న రీలే నిరాహార దీక్ష శిబిరం వద్ద సోమవారం సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ యువత భవిష్యత్తు కోసం స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేసి అనేకమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన నారా చంద్రబాబు నాయుడుపై రాజకీయ ప్రతీకార చర్యతో జగన్మోహనరెడ్డి అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం జరిగిందని, చంద్రబాబుకు శత్రు పీడన విముక్తి కలిగి అక్రమ కేసులు నుండి త్వరగా బయటికి వచ్చి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుతూ నేడు సర్వమత ప్రార్థనలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దువ్వూరి భవానిశంకర్, పి.అబ్రహం యాంగిచో పాల్, మౌజన్, ఇమామ్, మల్లిపూడి వీరు, తాజుద్దీన్, ఎండి ఆన్సర్, ఎస్కే రహీం, హోతా రవి, ఖాన్, కాసారపు సింహాద్రి, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, పసుపులేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయిలో డ్రైనేజి మరమ్మతులు

**రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** రైల్వేకోడూరు పట్టణంలోని ప్రధాన రహదారికి డ్రైనేజి వ్యవస్థ పూర్తిస్థాయిలో వర్షపునీటితో నిండ పోవడం, అటు తర్వాత డ్రైనేజి నీరు పూర్తిస్థాయిలో నిండిపోయి రోడ్లపైకి వెళుతున్న సందర్భంలో ఉపసర్పంచ్ తోట శివసాయి, ఇఒ వరప్రసాద్‌లు ప్రత్యేకదృష్టి సారించి పూర్తిగా డ్రైనేజిని పూర్తిస్థాయిలో మురికిని తీసివేయడంతో డ్రైనేజిలోని మురికినీరు నిల్వకుండా వెళుతుం డడంతో ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా పూర్తిస్థాయిలో డ్రైనేజి నిలిచిపోవడంతో మురికినీరు, దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో జ్వరాలు వచ్చే ప్రమాదం ఉన్న సందర్భంలో పూర్తిగా డ్రైనేజిని ఇఒ వరప్రసాద్ పరిశీలించి వాహనదారులకు ఇబ్బంది లేకుండా బయటకు తీసిన మురికిని ట్రాక్టర్లతో ద్వారా బయటకు తరలించడంతో పట్టణవాసులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ నౌషద్‌అలీ, మేస్త్రిలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# నేటి నుండి హంద్రీనీవాకు ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీరు!

## హంద్రీనీవా కాలువ వెంబడి పర్యటించిన సిఇ శ్రీనివాసులురెడ్డి

### 21న మళ్లీ డిస్ట్రిబ్యూటరీలు, తూములకు విడుదల కానున్న నీరు



ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామ సమీపంలో హంద్రీనీవా కాలువవద్ద అధికారులతో మాట్లాడుతున్న హంద్రీనీవా సిఇ శ్రీనివాసులురెడ్డి

**ఉరవకొండ, అక్టోబరు 9 ప్రభాతవార్త:** నేటి నుండి హంద్రీనీవా కాలువకు ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీరు విడుదల కానుంది. ఈక్రమంలోనే సోమవారం హంద్రీనీవా ఛీఫ్ ఇంజనీర్ శ్రీనివాసులురెడ్డి సిబ్బందితో కలిసి 32, 33, 34 ప్యాకేజీల పరిధిలోని అనంతపురం జిల్లా ఉరవకొండ, వజ్రకరూరు మండలాల్లో హంద్రీనీవా ప్రధాన కాలువ నుండి డిస్ట్రిబ్యూటరీలు, చెరువుల నీరు వెళ్లే తూములను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ శ్రీశైలం జలాశయం నుండి నీటి లభ్యత అంత ఆశాజనకంగా లేకపోవడంతో అన్నమయ్య జిల్లాతోపాటు చెర్లోపల్లి, పుంగనూరు రిజర్వాయర్లు, కుప్పం, వివిధ ప్రధాన ప్రాజెక్టులకు నీటిని తీసుకుపోయి వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చూడటంలో భాగంగా ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిని ప్రారంభిస్తున్నామన్నారు.

ప్రధాన కాలువలో నీరు యధాతథంగా పారుతుందని అయితే డిస్ట్రిబూటరీలు, తూములకు మాత్రమే నీటి విడుదలను నిలిపివేసి పదిరోజుల తరువాత ఈనెల 21న మళ్లీ నీటిని అందిస్తామన్నారు. కాలువ పొడవునా పంటలు సాగు చేసుకొంటున్న రైతులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఆన్ అండ్ ఆఫ్ పద్ధతి ద్వారా నీటి పొదుపు జరుగడంతోపాటు ప్రభుత్వం ఆదేశాల మేరకు నీటిని దిగువ ప్రాంతాలకు తీసుకుపోవడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. కాలువ పొడవునా పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ దేశానాయక్, ఇఇ రామక్రిష్ణయాదవ్, డిఇఇలు క్రిష్ణదాస్‌గుప్త, గురునాథ్‌రెడ్డి, తిరుమలేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు నాయక్, ఏఈలు సిబ్బంది ఉన్నారు.

# ఇసుక స్కామ్‌లో జగన్ జీవితాంతం జైల్లోనే

## మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** గొప్ప విజన్ ఉన్న నాయకుడు అవినీతి మరకలు లేని చంద్రబాబు నాయుడు మీద అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని, జగన్ పార్టీ వాళ్లు మాత్రం అన్ని రకాలుగా అవినీతి చేసి ప్రజలను దోచుకుంటున్నారని ముఖ్యంగా కొత్తపేట నియోజకవర్గంలో ఇసుకాసురుల అవతారం ఎత్తి ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆరోపించారు. ఇసుక దోపిడీతో పాటు ప్రభుత్వ సొమ్మును అన్ని రకాలుగా దోచుకుంటున్నారని, దీనికి తగిన మూల్యం జగన్ చెల్లించుకోవడానికి జీవితాంతం జైల్లోనే ఉండబోతున్నారని సత్యానందరం జోస్యం చెప్పారు. ఈ సైకో జగన్ 16 నెలలు జైల్లో ఉండి వచ్చి ముఖ్యమంత్రి అయ్యి పాలన చేతకాక, స్వబుద్ధి అయిన దోపిడీ మాత్రమే నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రథమ ఎజండాగా సాగించారని సత్యానందరావు దుయ్యబట్టారు. జగన్ పార్టీకి చెందిన వారందరూ, ముఖ్యంగా తన అనుచరులు తాము చేసిన అవినీతికి త్వరలోనే జైలుకి వెళ్లటానికి సిద్ధంగా ఉండాలని సత్యానందరావు హెచ్చరించారు.

# తెలుగు రాష్ట్రాల్లో తిరిగే పలు రైళ్ల గమ్యస్థానాల పొడిగింపు

## జైపూర్-కాచిగూడ వీక్లీ ఎక్స్‌ప్రెస్ కర్నూలు వరకు

### నాందేడ్-తాండూరు ఎక్స్‌ప్రెస్ రాయచూరు-పర్భనిల వరకు

### కరీంనగర్-నిజామాబాద్ ఎక్స్‌ప్రెస్ బోధన్‌ల వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 9 ప్రభాతవార్త:** .తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం రైల్వేశాఖ వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగిస్తున్న పలు రైల్ల మగ్యస్థానాలకుపొడిగించింది. ఇప్పటికే పూణె హడాప్సర్-హైదరాబాద్-పూణె హడాప్సర్ ఎక్స్‌ప్రెస్‌ను ఖాజీ పేట వరకు పొడిగించిన రైల్వే శాఖ, తాజాగా ఈనెల 9 సోమవారం నుంచి జైపూర్-హైదరాబాద్ డెక్కన్ కాచిగూడ-జైపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 19713/14 జైపూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, నాందేడ్-తాండూర్-నాందేడ్‌ల మధ్య తిరిగే నెంబర్ 17664/17663 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను, కరీంనగర్-నిజామాబాద్-కరీంనగర్‌ల మధ్య తిరిగే నెంబర్ 07893/94 రోజు వారీ డెమో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రజల సౌకర్యార్థం పొడిగించారు.

**జైపూర్-కర్నూల్-జైపూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ :**

ప్రతి శనివారం జైపూర్ నుంచి కర్నూలుకు బయల్దేరే నెంబర్ 19713 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జైపూర్‌నుంచి ప్రతి శనివారం రాత్రి 10:35 గంటలకు బయల్దేరి, కాచిగూడ సోమవారం ఉదయం 6:15/30, షాద్‌నగర్ 07-19/20, మహబూబ్ నగర్ 7-58/08:00, గద్వాల 09-09/10, కర్నూలు సిటీకు 11:20 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ప్రతిసోమవారం మధ్యాహ్నం కర్నూలు సిటీ నుంచి జైపూర్‌కు బయల్దేరే నెంబర్ 19714 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు కర్నూలు సిటీ నుంచి సాయంత్రం 4:15 గంటలకు కర్నూలు సిటీ నుంచి బయల్దేరి, గద్వాల 04:59/5:00, మహబూబ్ నగర్ 6:18/20, షాద్‌నగర్ 07:25-25, కాచిగూడ రాత్రి 9:00/20 గంటలకు బయల్దేరి జైపూర్‌కు బుధవారం ఉదయం 6:45 గంటలకు చేరుకుంటుంది. జైపూర్-కాచిగూడ-జైపూర్‌ల మధ్య రైళ్ల రాకపోకలలో ఎలాంటి మార్పులు, చేర్పులు లేవని రైల్వే వర్గాలు తెలిపాయి.

**నాందేడ్-రాయచూరు డైలీ ఎక్స్‌ప్రెస్ :**

ప్రస్తుతం నాందేడ్-తాండూరుల మధ్య నడుపుతున్న ఎక్స్‌ప్రెస్‌ను అటు పర్బని, ఇటు రాయచూరుల వకు పొడిగించారు. నాందేడ్ నుంచి రాయచూరు వెళ్లే నెంబర్ 17664 డైలీ ఎక్స్‌ప్రెస్, నాందేడ్ నుంచి ప్రతి రోజు రాత్రి 10:40 గంటలకు బయల్దేరి, తాండూరు ఉదయం 07:20/23, సేరం 8:09/10, చిత్తాపూర్ 08:29/30, యాద్గీర్ 08:49/50, సైదాపూర్ 10:09/10, రాయచూరుకు మధ్యాహ్నం 12:15 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రాయచూరు నుంచి పర్బని వెళ్లే నెంబర్ 17663 ఎక్స్‌ప్రెస్ ప్రతి రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు రాయచూరు నుంచి బయల్దేరి, సైదాపూర్ సాయంత్రం 04:15/20, యాద్గీర్ 04:39/40, చిత్తాపూర్ 6:8/10, సేరం 6:39/40, తాండూరు 07:38/40, నాందేడ్ తెల్లవారుజామున 04:55/5:00, పర్బనికు ఉదయం 6:35గంటలకు చేరు కుంటుంది.

**బోధన్-కరీంనగర్‌లో-బోధన్ డైలీ డెమో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ :**

కరీంనగర్-నిజామాబాద్-కరీం నగర్‌ల మధ్య తిరుగుతున్న నెంబ.07893/94 డెమో డైలీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను బోధన్ వరకు పొడిగించారు. బోధన్ నుంచికరీం నగర్ వెళ్లే నెంబర్ 07893 డెమో డైలీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ బోధన్ నుంచి ప్రతి రోజూ తెల్లవారుజామున 4:15 గంటలకు బయల్దేరి, గాంధీ పార్కు మార్పు 4:19/20, జనకంపేట జంక్షన్ 4:39/40, నిజామాబాద్ 04:50/05:00, కరీం నగర్‌కు ఉదయం 7:35 గంటలకు చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో కరీం నగర్ నుంచి బోధన్‌కు వెళ్లే నెంబర్ 07894 డెమో డైలీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు కరీంనగర్ నుంచి మధ్యాహ్నం 03:35 గంటలకు బయల్దేరి, నిజామాబాద్ 7:30/40, జనకంపేట జంక్షన్ 7:49/50, గాంధీ పార్కు హాల్టు 08:09/10, బోధన్‌కు రాత్రి 8:50 గంటలకు చేరుకుంటుంది.

# నేడు ఎన్జీఓ హోంలో రౌండ్ టేబుల్ సమావేశం

## రాజ్యాంగ పరిరక్షణ వేదిక పిలుపు

**అనంతపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త బ్యూరో:** దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ పోలీసుల సంస్థలు, ప్రశ్నించే మేధావులపై కేసులు పెట్టడం చూస్తూ ఉన్నాము. కేసులు ఎదుర్కొంటున్న వారిలో జర్నలిస్టులు, రచయితలు, కళాకారులు, వృత్తి నిపుణులు ఉన్నారని రాజ్యాంగ పరిరక్షణ వేదిక, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వాలను ప్రశ్నించడమే వారు చేసిన నేరం. ప్రజాస్వామ్యానికి ప్రశ్నేప్రాణం, కానీ ప్రశ్నిస్తున్న వారికి ఈ రోజు ముప్పు ఏర్పడుతోంది. రాజ్యాంగం ఇచ్చిన భాష ప్రకటన స్వేచ్ఛ, పౌర హక్కులకు భంగం కలుగుతున్నది. మన అనంతపురంలో పౌర సమాజానికి సుపరిచితులైన, చంద్రశేఖర్ (రిటైర్డ్ ప్రిన్సిపాల్), అబ్దుల్ రసూల్( అడ్వకేట్) లాంటి వారుకూడా ఈ వేధింపులను ఎదుర్కొన్నారు. వారు మానవ హక్కుల కార్యకర్తలుగా ఉండటం కేంద్ర ప్రభుత్వం దృష్టిలో నేరమైంది. ప్రభుత్వ చర్యలు నిరసిస్తూ, వీరికి సంఘీభావం తెలియజేస్తూ నేడు (అక్టోబర్ 10) మంగళవారం సాయంత్రం 4:30 గంటలకు ఎన్జీఓ హోంలోజరిగే రౌండ్‌టేబుల్ సమావేశానికి అందరినీ ఆహ్వానిస్తున్నాము. రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, పౌర సంఘాల కార్యకర్తలు, ప్రముఖులు, హాజరై సంఘీభావం తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

మనలోని సహజశక్తులే మన అనారోగ్యానికి నిజమైన ఔషధాలు.
-హిప్పోక్రేట్స్

# ఆకస్మిక ఆందోళనలతో ఇక్కట్లు!

ఎందరో నాయకులు మహానుభావులు ఆత్మబలిదానంతో త్యాగాలతో నిర్విరామకృషితో సాధించి పెట్టిన సమ్మె, రాస్తారోకో, ధర్నా లాంటి నిరసన కార్యక్రమాలు జరిపే హక్కు సామాన్యుల జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నది. ఒక నియమనిబంధనంటూ లేకుండా ఎవరికివారు,ఎక్కడ పడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో సాధారణ ప్రజలు అల్లాడిపోతున్నారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యల పరిష్కారం కోసం ముందుగా ప్రకటించి సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడంలో ఎంతో అర్థం ఉంది. చర్చల ద్వారా తమ సమస్యలు పరిష్కారం కానప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడంలో తప్పులేకపోవచ్చు. కానీ చెప్పాపెట్టకుండా ఇలాంటి కార్యక్రమాలు ఆకస్మికంగా చేపడితే సాధారణ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోవడం లేదు. ఈ సంస్కృతి గతంలో నగరాల్లోనే ఉండేది. ఇప్పుడు గ్రామాలకు కూడా పాకిపోయింది. చివరకు తమ గ్రామాల్లో వీధిలైట్లు వెలగడం లేదని,మురికి కాల్వలు పరిశుభ్రం చేయడం లేదనో రోడ్లపైకి వచ్చేస్తున్నారు. గంటలతరబడి రహదారులపై ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇందువల్ల ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు పట్టించుకోవడం లేదు. అత్యవసరంగా ఆస్పత్రులకు వెళ్లేవారు సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు టిక్కెట్లు ఎంతో ముందుగా బుక్ చేసుకొని సకాలంలో రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలని తపన పడుతున్నవారు, విమానప్రయాణికులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులు, ఇలా ఒక్కరేమిటి దేశవ్యాప్తంగా చూస్తే రాస్తారోకోలో ఇరుక్కుంటున్న లక్షలాది మంది ప్రయాణికులు పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. గతంలో కేరళ హైకోర్టు కూడా ఈ ఆకస్మిక ఆందోళన పట్ల అభ్యంతరం వ్యక్తం చేసింది. పాలకవర్గాలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది గూర్చి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లితే చర్యలు తీసుకుంటారన్న నమ్మకం ఉంటే బాధితులు అలా వ్యవహరించరు. ప్రభుత్వంపై ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి ఒత్తిడి తీసుకువస్తే తప్ప తమ సమస్యలకు పరిష్కారం దొరకదనే భయాందోళనలే వారిని ఈ ఆందోళన కార్యక్రమంలోకి దించుతున్నాయి. అసలు ఈ సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి ఎంతో సుదీర్ఘచరిత్ర ఉంది. రాజులు, సంస్థానాలు, పెత్తందారులు, దోపిడీలకు గురవుతూ కట్టుబానిసలుగా జీవనం సాగిస్తున్న రోజుల్లో 1853లో ఆంగ్లేయులు భారత్‌లో రైలుమార్గాన్ని వేయడంతో పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఆరంభమై వాటితోపాటు కార్మికవర్గం పుట్టింది. 1857లో విద్యుత్‌తోపాటు పారిశ్రామికీకరణ కార్మికవర్గం కూడా ఊపిరి అందుకుంది. అప్పట్లో కార్మికుల ప్రయోజనాలను ఉద్దేశించిన చట్టాలు ఏమీ లేవు. యజమాని చెప్పిందే వేదం. పదహారు నుంచి పద్దెనిమిది గంటల వరకు పని చేయాల్సిందే. 1858లో వర్క్‌మెన్ బ్రీచ్ ఆఫ్‌యాక్ట్, 1881లో ఫ్యాక్టరీ చట్టాలు అమలులోకి వచ్చాయి. ఇది భారతదేశానికి సంబంధించినంతవరకు తొలి కార్మికచట్టం. దీంతో కార్మికులకు కొంత స్వేచ్ఛ లభించినా ఆశించిన మేరకు పరిస్థితులు మెరుగుపడలేదు. చట్టపరంగా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశాలు లేకపోయినా లోకమాన్య బాలగంగాధర్ తిలక్‌కు బ్రిటిష్ పాలకులు ప్రవాస శిక్ష విధించడంతో ముంబయిలో కార్మికలోకం సంఘటితమై నిరసన తెలిపింది. సంఘటిత నిరసన సమ్మె అలా భారత్‌లో ప్రారంభమైంది.ఆ తర్వాత ధరలు విపరీతంగా పెరిగినా, జీతాలు పెంచకపోవడంతో 1919 లో మొదటిసారి వేతనాల కోసం సమ్మె ప్రారంభమైంది. 1926లో కొత్త కార్మిక చట్టానికి రూపకల్పన చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదే చట్టం పారిశ్రామిక వివాదాల చట్టంగా రూపాంతరం చెందింది.ఇలా ఎందరో మహానుభావులు త్యాగాల ఫలితంగా సమ్మె, ఇతర నిరసన కార్యక్రమాలు చేపట్టే హక్కులు లభించాయి. కానీ ఆనాటి సమ్మెలకు కానీ, నిరసనలకు కానీ ధర్నా లాంటి కార్యక్రమాలకు ప్రజామద్దతు ఎంతో ఉండేది. కానీ రాను రాను పరిస్థితులు మారుతున్నాయి.ఈ హక్కును కొందరు నిర్వీర్యపరుస్తున్నారేమోననిపిస్తున్నది. నలుగురు కూడి సొంత సమస్యల కోసం రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తున్నారు. గత యేడాది జనవరిలో ఊహించని విధంగా ఏకంగా దేశప్రధాని నరేంద్రమోడీ ఈ ఆకస్మిక రాస్తారోకోలో ఇరుక్కుపోయారు. బహుశా భారతదేశ చరిత్రలోనే ఏ ప్రధానికి అలాంటి అనుభవం ఎదురుకాలేదనే చెప్పొచ్చు. పంజాబ్ రాష్ట్రంలో ఫిరోజ్‌పూర్ ప్రాంతంలోని హుస్సేనీవాలాకి ప్రధాని వెళ్లి అక్కడ ర్యాలీలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించాల్సి ఉంది. వాతావరణం అనుకూలించకపోవడంతో రోడ్డు మార్గంలో బయలుదేరిన ప్రధాని వాహన శ్రేణికి ఆకస్మాతుగా ఒక వంతెన వద్ద కొందరు రైతులు దిగ్బంధం చేశారు. ఇరవై నిమిషాలు రోడ్డుపైనే వేచి ఉన్న ప్రధాని చివరకు కార్యక్రమాన్ని రద్దుచేసుకొని తిరిగి ఢిల్లీ వెళ్లిపోవాల్సి వచ్చింది. ప్రధానమంత్రికిఇలాంటి సంఘటన జరిగిందంటే మామూలు జనం పరిస్థితి ఏమిటి? సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయ డంలో ఎలాంటి తప్పులేదు.కానీ అందుకో పద్ధతి ఉండాలి.దానిని ఆచరించాలి. అంతేకానీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తాననడం సమంజసం కాదు. ప్రజలనుఇబ్బంది పెట్టడం ఏ రకంగా చూసినా న్యాయం కాదు. పేద, మధ్యతరగతి ప్రజల్లోనే కాదు అందరిలోనూ ఈ ఆకస్మిక రాస్తారోకోల పట్ల అసహనం పెరుగుతున్నది. రాజకీయ పార్టీలు, నేతలతోసహా అందరూ ఆలోచించాల్సిన సమయమిది.

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతి శాస్త్రం.



ఐజక్ గోల్డ్‌బర్గ్

విజయ సాధనతో మృతి చెందిన రాజకీయ నాయకుడే రాజనీతిజ్ఞుడు.



థామస్ బి.రీడ్

## ప్రజావాక్కు



### దొడ్డిదారిలో రిజిస్ట్రేషన్ల పరంపర

ఈ మధ్యకాలంలో ఏదైనా ఉమ్మడి స్థిరాస్తి విషయంలోనో లేదా సొంత స్థలాల విషయంలోనే దొడ్డిదారిన ఒకరికి తెలియకుండా మరొకరి ఆస్తిని రిజిస్టర్ చేయించుకోవడం అనేది ఒక సర్వసాధారణ విషయంగా మారిపోవడం అత్యంత బాధాకరమైన విషయం. రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఒకరి మించి మరొకరు అన్నట్లుగా లాభాలకు రుచి మరిగిన కొంతమంది కాసులకు కక్కుతిపడి చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తూ నలుగురికి చెందాల్సిన ఉమ్మడి ఆస్తులను ఏదోఒకరి పేరిటమాత్రమే రిజిస్ట్రేషన్ చేస్తూ మిగతా అందరి జీవితాలతో ఆటలాడుకోవడంఅనేది ఈ మధ్య కాలంలో అక్కడక్కడ ఆడపదడప కొన్నికేసులలో మనకళ్ల ముందు బయటపడుతూనే ఉన్నాయనే మాట సత్యదూరం కాదు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసు యంత్రాంగం రిజిస్ట్రేషన్ ఆఫీసులలో ఎల్లవేళలా ప్రత్యేక నిఘా ఉంచి సొంత ఉమ్మడి ఆస్తుల రిజిస్ట్రేషన్ విషయంలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా ఒరిజినల్‌గా ఆస్తులు ఉన్న ప్రజలు ఎలాంటి మోసాల, దగాల బారినపడకుండా చూడాల్సిన గురుతర బాధ్యత ఎంతైనా ఉంది.

-బుగ్గన మదుసూధన రెడ్డి, నంద్యాలజిల్లా

### చట్టాల్లో మార్పు తేవాలి

అవినీతి ఆరోపణలతో జైలుకెళ్లిన నేరస్తులకి బెయిల్ ఇవ్వకూడదు. ఇస్తే వారు సాక్షులను బెదిరించడం, డబ్బులను బాగా ఖర్చుపెట్టి తీర్పుని తమకుఅనుకూలంగా వచ్చేలా చేసుకోవడం, ప్రభుత్వాధినేతలఅండదండలతో కేసులనుంచి పూర్తిగా విముక్తి పొందడం వంటి పనులు చేయవచ్చు. అందుకని ఇలాంటి వారికి బెయిల్ ఇవ్వడం కాకుండా వారు ఏ నేరం చేయలేదని రుజువయ్యాక ఒకేసారి జైలు నుంచి విడుదల చేయాలి. కానీ మన చట్టాల్లో ఇలా చేయడానికి వీలు లేదు. నేరం చేసిన వారు బెయిల్ పొంది బయట స్వేచ్ఛగా తిరగొచ్చు. పార్టీ పెట్టుకోవచ్చు. చట్టసభలకు ఎన్నిక కావచ్చు.

-మిథునం, హైదరాబాద్

### మానవ అక్రమ రవాణాను అరికట్టండి

మానవ అక్రమ రవాణా ముఠాలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పేట్రేగిపోతున్నాయి. సాధారణంగా వెట్టిచాకిరి, అక్రమ దత్తత, సరోగసి, అవయవ విక్రయాలు తదితర అవసరాల కోసం మనుషుల అక్రమ రవాణా జరుగుతుంది. ఈ మధ్యకాలంలో ఎక్కువగా వ్యభిచారం,యాచక వృత్తిలోకి నెట్టేయడమే లక్ష్యంగా జరుగుతుంది. సంబంధిత అధికారులు అక్రమ రవాణాదారులను అరెస్టు చేసి తగిన శిక్షపడేలా చేయాలి.

-తలూగు రమణారావు, విజయనగరం జిల్లా

### సెలవుల్లో శిక్షణ కార్యక్రమాలు తగదు

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం దసరా సెలవుల్లో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఉత్తర్వులు వెలువడ్డాయి.ఎస్సీ,ఎస్టీ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణా తరగతులు తొమ్మిదవ తేది నుండి మూడు విడతల్లో అక్టోబరు నెలచివరి వరకు నిర్వహించేలా రాష్ట్ర విద్యాశాఖ, జిల్లా విద్యాశాఖాధికారులు మండలాల వారీగా షెడ్యూల్ ఇచ్చారు. కానీ మధ్యలో దసరా సెలవులు ఉన్నాయి. ఎప్పటి నుండోవస్తున్న దసరా సెలువులకు ఉపాధ్యాయులందరూ వారి కుటుంబ సభ్యులందరితో కలిసి దసరా నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనడం జరుగుతున్నది. కానీ విద్యాశాఖ చేపట్టిన శిక్షణా కార్యక్రమం వలన ఉపాధ్యాయులు దసరా ఉత్సవాలు, కుటుంబాలకు ఆ సమయంలో దూరమయ్యే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం దసరా సెలవుల్లో ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలను వాయిదా వేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### నిరాటంకంగా కొనసాగించాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతివరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని నిన్న మంత్రులు, ఎమ్మెల్యేలు,వివిధ ప్రజాప్రతినిధులు అందరూకలిసి 29 నియోజక వర్గాల్లో ఒక్కోటి చొప్పున 29 పాఠశాలల్లో లాంచనంగా ప్రారంభించారు తెలంగాణ రాష్ట్రంలో 28,807 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఇందులో 22,05,801 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పథకం వల్ల సర్కారుబడుల్లో చదువుతున్న వారందరికీలబ్ధిచేకూరనుంది. గ్రామాల్లోఉంటున్న తల్లిదండ్రులు వ్యవసాయ పనుల నిమిత్తం పొద్దున్నే పనులకు వెళ్తుంటారు. కావునా వీరికి తమ పిల్లలకు ఉదయాన్నే వంటచేసిపెట్టే తీరిక ఉండదు. కావునా ప్రభుత్వం ఈ పథకాన్ని అన్ని పాఠశాలల్లో నిరాటంకంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి.

-కూరపాటి శ్రవణ్, హైదరాబాద్

### ఇది కక్ష సాధింపేనా!

వైయస్ఆర్‌సిపి వారు తప్పవేరేవారు చంద్రబాబుఅరెస్టునుసమర్థించడం లేదు. సిఐడి, పోలీసులు చేసిన పనికరెక్టు అనటం లేదు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కుమ్మక్కై చంద్రబాబునాయుడిని అరెస్టు చేయించామని అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇప్పట్లో ఆయనబయటకి రాకుండా ప్రయత్నాలు చేస్తున్నామనుకుంటున్నారు. ఇలా చేయడంప్రభుత్వాలకు అప్రతిష్ఠ మాత్రమే.

-మహబూబ్ అలీఖాన్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం

**సమస్యల పరిష్కారం కోసం ప్రతి వ్యక్తి పాజిటివ్ దృక్పథం అలవరుచుకోవాలి. సమస్యను భూతద్దంలో చూసే ధోరణి విడనాడాలి. సమస్యను అన్ని కోణాల నుంచి విశ్లేషిస్తే పరిష్కారం దొరుకుతుంది. ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుంది. సకాలంలో ఆహారపు అలవాట్లు మంచి ఆహారం,మంచి స్నేహితులు, మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగించే కార్యక్రమాల్లో పాల్గొనాలి. జీవితంలో వేగాన్ని తగ్గించుకోవాలి. వేగమే జీవితం కాకూడదు. బంధాలు అనుబంధాలను బలోపేతం చేసుకోవాలి. వ్యసనాలకు స్వస్తి పలకాలి. సంతృప్తి సంతోషం, నమ్మకం జీవన శైలిలో అంతర్భాగం కావాలి. సమాజసేవ, ధార్మిక సేవ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి.**

నేదునూరి కనకయ్య

ఆరోగ్యమే మహాభాగ్యం అనేది నాటి నినాదం. కానీ నేడు మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం అంటున్నారు మానసికవైద్య నిపుణులు. ఆరోగ్యం బాగుంటేనే మనిషి జీవితంలో ఆనందం వెల్లివిరుస్తుంది. నేడు పరిస్థితులు మనిషిని టెన్షన్‌ల్లోకి నెట్టివేస్తున్నాయి. హైటెక్ యుగంలో మానవ జీవితం పరుగులమయమై పోటీ నెలకొన్నది. ఉదయం మేల్కొనప్పటి నుండి రాత్రి పడుకునే వరకు మానవులు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారు. కుటుంబ సభ్యులతో గడుపని దయనీయ స్థితిలో ఉన్నారు. మారుతున్న కాలానుగుణంగా అన్ని విషయాలలో మానవుడు వేగాన్ని పెంచారు. అన్నిరంగాల్లో సంపూర్ణ పోలికత్వం 'పోటీతత్వం పెరిగిపోయింది. భౌతిక సంపదపై మోజు పెరిగింది. అందరికంటె ఎక్కువ ఆర్థిక సంపద కలిగి ఉండాలన్న వాణిజ్య వాదం రాజ్యమేలుతుంది. భౌతికసంపదపట్ల కాంక్ష పెరిగి నైతికత, విలువలు క్షీణించి మానసిక ఆందోళనతో ఒత్తిడి మనిషి పాలిట శాపంగా పరిణమించింది. ఇందుకోసం అందరికీ మానసిక ఆరోగ్యం, స్వస్థత ప్రపంచ ప్రాధాన్యత అనే లక్ష్యంతో అక్టోబరు 10వ తేదీ నాడు ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహించబడుతుంది. 150 దేశాలకు చెందిన సభ్యులున్న ప్రపంచ మానసిక ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో మొదటిసారి 1992లో జరిగింది. మానసిక ఆరోగ్యం ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితాలపై చూపే ప్రభావం వల్ల అన్నిదేశాల ఆరోగ్య మంత్రిత్వ శాఖలు పౌర సమాజం స్వచ్ఛంద సంస్థలు మానసిక ఆరోగ్యంపై అవగాహన చైతన్య సదస్సులు, ఆరోగ్యసూత్రాల పట్ల అవగాహన శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారు. 70శాతం ఆరోగ్య సమస్యలు కేవలం ఒత్తిడి వల్ల వస్తున్నాయని పలు ఆరోగ్యసర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రతి ఒక్కరు కాలంతోపాటు పరుగులు పెడుతున్నారు. నేటికాలంలో ఒత్తిడి అన్ని వయసుల వారికి సర్వసాధారణమైపోయింది. ఇలాగే ఒత్తిడితో కాలం గడిపే వారికి భవిష్యత్తులో పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒత్తిడి వల్ల ఎమోషన్స్ పెరిగి యాంగ్సియిటీ డిప్రెషన్‌కు దారితీస్తుంది. ఒత్తిడిని ప్రారంభంలో అదుపు చేయకపోతే ఒత్తిడి ముదిరి డిప్రెషన్‌కు దారితీస్తుంది. దీనివల్ల తలనొప్పి ఆందోళన, అలసట, చిరాకు, చికాకు, బిపి, మధుమేహం వంటి అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. జీవితంలో లక్ష్యాన్ని చేరుకోవాలంటే కాలంతోపాటు పరిగెత్తాల్సిందే. పోటీ ప్రపంచంలో జీవన పోరాటంలో విజయం సాధించాలంటే పోటీ పడాల్సివస్తోంది. ప్రతిభ సామర్థ్యాలను పెంచుకోవడానికి తప్పక పోటీ పడాల్సిందే. ఈ క్రమంలో ఎదురయ్యే ఒత్తిడిని అదుపులో ఉంచుకోకపోతే అనారోగ్యం చుట్టుముట్టే ప్రమాదం ఉంది.ఒత్తిడిని తట్టుకోవడానికి ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. మానసిక ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయరాదు. శారీరక మానసిక ఆరోగ్యాలు ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటుంది. దీర్ఘకాలిక సమస్యలు కొన్నిసార్లు మెదడుపై ప్రభావం చూపుతాయి. అలాగే మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీస్తుంది. కాబట్టి అటు శారీరకంగా



ఇటు మానసికంగా దృఢంగా ఉండాలి. మనం మానసికంగా ప్రశాంతంగా ఉండాలి. ప్రతి సమస్యకు పరిష్కారం ఉందనే విషయాన్ని బలంగా నమ్మాలి.అందని వాటికి అర్రులు చాచి ఆందోళన చెందకుండా మనసును అదుపులో ఉంచుకోవాలి. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలంటే నిద్ర మనిషి జీవితంలో తప్పక ఉండాలి. ప్రస్తుత జీవన శైలిలో నిద్రపోవడం క్రమంగా తగ్గుతూ ఉంది. కనీసం మనిషికి రోజుకు ఏడు లేదా ఎనిమిది గంటలు నిద్రపోవాలి. నియమబద్ధమైన నిద్ర మంచి ఆహారం అలవాట్లు ఉండాలి. చింత ఆందోళనల మీద అదుపు కలిగి ఉండాలి. చిరునవ్వు ప్రతి వ్యక్తి భూషణం అవుతే దూషణలు దూరమై ఆనందం దరి చేరుతుంది. ఆహ్లాదకరమైన ఉల్లాస భరితమైన వాతావరణంలో ఆరోగ్యంగా ఉండగలరు. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఒత్తిడి తగ్గాలంటే వ్యాయామం తప్పక చేయాలి. కనీసం రోజుకు 30 నిమిషాలపాటు ఉదయం నడకవ్యాయామం చేయాలి. యోగ ప్రాణాయామం శ్వాసమీద ధ్యాస, ధ్యానం చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉండటానికి సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు విటమిన్ బి2, బి12 విటమిన్లు మినరల్స్ విటమిన్స్ ఉండే ఆహారం పోషకాహారం తీసుకోవాల్సి ఉంటుంది. పాలలో ఉండే పదార్థం ప్రశాంతతనిస్తుంది. ఇందులో ఉండే బయోయాక్టివ్ వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది.ఏదైనా ఒక పనిచేసే ముందు ఎలా చేయాలి? అన్నది ప్లాన్ చేసుకోవాలి. ఎప్పుడు చేయాలి?ఎంత సమయం కేటాయించాలి? ఇలా చేస్తే ఎలాంటి సమస్యలు ఎదురవుతాయి. మొన్నగు విషయాల మీద ప్రణాళిక వేసుకోవాలి. పనిచేసే చోట ఇబ్బంది పడకుండా చూసుకోవడం కోసం ప్రయత్నించాలి. ప్రణాళిక ప్రకారం వెళ్లితే సమస్యల పరిష్కారాలకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. తీసుకునే ఆహారం కూడా ఒత్తిడి తగ్గించడానికి ఉపయోగపడుతుంది. మంచి ఆహారం తీసుకుంటే ఆరోగ్య సమస్యలు ఉండవు. కూరగాయలు, పప్పు దినుసులు చేపలు,మాంసం తీసుకోవాలి. కార్బొహైడ్రేట్స్ ప్రోటీన్స్ ఉన్న ఆహారం తిన్న వారికి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. ఒత్తిడి తగ్గాలంటే ప్రతి వ్యక్తి పాజిటివ్ దృక్పథం, ఉత్తమ ఆలోచనా విధానం సమాజ సేవ భావన, సమర్పణ భావం, సహనం సమన్వయం, సహకార దృక్పథం కలిగి ఉండాలి. సమస్యల పరిష్కారం కోసం ప్రతి వ్యక్తి పాజిటివ్ దృక్పథం అలవరుచుకోవాలి. సమస్యను భూతద్దంలో చూసే ధోరణి విడనాడాలి. సమస్యను అన్ని కోణాల నుంచి విశ్లేషిస్తే పరిష్కారం దొరుకుతుంది. ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుంది. సకాలంలో ఆహారపు అలవాట్లు మంచి ఆహారం,మంచి స్నేహితులు, మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగించే కార్యక్రమాల్లో పాల్గొనాలి. జీవితంలో వేగాన్ని తగ్గించుకోవాలి. వేగమే జీవితం కాకూడదు. బంధాలు అనుబంధాలను బలోపేతం చేసుకోవాలి. వ్యసనాలకు స్వస్తి పలకాలి. సంతృప్తి సంతోషం, నమ్మకం జీవన శైలిలో అంతర్భాగం కావాలి. సమాజసేవ, ధార్మిక సేవ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి. సజ్జన సాంగత్యం ఆధ్యాత్మిక ధార్మిక గ్రంథపఠనం, సాంస్కృతిక సాహితీ, సృజనాత్మక కార్యక్రమాలలో మనస్సును లగ్నం చేయాలి. ఉత్తమ ఆలోచనలతో ఉత్తమ సమాజ స్థాపనకు పూనుకోవాలి. ఆత్మీయత అభిమానం ఆదరణ, మమత, ప్రేమ, వేదికగా భారతీయ కుటుంబ వ్యవస్థ పునరుద్ధరించబడాలి. మనోప్రశాంతతో ఆందోళనలకు స్వస్తి పలకాలి. మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం అన్నది మన జీవనశైలి కావాలి. మానవ మను గడకు ఆరోగ్యకర జీవన వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం పౌర సమాజం ఉపక్రమించాలి. ●

# సంకెళ్లకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం

ఎన్. సీతారామయ్య

ప్రజాస్వామ్యం, మానవ హక్కులు పరిపూర్ణంగా అనుభవంలోకి వచ్చేవరకు పోరాటం కొనసాగవలసిందే. దీనికి విరామం ఉండరాదు. తరతమ బేధాల్లో స్వార్థపరశక్తులు ఏదో ఒక ముసుగులో ప్రపంచమంతటా చెలరేగుతూ వీటిని చెరబడుతున్నారు. ఆధునిక వ్యవస్థ ప్రపంచంలో ఎక్కడయినా సరే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కోరుకుంటుంది.అది పెట్టుబడిదారీ వ్యవస్థా విధానంలోనూ వ్యాపార స్వేచ్ఛతోపాటు మనుషులకు స్వేచ్ఛ ఉండాలనే ఉంటుంది.స్వేచ్ఛా సమానత్వాలు నేటి ప్రపంచపు నినాదాలు, సమస్యలు కూడా. ఇప్పటికీ ప్రపంచంలో మానవ హక్కులకు, స్వేచ్ఛా సమానత్వాలకు బోలెడన్ని ఆటంకాలు, అవరోధాలు కలుగుతూనే ఉన్నాయి. మరీ ముఖ్యంగా స్త్రీల హక్కులను, సమానత్వాన్ని నిరాకరిస్తూనే ఉన్నారు. మతం ఆధారంగా వారిని అణచివేయడం, హద్దులు గీయడం, ఆంక్షలు విధించడం కొనసాగుతూనే ఉంది. ఇరాన్‌లో మహిళల కోసం, వారి హక్కుల కోసం, ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిష్కరణ కోసం, ఉరిశిక్ష రద్దు కోసం అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తూ ఇప్పటికీ జైలు శిక్ష అనుభవిస్తున్న 51 ఏళ్ల ఇప్పుడా ప్రతిఘటనా పతాకకు ప్రపంచ శాంతి పురస్కారం అందింది. నర్గిస్ మొహమ్మదికి నోబెల్ శాంతి బహుమతి లభించడం అమిత హర్షామోదాలను కలిగిస్తున్న పరిణామం. సంకెళ్లను వ్యతిరేకించి స్వేచ్ఛను కోరే ప్రతి ఒక్కరూ ఆనందించవలసిన సందర్భమిది. ఆధునిక స్త్రీ చరిత్రను పునర్లిఖిస్తుంది అన్న గురజాడ భావాన్ని నిజం చేస్తూనే ఉన్నారు నేటి మహిళలు. హిజాబ్ (తలగుడ్డ) సరిగా ధరించనందుకు ఇరాన్ నైతిక పోలీసులు అరెస్టు చేసిన 22 ఏళ్ల మాసా అమిని వారి కస్టడీలో మరణించిన తర్వాత పెల్లుబికిన మహిళల పోరాటానికి జైల్లో నుంచే నర్గిస్ మద్దతు సమీకరించారు. ఇంజినీరింగ్ చదువుకొన్న ఆమె కాలేజీ రోజుల నుంచి అణచివేతకు వ్యతిరేకంగా పోరాడారు. ఐదుసార్లు శిక్షలు పడ్డాయి.13సార్లు జైలుకు వెళ్లారు. మొత్తం 35ఏళ్ల శిక్షపడింది. ఇప్పుడు టెహ్రాన్‌లోని ఎవిన్ జైల్లో ఉన్నారు. ఇరాన్ మహిళల హిజాబ్ వ్యతిరేక పోరాటం యేడాదికి మించి నిరవధికంగా కొనసాగుతున్నది. పురుషులు కూడా మద్దతు ఇస్తున్న ఈ పోరాటంలో 530మంది మరణించారు. 22వేల మంది అరెస్టయ్యారు. 22ఏళ్ల క్రితం మొదటిసారి నిర్బంధానికి గురైన నర్గిస్ మొహమ్మది 154 కొరడా దెబ్బలు తిన్నారు. నేటికీ జైల్లోనే ఉన్న నర్గిస్ మొహమ్మదిమానవ హక్కులకోసం,మహిళా హక్కుల కోసం నినదిస్తూనే ఉంది. ఆమె విదేశీ ప్రయాణాలపై ఉన్న ఆంక్షలు ఎత్తివేసినా తనసొంత



మొహమ్మది నర్గిస్

దేశం ఇరాన్ భూభాగాన్ని వదిలిపోనని ప్రకటించిన దేశభక్తి ఆమెది.ప్రపంచంలోని మతాలలో పితృస్వామిక రాజ్య నిర్బంధానికి గురవుతున్న మహిళలందరికీ ఆమె పోరాటం గొప్ప స్ఫూర్తి. చైతన్యపూరిత ప్రేరణ. ఆమెకు నోబెల్‌శాంతి బహుమతి రావడం మహిళా ఉద్యమాలకు కొండంత బలం. ప్రభుత్వం నన్ను ఎంత అణగదొక్కాలనిచూస్తే, ఎంతగా శిక్షిస్తే నాలో పోరాట స్ఫూర్తి అంతకంతకూ పెరుగుతుంది. దేశంలో మహిళలు స్వేచ్ఛావాయువులు పీల్చుకునే వరకు ఈ పోరాటం ఆగదు అని చెప్పే ఇరాన్ దేశ మహిళా ఉద్యమకారిణి నర్గిస్ అత్యంత సాహసవంతురాలు. 'ఉమెన్ లైఫ్ ఫ్రీడమ్' అనే ఆమె ఆలోచనని, 1979 నుండి అధికారంలో ఉన్న ఇరాన్ మతప్రభుత్వం నియంత్రించలేకపోయింది. 2022లో కుర్దిష్ అమ్మాయి మసాజీనా అమిని, ఇరాన్ మోరల్ పోలి సింగ్‌కు బలైపోయినప్పుడు, ఇరాన్ మహిళలు రోడ్డు మీదకువచ్చి జుట్టుకత్తిరించుకుని చేసిన ఆందోళనకు నర్గిస్ పోరాటం ప్రేరణ.ఆ పోరాటంలో 500మంది మహిళలుచనిపోగా ఇరవై వేలమంది జైలుపాలయ్యారు. అయినా పోరాడు తూనే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏ మతంలో అయినా ఆ మత నియమాల పేరుతో మహిళలపై చేసే అణచివేతను ఎదిరించి పోరాడే మహిళలందరికీ దక్కిన గౌరవంగానే ఈ బహుమతిని భావించాలి. నర్గిస్ మొహమ్మది ఇంజినీరింగు చదివినా జర్నలిస్టుగా పనిచేస్తూ, మానవ హక్కుల కోసం పోరాడుతున్నారు. జైల్లో నుంచే పత్రికలకు వ్యాసాలు రాశారు. ఇప్పుడు ఆమెను జైల్లోనే పెట్టి ఉంచింది అక్కడి మితవాద ప్రభుత్వం. ప్రపంచంలోని ఏమతమైనా స్త్రీలకు సమానత్వాన్ని, స్వేచ్ఛను నిరాకరిస్తూనే ఉన్నది. ఈ కపట వ్యూహాలను పసికట్టవలసిన అవసరం ఉంది.ఇప్పుడు ఇరాన్‌లోనూ ఇతర కొన్నిదేశాల్లో ఈరకమైన నిర్బంధమే కొనసాగుతున్నది. ఇలాంటి సంకెళ్లకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడాల్సిందేనని నర్గిస్‌మొమహ్మది చెప్పిన సందేశం ఎంతో స్ఫూర్తిదాయకమైనది. ఆమె పోరాటానికి జేజేలు. నర్గిస్‌కు నోబెల్ బహుమతి ప్రకటన ఇరాన్ మహిళల ధైర్యసాహసాలను, వారి పట్టుదలను చాటుతున్నదని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం ప్రకటించింది. ఇరాన్‌లోను, ఇతర మరికొన్ని చోట్ల హక్కుల కోసం పోరాడుతున్న మహిళలందరికీ ఇది పురస్కారమేనని అభిప్రాయపడింది. ●

# యువత భవితకు ఏదీ దిశానిర్దేశం?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉంటుందనేది తెలిసిందే. జనాభాలో పనిచేసే వయసులో ఉన్న వారి శాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది, దేశాన్ని మునుముందు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశ నిస్పృహలతో పనిపాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు.అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టంవాటిల్లడం యువతలో అశాంతి పెచ్చరిల్లడం వల్లే కదా! జనాభా పెరుగుదలను అరికట్టడం వలన పిల్లల శాతం తగ్గి జనాభాలో యువకుల శాతం పెరుగుతున్నది. యువకుల్లో 15ఏళ్లు నిండిన ప్రతిఒక్కరు ఉద్యోగం కోరుకుంటారు. ఎందుకంటే పేదల ఆస్తి, వారి శ్రమే అయితే శ్రమ ఒక్కటే సరిపోదు వృత్తిపరమైన నైపుణ్యం కావాలి. అంతకు ముందు అక్షరాస్యత తప్పనిసరి. ఇవి మన యువతకు ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. యువత నైపుణ్యం కొరవడి ఉద్యోగాలు పొందలేకపోతున్నారని బహుళజాతి కంపెనీలు, అనేక సర్వేలు చెబుతున్న మాటలు వాస్తవ దూరం కాదు. దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్ల కొలది యువతీయువకులు నిరాశా నిస్పృహలతో నీరసించిపోతున్నారు. దీనివల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురి కాబడుతున్నది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణశుద్ధిగా యువతీయువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీస సంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం, జాబ్‌మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలన యువతకు అనుకూలమైన కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతో దేశం మెరిసిపోతుంది. ఎందుకనగా ఇంజినీరింగ్ పట్టభద్రులు కూడా సగానికిపైగా నిరుద్యోగులు ఉన్నారు. ప్రపంచంలో అత్యంత అల్పస్థాయిలో సాంకేతిక నైపుణ్యాలను కలిగిన దేశం మనది.మొత్తం శ్రామికులలో కేవలం 4.69శాతం మాత్రమే శ్రామికులకు ఎంతో కొంత నైపుణ్యం కలిగి ఉన్నారు. మొత్తం శ్రామికులలో చైనాలు 24 శాతం, అమెరికాలో 52 శాతం,



యునైటెడ్ కింగ్డమ్ 68 శాతం, జర్మనీలో 75శాతం, జపాన్‌లో 80 శాతం, సౌత్‌కొరియాలో 96శాతం, శ్రామికులకు పూర్తి నైపుణ్యాలతో ఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. మనదేశంలో మాత్రమే అత్యంత తక్కువ స్థాయిలో నైపుణ్యం కలిగిన శ్రామికులు ఉన్నారు. కావున మనదేశంలో శ్రామికుల నైపుణ్యశాతం పెంచాలి. ముఖ్యంగా యువత సాంకేతిక నైపుణ్యాన్ని పెంచగలిగితే దేశాభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రపంచ దేశాలలో ఎక్కువగా యువత ఉన్న దేశం మనది.360 మిలియన్ల యువశక్తి దేశంలో ఉన్నదని అంచనా. మేక్ ఇన్ ఇండియా అచీవ్మెంట్ రిపోర్ట్ ప్రకారం రాబోయే 20సంవత్సరాలలో పారిశ్రామిక ప్రపంచంలో కార్మికశక్తి నాలుగు శాతం తగ్గుతుండగా మనదేశంలో మాత్రం 32 శాతం పెరుగుతుందని అంచనా. మన జనాభాఆర్థిక వ్యవస్థకు నిధిగా ఉన్న సమయం ఇదే. 68 శాతం జనాభా దేశంలో 15 సంవత్సరాల నుండి 64 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారి మూలాన శ్రామిక శక్తి ఎక్కువగా ఉన్న దేశం మనది. నేడు మనదేశ జనాభా 142.8 కోట్ల మందితో ప్రపంచంలో మొదటిస్థానంలో ఉన్నాం. నేడు మొత్తం జనాభాలో 54 శాతం కంటే ఎక్కువ మంది 25 సంవత్సరాల లోపల వారే. 25 శాతం జనాభా 14 సంవత్సరాల నుండి 26 సంవత్సరాల మధ్య వారే. కేవలం ఏడుశాతం జనాభా వారు మాత్రమే 65 సంవత్సరాలు పైబడిన వారు. ఈ విధంగా మన జనాభా ఎక్కువ శ్రామిక శక్తిని కలిగి ఉన్నందున దేశాభివృద్ధికి జనాభా నిధిగా ఉండటం మూలాన ఉపాధి అవకాశాలు కల్పించలేనందువలన ఉపాధి రంగంలో వీరి శాతం కేవలం జనాభాలో రెండు శాతం మాత్రమే. వీరికి మాత్రమే నైపుణ్యాలు అభివృద్ధి శిక్షణ పొంది ఉన్నారు. కావున యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం తక్షణ అవశ్యకత ఉన్నదని గమనించాలి. అప్పుడే మనదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధిచెందగలదు. యునెస్కో లెక్కల ప్రకారం మన దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యాథమెటిక్స్ కోర్సులు చేస్తున్న వారు ప్రపంచంలోనే ఎక్కువ. సేవల రంగాలకు సంబంధించిన విద్యాసాంకేతిక పరిజ్ఞానం నేర్చుకుంటున్న వారు మనదేశంలో 26 మిలియన్లు దాటారు. తద్వారా దేశంలో ఎలక్ట్రానిక్స్ తదితర ఉత్పత్తులను చేయవచ్చును. అలా చేయకుండా మన ప్రభుత్వం ఈ వస్తువులను ఎక్కువగా విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. చైనా ఈ విషయంలో యువతకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి ఇలాంటి వస్తు ఉత్పత్తిని విరివిగా తయారు చేసి ప్రపంచ మార్కెట్లో తనదైన స్థానాన్ని నిలబెట్టుకోగలిగింది. మన మేకిన్ ఇండియా పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మారింది. ప్రభుత్వరంగ సంస్థలు లాభాలు ఆర్జించేవాటిగా చూడడం వలన వాటి నిర్వీర్యం చేస్తున్నారు. వాటి ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు పెట్టుబడులు పెడితే మానవ వనరులను ఉపయోగించుకుంటే నిరుద్యోగ సమస్య నిర్మూలించి వివిధ వస్తువులను ఉత్పత్తి చేయవచ్చును. అప్పుడే యువతకు భవిత ఉంటుంది. వారికి ఆదాయాలు ఉంటాయి. తద్వారా ఆదాయ అసమానతలు తగ్గిపోతాయి. అంతేగాని మనదేశంలో బిలియనీర్ల సంఖ్య ఎక్కువ అయితే అది ఆర్థికాభివృద్ధి కాదు. ప్రజలకు ఆదాయం లభించడం వల్లనే ఆ ఆర్థికాభివృద్ధి జరుగుతుందని గమనించాలి. ●

# హమాస్‌తో ఆఖరి యుద్ధానికి ఇజ్రాయెల్ రెడీ

### రంగంలోకి దిగిన లక్ష మంది సైనికులు.. గాజా కథ ముగిసినట్టేనా?

### దాడుల్లో 1100 మందిపైగా మృతి

### 130మంది ఇజ్రాయెలీలను బంధించిన హమాస్




**టెల్‌అవీవ్, అక్టోబరు 9:** హమాస్ (పాలస్తీనా మిలిటెంట్ గ్రూపు) తాను తీసిన గోతిలో తానే పడబోతోందా? అనవసరంగా ఇజ్రాయెల్‌తో కయ్యానికి కాలు దువ్విందా? తన అధీనంలో ఉన్న గాజాను చేజేతులా ఇజ్రాయెల్‌కు అప్పనంగా అప్పగించబోతోందా? ప్రస్తుత పరిస్థితులను గమనిస్తుంటే.. ఆ ప్రశ్నలన్నింటికీ అవుననే జవాబులు వినిపిస్తున్నాయి. తొలుత హమాస్ మెరుపుదాడి చేసి ఇజ్రాయెల్‌కు పెద్ద కుదుపే ఇచ్చింది కానీ, ఇప్పుడు ఇజ్రాయెల్ వేగంగా పుంజుకుంటోంది. అమెరికా సహకారంతో ఇది గాజాపై విజృంభిస్తోంది. యుద్ధం మొదలైన మూడు రోజుల స్వల్ప వ్యవధిలోనే ఇది హమాస్ ఆక్రమించిన భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకుంది. ఇప్పుడు మొత్తం గాజానే ఆక్రమించేందుకు సన్నద్ధమవుతోంది. ఇందుకోసం ఏకంగా లక్ష మంది సైనికుల్ని రంగంలోకి దింపింది.
అంతేకాదుగాజాపై పూర్తి దిగ్బంధనం విధించబోతున్నట్లు ఇజ్రాయెల్ సోమవారం ప్రకటించింది. ఇంతకుముందే గాజాకు విద్యుత్ సరఫరాను నిలిపివేసిన ఇజ్రాయెల్.. ఇప్పుడు ఆహార, ఇంధన సరఫరాలపై కూడా నిషేధం విధించింది. ఈ విషయంపై ఇజ్రాయెల్ రక్షణమంత్రి యోవ్ గాలంట్ మాట్లాడుతూ గాజా స్ట్రిప్‌ను పూర్తిగా స్వాధీనం చేయాలని నేను ఆదేశాలు జారీ చేశాను. ఇప్పుడు గాజాకు కరెంటు, భోజనం, ఇంధనం సరఫరాలు ఉండవు. అన్ని మూసేయడం జరిగింది. జంతువుల రూపంలో ఉన్న మనషులతో మేము పోరాడుతున్నాం. కాబట్టి.. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది అని చెప్పుకొచ్చారు. ఇజ్రాయెల్ తీసుకున్న ఈ నిర్ణయంతో గాజా ఊహించని సంక్షోభంలో పడిపోతుంది. ఓవైపు యుద్ధం, మరోవైపు సంక్షోభం మధ్య గాజా విలవిల్లాడడం ఖాయం. దీనికి తోడు లక్ష మంది సైనికులను బరిలోకి దించి హమాస్‌తో ఇజ్రాయెల్ ఆఖరి పోరాటానికి సిద్ధం అవుతోంది. అంటే హమాస్ అధీనంలో ఉన్న గాజాను సైతం పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని ఇజ్రాయెల్ భావిస్తోంది. ఇప్పటికే తాము హమాస్ రహస్య స్థావరాలను పూర్తిగా ధ్వంసం చేసామంటూ ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రకటించిన విషయం విదితమే. ఈ క్రమంలోనే హమాస్ గ్రూపు లేకుండా పూర్తిగా సర్వనాశనం చేసి, గాజాను కూడా ఆక్రమించాలని ఇజ్రాయెల్ పన్నాగం పన్నింది. మరి ఈ కుట్రను హమాస్ ఎదుర్కొంటుందా? లేకపోతే ఇజ్రాయెల్ ముందు లొంగిపోతుందా?అనే తెలియాలంటే మాత్రం వేచి చూడాల్సిందే.ప్రస్తుతం జరుగుతున్న యుద్ధంలో భాగంగా రెండు వైపులా భారీగానే ప్రాణనష్టంతోపాటు ఆస్తినష్టం చవి చూడాల్సి వస్తోంది. ఇదిలా ఉంటే ఇజ్రాయెల్ దేశం ఏర్పడినప్పటి నుంచి పాలస్తీనా, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం జరుగుతూ వస్తోంది. చాలా అంశాల్లో ఈ రెండు దేశాల మధ్య సఖ్యత కుదరని పక్షంలో యుద్ధాలకు తలపడుతున్నాయి. అయితే యుద్ధం జరిగిన ప్రతీసారి ఇజ్రాయెల్ పైచేయి సాధిస్తూ వస్తోంది. క్రమంగా భూభాగాలను ఆక్రమిస్తూ తిరుగులేని దేశంగా అవతరిస్తూ వస్తోంది. తాజాగా హమాస్ మెరుపుదాడికి దిగడంతో ఆ ఉగ్రవాద గ్రూపు ఉనికే లేకుండా చేయాలని నిర్ణ యించింది. అదే జరిగితే గాజా కథ కూడా దాదాపు ముగిసి నట్టే అవుతుంది. అంటేఅది కూడా ఇజ్రాయెల్‌లో కలిసిపోయే అవకాశం ఉందని నిపుణుల అభిప్రాయపడుతున్నారు.

**వెలుగులోకి హమాస్ 'సూపర్‌నోవా' నరమేధం:** హమాస్ ముష్కరులు జరిపిన అత్యంత పాశవిక నరమేధం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఓ మ్యూజిక్ ఫెస్టివల్‌పై దాడిచేసి 260 మందికిపైగా ప్రజలను చంపేశారు. చివరికి ఎమర్జెన్సీ ద్వారాల వద్ద కూడా ఉగ్రవాదులు నక్కి ప్రాణాలు రక్షించుకునేందుకు అక్కడికి వచ్చిన వారిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. అప్పటివరకు ఉల్లాసంగా సాగుతున్న ఓ మ్యూజిక్ ఫెస్టివల్‌లో ఆకాశం నుంచి రాకెట్లు దూసుకురావడం మొదలైంది. సంగీతాన్ని ఆస్వాదిస్తున్న అమాయక ప్రజలు ఆ ముప్పును గ్రహించలేకపోయారు. మరోవైపు దజన్లకొద్దీ సాయుధ ముష్కరులు దూసుకొచ్చి కాల్పులు మొదలుపెట్టారు. దీంతో ప్రజలు ప్రాణాలు కాపాడుకోవడానికి పరుగులు తీసారు. కానీ, ఎగ్జిట్ ద్వారం చిన్నది కావడంతో ముష్కరులకు చిక్కి చాలామంది ప్రాణాలు కోల్పోయారు. అత్యవసర ద్వారం వద్ద కూడా ముందుగానే ఉగ్రవాదులు నక్కి మరీ ప్రజలను చంపారు. ఇజ్రాయెల్‌పై హమాస్ ముష్కరులు జరిపిన దాడుల్లో మొత్తం 700 మంది ఇజ్రాయెలీలు చనిపోగా.. ఈ ఒక్క మ్యూజిక్ ఫెస్టివల్ ప్రాంగణంలోనే ఇప్పటి వరకు 260 మృతదేహాలను గుర్తించారు.

**వ్యాన్లలో 50 మంది ఉగ్రవాదులు..!:** ఇజ్రాయెల్‌లో వ్యవసాయం పండుగ, యూదులు ఈజిప్టు నుంచి వలస రావడాన్ని స్మరించుకునే సందర్భాలు కలిసిరావడంతో వరుసగా సెలవులు వచ్చాయి. ఇవి ఏడు రోజులపాటు ఉంటాయి. ఈ సందర్భంగా ఇజ్రాయెల్–గాజా సరిహద్దు సమీపంలో నెగెవ్ ఎడారిలో కిబ్బట్జ్ రీమ్ సమీపంలోని ఓ విశాల ప్రాంగణంలో 'ట్రైబ్ ఆఫ్ నోవా' కంపెనీ 'ది సూపర్ నోవా' పేరిట మ్యూజిక్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేసింది. ఈ పార్టీకి సుమారు 3,000 మంది హాజరైనట్లు కాన్ న్యూస్ వెల్లడించింది. శనివారం ఉదయం పార్టీ జోరుగా సాగుతున్న సమయంలో రాకెట్ల దాడి మొదలైంది. కానీ, మ్యూజిక్ హోరులో వినిపించలేదు. అంతలోనే ఒక్కసారిగా ఎయిర్ డిఫెన్స్ సైరన్లు మోగడం మొదలైంది. ఆ తర్వాత విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కొన్ని నిమిషాల్లో పలు వ్యాన్లలో 50 మంది సాయుధ ముష్కరులు అక్కడికి వచ్చినట్లు ఓ బాధితురాలు ఛానల్ 12కు వెల్లడించారు. ఈ సమయంలో వీక్షకులపై తూటాల వర్షమే కురిసింది. ప్రజలు పారిపోవడానికి వీల్లేకపోవడంతో ఒకచోటకు వచ్చి ఆగిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. వాహనాల్లో ఎక్కి తప్పించుకొనేందుకు యత్నించినా.. అవి ముందుకు కదలిపే పరిస్థితి లేదు. దీంతో వాటిని వదలి పారిపోయారు.

**హమాస్ స్థావరాలపై దాడులు తీవ్రం:** దక్షిణ ప్రాంతంలో హమాస్ మిలిటెంట్లపై ప్రతిదాడులను తీవ్రం చేసినట్లు ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి రిచర్డ్ హెచ్ట్ తెలిపారు. సుమారు ఏడు నుంచి ఎనిమిది చోట్ల మిలిటెంట్లతో ఇజ్రాయెల్ దళాలు పోరాడుతున్నట్లు చెప్పారు. గాజా సరిహద్దు వెంబడి ఊహించిన దాని కంటే ఎక్కువ చోట్ల చొరబాట్లు జరిగాయని, వాటిని తిప్పికొట్టేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉందని తెలిపారు. మరోవైపు హమాస్ మిలిటెంట్లకు వారి మద్దతుదారుల నుంచి ఆయుధాలు లభించకుండా అడ్డుకుంటామని చెప్పారు. భవిష్యత్తులో ఇజ్రాయెల్‌పై దాడులు చేయడానికి హమాస్ వద్ద ఎలాంటి ఆయుధాలు లేకుండా పూర్తిగా నిర్వీర్యం చేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలోనే గాజాలోని వెయ్యికిపైగా హమాస్ స్థావరాలపై ఇజ్రాయెల్ వైమానిక దళం దాడులు చేసిందని తెలిపారు. మరోవైపు బీరీ కిబుల్జ్ ప్రాంతంలో 70మందికిపైగా హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించారని, ఐడీఎఫ్ దళాలు వారితో తీవ్రంగా పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఇజ్రాయెల్–హమాస్ మిలిటెంట్ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గాజా సరిహద్దులోని ఐదు పట్టణాలను ఇజ్రాయెల్ దళాలు ముందస్తుగా ఖాళీచేయించాయి. ఈ పరిస్థితుల్లో ఇరువైపులా సుమారు లక్ష మందికిపైగా నిరాశ్ర యిలైనట్లు ఐక్యరాజ్యస మితి ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటి వరకు ఇరువైపులా జరిగిన దాడుల్లో 1,100మంది మృతి చెందారు. వీరిలో 700 మంది ఇజ్రాయెల్‌కు చెందిన వారు కాగా, పాలస్తీనాకు చెందిన వారు 400మంది ఉన్నారు. సుమారు 130 మంది ఇజ్రాయెల్ వాసులను బందీలుగాచేసుకున్నట్లు హమాస్‌మిలి టెంట్లుప్రకటించారు. వీరిలోఇజ్రాయెల్ సైనికులు కూడా ఉన్నారు.

**వెలుగులోకి హమాస్ దురాగతాలు:** ఇజ్రాయెల్‌పై మెరుపు దాడికి దిగిన హమాస్ ఉగ్రవాదులు అక్కడి పౌరులపై జరిపిన దురాగతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ముష్కరులు ఇళ్లల్లోకి చొరబడి పాయింట్ బ్లాంక్‌లో కాల్పులు జరిపి అమాయక పౌరులను పొట్టనబెట్టుకుంటున్నారని ఐక్యరాజ్యసమితిలో ఇజ్రాయెల్ శాశ్వత ప్రతినిధి గిలాడ్ ఎర్డాన్ ఆవేదక చెందారు.' క్రూరమైన ఈ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ పౌరులను వీధుల్లో పిట్టల్ని కాల్చినట్లు కాల్చి చంపుతున్నారు. పురుగుల్ని నలిపినట్లుగా ఇళ్లల్లోకి చొరబడి ప్రజలను పాయింట్ బ్లాంక్‌లో కాల్చేస్తున్నారు. తల్లిదండ్రుల నుంచి పిల్లలను బలవంతంగా లాక్కొని వారిని బంధిస్తున్నారు. గత రెండు రోజులుగా మా దేశం హమాస్ దాడిలో వందలాది మంది పౌరులను పోగొట్టుకుంది. ఇవన్నీ యుద్ధ నేరాలే' అని గిలాడ్ ఎర్డాన్ ఆందోళన వ్యక్తం చేశారు. ష్లోమి, షాచర్ అనే దంపతుల ఇంట్లోకి హమాస్ ఉగ్రవాదులు చొరబడి వారిని అతి కిరాతకంగా చంపేశారు. వీరి ఫోటోలను ఇజ్రాయెల్ ప్రభుత్వం సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసింది.' ఈ జంటను హమాస్ ఉగ్రవాదులు బలి తీసుకున్నారు. వీరి పిల్లలు ఇప్పుడు అనాథలయ్యారు. ఇలాంటి చిత్రాలను షేర్ చేయడం చాలా బాధాకరం. కానీ మాకు మరో అవకాశం లేదు. బాధితులు, వారి కుటుంబాల కోసం తప్పట్లేదు' అని రాసుకొచ్చింది. ఇదిలా ఉండగా, హమాస్ మిలిటెంట్లపై ఇజ్రాయెల్ ప్రతిదాడులను తీవ్రతరం చేసింది. గాజాలోని హమాస్ స్థావరాలపై బాంబుల వర్షం కురిపిస్తోంది. అటుఇజ్రాయెల్ లోనూ హమాస్ దాడులు కొన సాగుతున్నాయి. దీంతో ఇరువైపులా ప్రాణ నష్టం అంతకంతకూ పెరుగుతోంది.






## బుద్ధి మార్చుకోని ట్రూడో..యుఎఇతో 'భారత్' గురించి చర్చ!



**టొరంటో, అక్టోబరు 9:** ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ ఢిల్లీతో కయ్యానికి కాలుదువ్విన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. ' చట్టాలను సమర్థించడం, గౌరవించడంపై ఆయన సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్ట్ ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచేలా ఉంది. అంతేకాకుండా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్‌తో ' భారత్–కెనడా దౌత్య వివాదం' గురించి చర్చించారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించడం విశేషం. ' యుఎఇ అధ్యక్షుడు మొహమ్మద్ బిన్ జాయెద్‌తో ఫోన్లో మాట్లాడాను. ఇజ్రాయెల్‌లో ప్రస్తుత పరిస్థితి గురించి మేం పరస్పరం ఆందోళన వ్యక్తం చేశాం. పౌరుల ప్రాణాలను రక్షించాల్సిన ఇజ్రాయెల్‌లో ప్రస్తుత పరిస్థితి గురించి మేం పరస్పరం ఆందోళన వ్యక్తం చేశాం. పౌరుల ప్రాణాలను రక్షించాల్సిన ఆవశ్యకత గురించి చర్చించాం. ఇక భారత్ అంశం, చట్టాలను సమర్థించడం, పరస్పరం గౌరవించుకోవడం వంటి అంశాల ప్రాముఖ్యతను గురించి కూడా మేం చర్చించుకున్నాం' అని ట్రూడో రాసుకొచ్చారు. నిజ్జర్ హత్యపై ట్రూడో చేసిన వ్యాఖ్యలతో భారత్–కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, ఈ ట్వీట్ ఇరు దేశాల మధ్య వివాదాన్ని మరింత పెంచేలా ఉంది. నిజ్జర్‌ను తమ దేశ పౌరుడని పేర్కొన్న ట్రూడో, కెనడా భూభాగంలో జరిగిన ఈ హత్యలో విదేశీ ప్రభుత్వాల ప్రమేయం తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని వ్యాఖ్యానించారు. ఇప్పుడు చట్టాల గురించి భారత్‌నుద్దేశించి పరోక్ష వ్యాఖ్యలతో మరోసారి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడు తున్నారు. కాగా ఇటీవల యుకే ప్రధాని రిషి సునాక్ తోనూ ట్రూడో ఈ వివాదం గురించి చర్చించారు. ' భారత్‌లోని కెనడాదౌత్యవేత్తల తాజా పరిస్థితులను రిషి సునాక్‌కు జస్టిస్ ట్రూడో వివరించారు. ఈ క్రమంలోనే దౌత్య సంబంధాల విషయంలో వియన్నా కన్వెన్షన్ సూత్రాలు సహా సార్వభౌమాధికారం, చట్టపాలనను అన్ని దేశాలు గౌరవించాలనే వైఖరికి బ్రిటన్ కట్టుబడి ఉన్నట్లు సునాక్ పునరుద్ఘాటించారు. ఇరుదేశాల మధ్య పరిస్థితులు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు' అని డౌనింగ్ స్ట్రీట్ గత వారం తెలిపిన విషయం విదితమే.

## మయూర్ గ్రూప్‌పై ఐటి శాఖ దాడులు



**భువనేశ్వర్, అక్టోబరు 9:** యుపిలోని కాన్పూర్‌లో మయూర్ గ్రూప్‌పై ఆదాయపు పన్ను శాఖ ఆకస్మిక దాడులు జరిపింది. వరుసగా నాలుగో రోజు కూడా తనిఖీలు చేపట్టారు. ఈ దాడిలో దాదాపు 26 కిలోల బంగారం, రూ.4 కోట్లకుపైగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రూ.41 కోట్ల పన్ను ఎగవేతకు ప్రయత్నించి మయూర్ గ్రూప్ యజమాని అడ్డంగా బుక్కయ్యాడు. మయూర్ గ్రూపులో జరిగిన సోదాల్లో ఆదాయపన్ను శాఖ అధికారులు కూడా ఉలిక్కిపడ్డారు. పన్ను ఎగవేతలో అంత పెద్ద మొత్తంలో నగదు, బంగారం దొరుకుతుందని వారు కూడా ఊహించలేదు. ఇప్పటికే 35 చోట్ల 150 మందికిపైగా అధికారులు దాడులు చేస్తున్నారు. 2019లో కూడా సాప్టాను ఉల్లంఘించిన కేసుల్లో కంపెనీ డైరెక్టర్లను అరెస్టు చేశారు. ఇప్పుడు మరోసారి రూ.41 కోట్ల పన్ను ఎగవేత కేసేఉ బయట పడింది. ఈ నగదు9ను అతడు ఓ సీక్రెట్ రూమ్ లో దాచినట్లు ఆదాయపు పన్ను శాఖ అధికారులు గుర్తించారు. అధికారులు గది కీని వెదికేందుకు నానాతంటాలు పడ్డారు. తాళం కీ కూడా మరో సీక్రెట్ ప్లేస్‌లో దాచినట్లు గుర్తించారు. అతను తాళం చెవిని ఓ కుండలో దాచాడు. ఐటి బృందం గది గోడలోని అద్దం డిజైన్‌లోని తాళాన్ని చొప్పించగా రహస్య గది తెరచుకుంది. కళ్లు చెదిరే సంపద చూసి ఐటి అధికారులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. దాదాపు 26 కిలోల బంగారం, 4.5 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు రూ.41 కోట్ల ఎస్ఎఫ్‌టిఏ( సౌత్ ఏసియన్ ఫ్రీ ట్రేడ్ ఏరియా) ఫీజు ఎగవేతకూడా ఈ కేసులో వెలుగు చూసింది. ఈ మొత్తం ఆపరేషన్‌లో అనేక అక్రమాలు, పన్ను ఎగవేతలు బయటపడ్డాయి. 50 మంది అధికారులు 35కిపైగా వేరువేరు చోట్ల ఏకకాలంలో ఈ దాడులు చేశారు. ఇందులో రూ.8 కోట్ల విలువైన 26.307 కిలోల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. రూ.4.53 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. సదరు కంపెనీ అక్రమ సంపాదనను దాచడానికి చాలా హైటెక్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించిందని తెలుసుకున్న అధికారులు ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్‌లను కూడా సీజ్ చేశారు. రూ.41కోట్ల పన్ను ఎగవేసినట్లు గుర్తించిన ఐటి అధికారులు గంటల తరబడి గ్రూప్ యజమానిని విచారించారు. ఈ క్రమంలో ఎంఎస్ కెపిఐఎల్ ద్వారా రూ.18 కోట్ల నకిలీ కొనుగోళ్లు వెలుగులోకి వచ్చాయి. పన్ను ఎగవేసేందుకు బోగస్ కొనుగోళ్లు జరిపారని, కోట్ల విలువైన కొనుగోళ్లు చూపిన సదరు కంపెనీ అందుకు సంబంధించిన పత్రాలను సమర్పించడంలో విఫలం అయింది. ప్రస్తుతం ఈ కంపెనీ వ్యవహారంపై ఐటి దాడులు కొనసాగుతున్నాయి.

## 4 నెలలు గడుస్తోన్నా.. ఇంకా మార్చురీలోనే 28 గుర్తుతెలియని మృతదేహాలు!



**భువనేశ్వర్, అక్టోబరు 9:** ఒడిశా మూడు రైళ్ల దుర్ఘటన ఇంకా కళ్లముందే కదలాడుతూనే ఉంది. దేశ రైల్వే చరిత్రలో అత్యంత ఘోర ప్రమాదంగా ఇండియన్ రైల్వే ఒడిశాలోని బహనాగ మూడు రైళ్ల యాక్సిడెంట్‌ను పేర్కొంది. ఈ యేడాది జూన్ 2వ తేదీన ఒడిశాలోకి బాలాసోర్ జిల్లాలోని బహనాగ బజార్ రైల్వేస్టేషన్ సమీపంలో మూడు రైళ్లు ఢీకొన్న విషయం విదితమే. ఈ ఘటనలో 297 మంది మరణించగా, 1100 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన జరిగి 4 నెలలు గడుస్తున్నా, ఇంకి 28 మృతదేహాలను గుర్తించలేదు. ప్రమాదం తర్వాత మృతదేహాలను భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌కు తరలించారు. వాటిల్లో 28 మృతదేహాలు ఇప్పటికీ మార్చురీలోనే ఉన్నాయి. ఈ మృతదేహాలను తొలగించే బాధ్యతలను రైల్వే విభాగం భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగించింది. వీరిని శాస్త్రీయంగా ఖననం చేసేందుకు పౌర సంస్థ ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని జారీచేసింది. ఆ మృతదేహాలకు సంబంధించిన వారు ఎవ్వరూ రాకపోవడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో అధికారులే ఆ 28 డెడ్‌బాడీస్‌కు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఎస్ఒపి జారీచేశారు. సిబిఐ అధికారుల సమక్షంలో మృతదేహాలను కార్పొరేషన్‌కు అప్పగిస్తామని, మంగళవారం అంత్యక్రియలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని బీఎమ్సీ మేయర్ సులోచన దాస్ మీడియాకు తెలిపారు. రైలు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్న సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ మృతదేహాలకు శాస్త్రీయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించాలని కోరుతూ ఖుర్దా జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసింది. దీంతో బీఎమ్సీ ఈ మేరకు మృతదేహాల ఖననం ప్రక్రియను ప్రారంభించిందని అధికార వర్గాలు తెలిపాయి.

## బిజెపి తొలి జాబితాలో ఏడుగురు ఎంపిలకు చోటు

**న్యూఢిల్లీ, అక్టోబరు9:** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ పార్టీలు ప్రచార వ్యూహాలకు పదునుపెట్టడం, అభ్యర్థుల ఎంపిక కసరత్తును వేగవంతం చేస్తున్నాయి. ఇక రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి సోమవారం అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. 41మంది అభ్యర్థులతో కూడిన ఈ జాబితాలో ఏడుగురు ఎంపిలకు చోటు కల్పించారు. అయితే ఈ జాబితాలో మాజీ సిఎం వసుంధర రాజే అనుయాయుల పేర్లు కనిపించలేదు. ఇక జాబితాలో ఎంపిలు రాజవర్ధన్ రాథోడ్, దియాకుమార్, బాబా బాలకాంత్, నరేంద్రకుమార్, భగీరథ చౌధరి, కిరోడిలాల్ మీనా, దేవిజ్ పటేల్‌ల పేర్లున్నాయి. విజయరాజె సింధియా అనుయాయులుగా పేరొందిన ఎమ్మెల్యే నర్పత్‌సింగ్ రాజ్వీ, రాజ్‌పాల్‌సింగ్ షెకావత్‌లకు తొలి జాబితాలో స్థానం లభించలేదు. రాజస్థాన్‌లోనవంబర్ 23న పోలింగ్ జరగనుండగా డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

## దేశంలో కులగణనకు సిడబ్ల్యుసి ఏకగ్రీవ మద్దతు

### కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ




**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** మరికొన్ని రోజుల్లో జరగనున్న 5 రాష్ట్రాల ఎన్నికలతోపాటు వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు ఉన్న వేళ కులగణన అంశం ప్రస్తుతం కీలకంగా మారింది. ఇటీవల బీహార్‌లో అధికారంలో ఉన్న నితీశ్‌కుమార్ ప్రభుత్వం ఆ రాష్ట్రంలో కులగణన చేపట్టి నివేదికను విడుదల చేసింది. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పలు రాష్ట్రాలు కులగణన చేపట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ఒడిశాలో అధికారంలో ఉన్న నవీన్ పట్నాయక్ ప్రభుత్వం ఇప్పటికే ఒబిసి గణన చేపట్టగా, త్వరలోనే విడుదల చేస్తామని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ కూడా కులగణన అంశాన్ని ప్రధాన అస్త్రంగా చేసుకుని బిజెపిని ఇరుకున పడేయాలని చూస్తోంది. అయితే కులగణన నిర్వహించేందుకు బిజెపి వ్యతిరేకం కావడంతో అదే తమ ఎన్నికల్లో ప్రధాన ఆయుధంగా మార్చుకోవాలని హస్తం పార్టీ యోచిస్తోంది. దేశంలో కులగణనకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. సిడబ్ల్యుసి తీసుకున్న ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అధికారికంగా ప్రకటించారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడమనేది ప్రగతిశీలక, శక్తివంతమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. ఇది కీలకమైన ముందడుగుగా చత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్ ముఖ్యమంత్రులు అధ్యక్షతన ఎఐసిసి కార్యాలయంలో సోమవారం జరిగిన సిడబ్ల్యుసి సమావేశానంతరం రాహుల్‌గాంధీ మీడియాతో మాట్లాడుతూ, నాలుగు రాష్ట్రాల్లోని తమ ముఖ్య మంత్రులు కులగణనను కీలకంగా తీసుకుని దీనిపై తగు చర్యలు తీసుకుంటారని చెప్పారు. దేశవ్యాప్తంగా కులాల వారీ సర్వేను మోడీ నిర్వహించకపోవడాన్ని రాహుల్ తప్పుపట్టారు. తప్పుదారి పట్టించే వ్యూహాలతో కులాల సర్వే నిర్వహణకు మోడీ గండికొడుతున్నారని అన్నారు. కులగణనకు ఆయన సిద్ధంగా లేరు. మాకున్న నలుగురు ముఖ్యమంత్రులలో ముగ్గురు ఒబిసిలు ఉన్నారు. 10 మంది బిజెపి ఎంపిల్లో ఒక్కరే ఒబిసి క్యాట గిరికి చెందినవారున్నారు. ఒబిసిల నుంచి బిజెపి సిఎంలు ఎందురు ఉన్నారు. ఒబిసిలకు మోడీ చేసిందేమీ లేదు. ప్రధానమైన సమస్యల నుంచి వారి దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు అని రాహుల్ అన్నారు. సిడబ్ల్యుసి సమావేశంలో ఖర్గేతోపాటు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ వాద్రా, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సిఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## టోల్‌ట్యాక్స్ వసూళ్లు నిలిపివేయకపోతే టోల్ బూత్‌లు తగలబెడతాం : రాజ్‌ఠాక్రే



**ముంబయి, అక్టోబర్ 9:** మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్‌ఠాక్రే మహారాష్ట్ర ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో టోల్‌ట్యాక్స్ వసూళ్లను నిలిపివేయాలని సోమవారం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పార్టీ కార్యకర్తలు టోల్ బూత్‌లను తగలబెడతారని హెచ్చరించారు. అలాగే చిన్న వాహనదారుల నుంచి టోల్ కలెక్షన్లు అడ్డుకుంటారని చెప్పారు. కాగా, మీడియాతో మాట్లాడిన రాజ్‌ఠాక్రే, టోల్‌ట్యాక్స్ వసూళ్లు పెద్ద స్కామ్ అని ఆరోపించారు. ప్రతియేటా అవే కంపెనీలకు టోల్ వసూళ్ల కాంట్రాక్ట్‌లు ఎలా దక్కుతున్నాయని ప్రశ్నించారు. ఇప్పటికే రోడ్ ట్యాక్స్ చెల్లిస్తుండగా టోల్‌ట్యాక్స్ ఎందుకు చెల్లించాలి అని నిలదీశారు. ఈ డబ్బంతా ఎక్కడకు వెళుతోందని ప్రశ్నించారు. అయినప్పటికీ రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని విమర్శించారు. చిన్న వాహనాలకు టోల్ ట్యాక్స్ ఎత్తివేస్తామంటూ అధికారంలో ఉన్న నాయకులు గతంలో ఇచ్చిన హామీల వీడియో క్లిప్‌లను ప్లే చేయాలంటూ తనదైన శైలిలో అనుచరులతో అన్నారు. మరోవైపు సిఎం ఏక్‌నాథ్ షిండేతో దీని గురించి తాను మాట్లాడతానని రాజ్‌ఠాక్రే తెలిపారు. ఆయన స్పందన చూసిన తర్వాత తమ పార్టీ కార్యకర్తలు రంగంలోకి దిగుతారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని టోల్ బూత్‌ల వద్దకు వారు వెళ్తారని, చిన్న వాహనదారుల నుంచి టోల్ ట్యాక్స్ వసూలు చేయడాన్ని అడ్డుకుంటారని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం తమ కార్యకర్తలపై చర్యలు తీసుకుంటే అప్పుడు టోల్‌బూత్‌లను తగలబెడతామని ఆయన హెచ్చరించారు.

## బిజెపి ఫేర్‌వెల్‌కు మోగిన నగారా: మల్లిఖార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** భారతీయ జనతాపార్టీ, ఆ పార్టీ భాగస్వాములకు ఉద్వాసన పలికేందుకు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నగారా మోగిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఎన్నికల కమిషన్ సోమవారం ప్రకటించగానే ఖర్గే సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో స్పందించారు. అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రకటనతో బిజెపి, దాని భాగస్వామ్య పార్టీల ఫేర్‌వెల్‌కు నగారా మోగింది. చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, మిజోరాం ఓటర్ల ముందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి శక్తిసామర్థ్యాలతో వెళుతుంది. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి అనేవి కాంగ్రెస్ పార్టీ ఇచ్చే గ్యారంటీలు అని ఆ ట్వీట్‌లో ఖర్గే తెలిపారు. 2024 ఎన్నికల్లో దేశంలో భారీ మార్పునకు ప్రజలు స్వీకారం చుట్టబోతున్నారని, అయిదు రాష్ట్రాల్లోనూ బిజెపిని అధికారం నుంచి తొలగించనున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత సూర్జేవాలా మీడియాతో మాట్లాడుతూ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని 8.5 కోట్ల మంది ప్రజలు బిజెపిని ఇంటికి సాగనం పేందుకు సిద్ధంగా ఉన్నారని, శివరాజ్‌సింగ్ చౌహాన్ అలిసిపోయారని, రిటైర్డ్ కానున్నారని జోస్యం చెప్పారు. మధ్యప్రదేశ్‌లో 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 114 సీట్లు గెలుచుకుని కమల్‌నాథ్ ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చింది. అయితే జ్యోతిరాదిత్యసింధియా, ఆయన విధేయులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో ఆ పార్టీ ప్రభుత్వం మైనారిటీలో పడింది. సింధియా, ఆయన విధేయులు బిజెపిలో చేరడంతో 2020లో అసెంబ్లీలో బలపరీక్షకు ముందే కమల్‌నాథ్ రాజీనామా చేశారు. దీంతో శివరాజ్‌సింగ్ చౌహాన్ సారథ్యంలో బిజెపి తిరిగి అధికారంలోకి వచ్చింది. 230 స్థానాల మధ్యప్రదేశ్ అసెంబ్లీకి నవంబర్ 17న ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. చత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ తిరిగి 2018 తరహాలో విజయం సాధించాలనే పట్టుదలతోఉంది. కాగా ఈశాన్య రాష్ట్రమైన మిజోరంలో నవంబర్ 7న, తెలంగాణలో నవంబర్ 30న ఎన్నికలు జరగనున్నాయి.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త



# మురుగునీరు రోడ్డుపైకి వదిలేస్తున్నారు
## జిల్లా స్పందనలో నరసాపురం సమస్య



భీమవరం:ప్రభాతవార్త : స్పందన అర్జీ దారులకు శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికార్లకు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుండి వచ్చిన అర్జీదారులను జిల్లా కలెక్టరు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్పందన దరఖాస్తులు మళ్లీ రీఓపెన్ అవ్వని విధంగా పరిష్కారం చూపాలన్నారు. మండల స్థాయిలో స్పందన కార్యక్రమం అత్యంత భాధ్యతతో నిర్వహించినట్లయితే జిల్లా స్పందన కార్యక్రమంకు ఎక్కువ ప్రజలు వచ్చే అవకాశం ఉండదని, మండల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సుదూర ప్రాంతాల నుండి మన మీద నమ్మ కంతో వారి సమస్యల పరిష్కారానికి వస్తారని, దీనిని దృష్టిలో ఉంచుకుని అధికారులు శాంతియుత వాతావరణంలో త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. ఈ రోజు స్పందన ద్వారా 346 అర్జీలు అందాయి. వాటిలో కొన్ని దరఖాస్తులు ఇలా ఉన్నాయి. నరసాపురం మండలం రుస్తుంభాద అంబేద్కర్ నగరు నివాసి వట్టిప్రోలు సతీష్ మురుగునీరు, చెత్తాచెదారం రోడ్డుపైకి వదులుతున్నారు. తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారు. విచారణ చేసి పరిష్కారం చూపగలరు. వీరవాసరం మండలం నవుడూరు గ్రామ నివాసి అంచూరి దుర్గమణి పద్మిని, అంచూరి అశ్విని. మా అమ్మమ్మ ఇచ్చిన స్థలంలో మేము ఇల్లు కట్టుకొనుటకు చాలా ఇబ్బందులు గురిచేస్తున్నారు. పరిష్కారం చూపి ఇల్లు కట్టుకునే భాగ్యం కల్పించండి. భీమవరం మండలం గొల్లవానితిప్ప గ్రామనివాసి గరికపూడి రమణమ్మ. ఇంటి స్థలం కోసం అనేక సార్లు దరఖాస్తు పెట్టాను. రెండు సంవత్సరాల పూర్తయింది నాకు ఇంటి స్థలం మంజూరు కాలేదు. ఇప్పించగలరు. ఇరగవరం మండలం రాపాక గ్రామ నివాసి.పంపన లక్ష్మణరావు నా పొలాన్ని ఆక్రమించుకున్నారు. నేను దివ్యాంగుడను నా పొలం నాకు ఇప్పించవలసిందిగా కోరి యున్నారు. యలమంచిలి మండలం కనకాయలంక గ్రామ నివాసి కారిపల్లి లక్ష్మి అనురాధ. ప్రాథమిక పాఠశాల వంటశాల అయాగా ఇస్తానని చెప్పారు. చివరి నిమిషంలో వేరే ఆవిడకి ఇచ్చారు. నా భర్త దివ్యాంగుడు, నేను నిరుపేద కుటుంబం నాకు అవకాశం కల్పించండి. జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి శ్రీమతి కె.కృష్ణవేణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, డియల్డివో కెసిహెచ్ అప్పారావు, డియస్పి బి. శ్రీనాథ్ లు, ఆర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ మెంబరు మేళం దుర్గా ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.





పాలకొల్లులో టిడిపి నిర్వహిస్తున్న నిరాహార దీక్షలు 27వ రోజుకు చేరాయి ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడారు మహిళా కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ప్రభాతవార్త ....పాలకొల్లు

# ప్రతి గింజను కొనుగోలు చెయ్యాలి – జేసీ సుందర్ రెడ్డి




భీమవరం:ప్రభాతవార్త : రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక యస్ఆర్ కెఆర్ ఇంజనీరింగు కాలేజీ సమావేశ మందిరంలో ధాన్యం సేకరణపై అవగహన మరియు శిక్షణా సదస్సు కార్యక్రమాన్ని సంభందిత అధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, టెక్నికల్ అసిస్టెంట్లులతో నిర్వహించడం జరిగింది. శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ళలో మన జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచేందుకు కార్యచరణ రూపొందించు కోవాలన్నారు. రైతు పండించిన ధాన్యం అంతా కొనుగోలు కేంద్రాలకు వచ్చేలా స్నేహపూరిత వాతావర ణంలో అధికారులు, సిబ్బంది పనిచేయాలన్నారు. జిల్లాలో 314 రైతు బరోసా కేంద్రాల పరిధిలో 1 లక్ష 95 వేల 873 ఎకరాలు వరి సాగు జరిగిందన్నారు. 4 లక్షల 65 వేల 393 మెట్రిక్ ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది అన్నారు. ఈ నెల 15వ తేదీన తాడేపల్లిగూడెం రైతు బరోసా కేంద్రాలలో ధాన్యం కొనుగోలును లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ సారి ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇంబ్బందులు తలెత్తకుండా పక్కాగా ముందస్తు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని అమలు చేయాలన్నారు. హమాలి, వాహనాలు, గోనే సంచులు ఖర్చులను ఆ రైతు పెట్టుకుంటే తిరిగి ఆ నగదును రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతు కల్లం నుండి ధాన్యం సేకరిస్తున్నాము కనుక ధాన్యం కొనుగోలు నూటికి నూరు శాతం సులువు అవుతుందన్నారు. రైతులకు అవగాహన సదస్సుల ద్వారా పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉండే సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పూర్తి స్థాయిలో టెక్నికల్ పరికరాలు, తగినన్ని గోనె సంచులు నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం ఆర్డీవో కె.చెన్నయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాదు, డియస్ వో యన్.సరోజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిసివో యం.రవి కుమార్, ఏయస్ వో యం.రవి శంకర్, తహాశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, డేటా ఎంట్రీ అపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, రైతు బరోసా కేంద్రాలు సిబ్బంది, హెల్పర్లు

# పంగిడిగూడెం గ్రామం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని పంగిడిగూడెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత బొండాడ వెంకన్నబాబు హాజరయ్యారు. వైద్య శిబిరాల్లో మెడికల్ సిబ్బంది అందరికీ ఉచిత వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి చికిత్స అందించడతో పాటు ఉచితంగా మందులు ఇచ్చారు. మెరుగైన వైద్యం అవసరమని భావిస్తే పెద్ద ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారు. మెడికల్ సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించిన ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, వెంకన్నబాబు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిగురుపల్లి సామ్యూల్, స్థానిక సర్పంచ్ ప్రత్తిపాటి యాహెూను, గుమ్మడి శ్రీను, బోరుగడ్డ రాజు, బోళ్ల శ్రీను, మండల సచివాలయాల కన్వీనర్ చిన్ని , డీజే, ఎండిఓ తిరుపతి రావు, మెడికల్ సిబ్బంది వాలంటీర్లు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముద్దాయి అరెస్టు : కేజీ గంజాయి స్వాధీనం



ప్రభాతవార్త–ఏలూరు : నగరంలోని వివిధ ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న ఒక వ్యక్తిని ఏలూరు త్రీ టౌన్ పోలీసులు అరెస్టు చేసినట్లు కోమాకుల శివాజీ చెప్పారు. ఏలూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న ముద్దాయి వల్లాల మోసారావు ఏ మోజేష్ గంజాయి తరలిస్తున్నాడనే సమాచారం మేరకు సీఐ శివాజీ తన సిబ్బందితో దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఏలూరు అర్బన్ తహసిల్దార్ సోమశేఖర్ సమక్షంలో అతని వద్ద నుండి 1 కేజీ 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని ముద్దాయి మోజేష్ ని అరెస్ట్ చేశారు. గుంటూరు జిల్లా నిదానంపాడు గ్రామానికి చెందిన వాడైన మోజేష్ గత కొంతకాలంగా ఏలూరులో కుటుంబంతో నివసిస్తున్నాడు. మోజేష్ ఈ ఏడాది మార్చి, ఆగస్టు నెలలో గంజాయి వ్యాపారం చేసినట్లు కేసులు నమోదు కావడంతో అప్పటినుండి అతని గురించి తీవ్రమైన గాలింపు చర్యలు చేపట్టి త్రీ టౌన్ పిఎస్ పరిధిలో ఉన్నాడనే సమాచారం మేరకు 8వ తేదీన అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా ముద్దాయికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు సీఐ కోమాకుల శివాజీ చెప్పారు.



# నిత్య అన్నదానం ట్రస్ట్ కు లక్ష విరాళం



ద్వారకాతిరుమల ప్రభాతవార్త : చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదానం ట్రస్ట్ కు మీర్జాపురం గ్రామానికి చెందిన ఎం సత్యసాయి శోభన్ బాబు దంపతులు మరీదు గణేష్ పేరున గ్ 1 లక్ష 116 రూపాయలు విరాళాన్ని ఆలయ ఆఫీసు వద్ద సమర్పించారు. దాతకి ఆలయ సూపర్డెంట్ మందాల శ్రీను అన్నదాన బాండ్ పత్రాము స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.

# వైసిపి ని ఓడించడమే ఏకైక లక్ష్యం

## - జనసేన - టిడిపి సమన్వయ కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించిన పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు: బొమ్మిడి నాయకర్



ప్రభాత వార్త నరసాపురం: సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ని ఓడించి రాష్ట్ర ప్రజలను, ప్రయోజనాలను కాపాడాలనే లక్ష్యంగా జనసేన – టిడిపి పార్టీలు పొత్తులో వెళ్తున్న నేపథ్యంలో జనసేన – టిడిపి సమన్వయ కమిటీలో సభ్యులుగా అవకాశం పొందిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి మరియు జనసేన రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ చైర్మన్ బొమ్మిడి నాయకర్ నిర్వహించిన విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ – 'ముందుగా జనసేన – టిడిపి సమన్వయ కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించినందుకు కృత్తతలు అని, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా, ప్రజల శ్రేయస్సు కోరి, రాష్ట్ర భవిష్యత్తు కోసమే టిడిపి తో పొత్తులు పెట్టుకోవటం జరిగిందని అన్నారు ఇందులో జనసేన స్వార్థప్రయోజనాలు ఏమి లేవు అని, వ్యతిరేక ఓటును చీలనివ్వకూడదన్న ఆకాంక్షలకు అనుగుణంగా, టిడిపి జనసేన పార్టీల నాయకులు ఒక సోదరభావంతో పనిచేసి వైసిపిని ఓడిస్తామని, ఎన్నికలు ఎప్పుడూ వచ్చినా నరసాపురం నియోజకవర్గంలో జనసేన – టిడిపి అభ్యర్థిని గెలిపించుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ అరాచకాలను తిప్పికొట్టే క్రమంలో టిడిపి కి అండగా జనసేన ఉంటుందని, పొత్తుల్లో భాగంగా టిడిపి కి సీటు కేటాయించినా వారి గెలుపుకు పనిచేస్తామని స్పష్టం చేశారు .ఒక్క ఛాన్స్ అంటూ ఊరూరా తిరిగి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ పాలనలో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురౌతున్నారని, వైఎస్సాఆర్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని, వ్యాపారాలు దెబ్బతిని, ఉద్యోగాలు లేక భవిష్యత్తుకు భరోసా కోల్పోయి ప్రజలు బాధపడుతున్నారని, దీనికి తోడు దేశంలోనే రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను నిలిపిన ఘనత జగన్ కు దక్కుతుందన ఎద్దేవా చేశారు . అధికారం కోసం, పదవుల కోసం నైజం జగన్ ది అని, కేవలం జగన్ మాత్రమే ఉండాలని, వైసిపి అధికారంలో రావాలనే ఉద్దేశ్యంతో ఓట్ల తొలగింపు చేసి లబ్ది పొందాలని జగన్ చూస్తున్న అందుకు వాలంటీర్ వ్యవస్థను కూడా ఎన్నికలలో అక్రమాలకు పాల్పడేలా ఉసిగొల్పుతున్న వ్యక్తి జగన్ అని, పవన్ కళ్యాణ్ నా పై నమ్మకంతో వప్పజెప్పిన బాధ్యతను టిడిపి నాయకులను జనసేన పెద్దలను కలుపుకుంటూ రెండు పార్టీలను ముందుకు తీసుకెళ్లేలా ప్రణాళికలు చేయటం జరుగుతుందని వివరించారు. పొత్తుల్లో భాగంగా టిడిపికి సీటు కేటాయించినా వారి గెలుపుకు పనిచేస్తామని తెలియజేయటం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, గుబ్బల మార్రజు,గంట కృష్ణ,నిప్పులేటి తారక రామారావు, తోట అరుణ, బొమ్మిడి కృష్ణమూర్తి, బల్ల హనుమంత్,కొల్లు జయరాజు, రావూరి సురేష్, పోలిశెట్టి సాంబ, పోలిశెట్టి గణేశ్వరరావు, ఇంటి మురళి,గ్రంధి నాని, మాట్ల సూర్య,గన్నాబత్తుల దుర్గాప్రసాద్ నియోజకవర్గ నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ తప్పనిసరిగా
## ఈ కేవైసీ చేయించుకోవాలి- సబ్ కలెక్టర్



ఆగిరిపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త :మండల పరిధిలోని వడ్లమాను గ్రామంలో పంట నమోదు ప్రక్రియను నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సోమవారం పరిశీలించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ఉద్యాన సహాయకులు పంట నమోదు ఎలా చేస్తున్నారు అనేది పరిశీలించి తగు సూచనలు చేశారు. అంట నమోదు ఈ కేవైసీ ప్రక్రియ పదో తేదీతో పూర్తి అవుతున్నందున రైతులందరూ తమ తమ రైతు భరోసా కేంద్రాల్లో ఈ కేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు. ధాన్యం విక్రయాల్లో ఎటువంటి ఇబ్బందులు ఎదురవకుండా రైతులందరూ ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉదయ భాస్కర్ రావు మండల వ్యవసాయ అధికారి పలగాని చెన్నారావు వీఆర్వోలు వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జేసీ సుందర్ రెడ్డి

భీమవరం:ప్రభాతవార్త : రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక యస్ఆర్ కెఆర్ ఇంజనీరింగు కాలేజీ సమావేశ మందిరంలో ధాన్యం సేకరణపై అవగహన మరియు శిక్షణా సదస్సు కార్యక్రమాన్ని సంభందిత అధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, టెక్నికల్ అసిస్టెంట్లులతో నిర్వహించడం జరిగింది. శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ళలో మన జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచేందుకు కార్యచరణ రూపొందించు కోవాలన్నారు. రైతు పండించిన ధాన్యం అంతా కొనుగోలు కేంద్రాలకు వచ్చేలా స్నేహపూరిత వాతావర ణంలో అధికారులు, సిబ్బంది పనిచేయాలన్నారు. జిల్లాలో 314 రైతు బరోసా కేంద్రాల పరిధిలో 1 లక్ష 95 వేల 873 ఎకరాలు వరి సాగు జరిగిందన్నారు. 4 లక్షల 65 వేల 393 మెట్రిక్ ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది అన్నారు. ఈ నెల 15వ తేదీన తాడేపల్లిగూడెం రైతు బరోసా కేంద్రాలలో ధాన్యం కొనుగోలును లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ సారి ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇంబ్బందులు తలెత్తకుండా పక్కాగా ముందస్తు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని అమలు చేయాలన్నారు. హమాలి, వాహనాలు, గోనే సంచులు ఖర్చులను ఆ రైతు పెట్టుకుంటే తిరిగి ఆ నగదును రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతు కల్లం నుండి ధాన్యం సేకరిస్తున్నాము కనుక ధాన్యం కొనుగోలు నూటికి నూరు శాతం సులువు అవుతుందన్నారు. రైతులకు అవగాహన సదస్సుల ద్వారా పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉండే సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పూర్తి స్థాయిలో టెక్నికల్ పరికరాలు, తగినన్ని గోనె సంచులు నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం ఆర్డీవో కె.చెన్నయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాదు, డియస్ వో యన్.సరోజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిసివో యం.రవి కుమార్, ఏయస్ వో యం.రవి శంకర్, తహాశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, డేటా ఎంట్రీ అపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, రైతు బరోసా కేంద్రాలు సిబ్బంది, హెల్పర్లు

# చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుంది



కైకలూరు అక్టోబర్ 9 (ప్రభాతవార్త) తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని వైసిపి ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్ట్ చేసి కక్షపూరితంగా వ్యవహరిస్తుందని కైకలూరు టిడిపి నేతలు తెలిపారు. సోమవారం రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం కైకలూరు పట్టణంలోని క్లస్టర్ ఇంచార్జ్ పోలవరపు లక్ష్మీరాణి, బూత్ ఇంచార్జ్(127) సాబేరా బేగం ఆధ్వర్యంలో కొత్తపేటలో బాబుతో నేను అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే స్కిల్ డెవలప్మెంట్ కేసు మీద చంద్రబాబు నాయుడుని 29 రోజులుగా రిమాండ్ లో ఉ ంచినప్పటికీ సరైన ఆధారాలు కోర్టుకి సమర్పించలేదని, కేసు ప్రారంభంలో 300 కోట్లు అవినీతి జరిగిందని వైసీపీ నాయకులు ప్రభుత్వ పెద్దలు చెప్పారని ఇప్పుడు 27 కోట్లు అది కూడా తెలుగుదేశం పార్టీకి వచ్చిన పార్టీ విరాళాలను చూపించి అవినీతి జరిగిందని చెప్పడం దారుణమని,రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడం సర్వసాధారణమని అటువంటిది పార్టీకి వచ్చిన విరాళాల సొమ్మును అవినీతి సొమ్ము అని చెప్పడం దారుణమన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి చంద్రబాబు అక్రమ అరెస్టుపై కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు త్రినాధ్ రాజు, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జాని,రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పి జె ఎస్ మాల్యాద్రి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి పూల రాజీ, మాజీ జెడ్పిటిసి విజయలక్ష్మి, చక్కాపూర్ణ, ఈదావెంకటస్వామి, కనిశెట్టి శ్యామ్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు పడమట వాసు, తెలుగు మహిళ నాయకురాలు శీలం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. ప్రతి గింజను కొనుగోలు చెయ్యాలి

# కంచుమర్రు లో జనంకోసం జనసేన కార్యక్రమం

అత్తిలి – అక్టోబర్ 9( ప్రభాత వార్త ):అత్తిలి మండలం కంచుమర్రు గ్రామంలో జనంలోకి జనసేన జనం కోసం జనసేన కార్యక్రమం తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో విడివాడ రామచంద్రరావు ప్రతి ఇంటికి వెళ్ళి పవన్ కళ్యాణ్ ఆశయాలను,సిద్ధాంతాలను, చేసిన సేవా కార్యక్రమాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అత్తిలి మండల అధ్యక్షులు దాసం ప్రసాద్, అత్తిలి మండల కమిటీ నాయకులు అత్తిలి టౌన్ కమిటీ జనసేన పార్టీ నాయకులు కంచుమర్రు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దేశం దీక్షలకు నాయకర్ సంఘీభావం





ప్రభాతవార్త నరసాపురం : తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొని వారికి సంఘీభావం తెలియజేసిన బొమ్మిడి నాయకర్. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహిస్తున్న బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహారదీక్షలో పాల్గొని వారికి జనసేన పార్టీ తరపున సంఘీభావం తెలియజేసిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, సభ్యులు మరియు రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్ బొమ్మిడి నాయకర్ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## వేధింపులకు పాల్పడిన లింగపాలెం పీహెచ్సీ వైద్యాధికారినిపై చర్యలు తీసుకోవాలంటూ ఆందోళన



లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 9.... లింగపాలెం మండల పిహెచ్సి వైద్య అధికారిని వేధింపుల వల్ల ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఏఎన్ఎం శర్వానికి న్యాయం చేయాలని కోరుతూ లింగపాలెం మండలంలోని సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు లింగపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు సోమవారం నిరసన చేపట్టారు వేధించడంతోపాటు వ్యక్తిగత అసత్య ఆరోపణలు చేస్తూ వాట్సప్ గ్రూపులో పోస్టు పెట్టిన లింగపాలెం వైద్య అధికారిని సంధ్యారాణిపై చర్య తీసుకోవాలంటూ వీరు డిమాండ్ చేశారు వీరంతా విధులు బహిష్కరించి నలబ్యాడ్జీలు పెట్టుకుని నిరసనకు దిగారు వీధి నిరసనకు సిఐటియు వైద్య విభాగపు జిల్లా అధ్యక్షులు డివిన్విడి ప్రసాద్ ఏపీ ఈ ఏ అసోసియేషన్ నాయకులు నల్ల అప్పారావు ఏఎన్ఎంల అసోసియేన్ నాయకులు హేమలత సుహాసిని పాపకుమారి నిరసనకు మద్దతు తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు ఉద్యోగుల పట్ల వైద్యాధికారిని సంఘ వ్యవహరిస్తున్నారని ప్రశాంతంగా విధులు చేసుకొనే ఒకటం లేదంటూ వీరు ఆరోపించారు వైద్యాధికారిని వేధింపులు వల్లే సర్వాణి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని ఈ సంఘటన జరిగా కూడా వైద్యాధికారి అసభ్య ఆరోపణలు చేస్తూ పోస్ట్ పెట్టడం దారుణమని వీరంతా ఆరోపించారు ఏఎన్ఎంలు చేస్తున్న ఆందోళనలను తెలుసుకున్న ఏలూరు ఆశాలత హుటాహుటిన చేరుకుని వీరితో చర్చించారు వైద్యాధికారిణివల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను లిఖితపూర్వకంగా ఫిర్యాదులను ఏఎన్ఎం ల నుంచి ఈమె తీసుకున్నారు వైద్యాధికారిని సంధ్యారాణి తమ వద్దకు వచ్చి క్షమాపణలు చెప్తారని నిరసనకారులు పట్టు పట్టారు అయితే మీకు జరిగిన అన్యాయాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి నివేదిక ఇస్తానని తగు దర్యాప్తు చేయించి ఏఎన్ఎం లకు డివిజనల్ ధికారిని హామీ ఇచ్చారు లింగపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై సామాగ్రి దర్యాప్తు చేయించాలని కోరుతూ ఉన్నత అధికారులకు నివేదిక ఇస్తానని తెలిపారు దీనిపై సంతృప్తి చెందిన ఏఎన్ఎంలు నిరసన విరమించారు ఏఎన్ఎంలు నిరసన చేస్తున్న ప్రాంతానికి వైసిపి నాయకులు మందలపు సాయిబాబా ప్రభాకర్ రెడ్డి రావి కొండయ్య మందడుగు నరసింహారావు తదితరులు వచ్చి దీనిపై విచారణ చేయించి న్యాయం కోరారు ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ధర్మాజీగూడెం ఎస్సై చెన్నారావు బందోబస్తు నిర్వహించారు

## మంత్రి సురేష్‌ను కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : విజయవాడలో మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీ గత నాలుగేళ్లుగా సిబ్బంది కొరతను ఎదుర్కొంటుందని, పారిశుద్ధ్య సిబ్బంది కొరత వల్ల పారిశుద్ధ్యం లోపిస్తుందని మంత్రి దృష్టికి చైర్‌పర్సన్ నాగలక్ష్మి తీసుకెళ్ళారు. 36మంది శానిటేషన్ సిబ్బంది నియామకానికి అనుమతినివ్వాలని విజ్ఞప్తిచేశారు. అలాగే, ఉమ్మడి రెండు జిల్లాల వైసీపీ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సహకారంతో రూ.2కోట్లతో బీటీ రోడ్డు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కంచర్ల వాసవీరత్నం, పట్టణ వైసీపీ అధ్యక్షుడు అచ్యుత రామయ్య తదితరులు ఉన్నారు.

## నేడు రెండు మండలాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : పోలవరం నియోజకవర్గ పరిధిలోని బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో మంగళవారం ఉదయం జగనన్న ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 8.30 గంటలకు బుట్టాయగూడెం మండలం బుచ్చియ్యపాలెం, ఉదయం 10 గంటలకు జీలుగుమిల్లి మండలం స్వర్ణవారిగూడెం గ్రామాల్లో ఈ శిబిరాలు జరుగుతాయన్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవంలో పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పాల్గొంటారని, ఈ కార్యక్రమాల్లో అధికారులు, వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

## గుర్వాయిగూడెంలో కొనసాగిన రిలే నిరాహార దీక్షలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం గ్రామంలో టీడీపీ మండల పార్టీ కార్యాలయం వద్ద సోమవారం రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. టీడీపీ మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, కుక్కల మాధవరావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు గోలి అనిల్ ఆధ్వర్యంలో ఈ రోజు దీక్షల్లో 60మంది మహిళలు పాల్గొన్నారు. అనంతరం మహిళలు చంద్రబాబు ఫ్లెక్సీకి గుమ్మడికాయలతో దిష్టి తీసి మచ్చలేని చంద్రుడిలా తమ నాయకుడు బయటకు వస్తారన్నారు. ఈ దీక్షలకు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు పితాని సత్యనారాయణ, మాజీ ఎం.పీ మాగంటి బాబు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ నాయకుడు గోరుముచ్చు గోపాల్ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శేషు, పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు, జగ్గవరపు ముత్తారెడ్డి, జనసేన నాయకులు గురుజు ఉమామహేశ్వరి, ఆకుల రాకేష్, చింతల రామకృష్ణ, షేక్ పీరు, సాహెబ్ తదితరులు సంఘీభావం తెలిపారు. పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురుగుల మందుతాగి వ్యక్తి మృతి



పెరవలి మండలం ప్రభాత వార్త : పెరవలి మండలం ముక్కామల గ్రామానికి చెందిన మట్టా పూర్ణ సాయి వినాయక, తండ్రి. సత్యనారాయణ, వయస్సు: 18, అను అతను ఐటిఐ వరకూ చదువుకొని ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ గా పనిచేసుకొని జీవిస్తునట్లు. అతను గత 7 సం నుండి కిడ్నీ వ్యాధి తో బాధపడుతున్నట్లు, మందులు వాడుతున్న తగ్గనట్లు, జీవితం పై విరక్తి చెంది ది.08-10-2023 వ తేదీన ఖండవల్లి గ్రామ పొలం లో కలుపు మందు త్రాగగా అతని బంధువులు ఇషా హాస్పిటల్ కి తీసుకువెళ్ళగా ది.09-10-2023 వ తేదీన సోమవారం మధ్యాహ్నం వైద్యం పొందుతూ చనిపోయినాడు. మృతుని తండ్రి అతని తండ్రి అయిన మట్టా సత్యనారాయణ పిర్యాది మేరకు పోలీసులు కేసు నమోదు చేసినారు.

## అయ్యప్పస్వామి వారి మండల దీక్ష ప్రారంభం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెంలో వేంచేసియున్న అయ్యప్ప స్వామివారి దేవస్థానంలో సోమవారం వంద మంది భక్తులు మండల దీక్ష స్వీకరించారు. గురు స్వాములు ఆర్.కృష్ణారావు, గుంట్ల వెంకటేశ్వరరావు, గంగు జగన్మోహన్‌రెడ్డి, పోలు మాల్యాద్రిరెడ్డి, బాకీ శ్రీనివాసరెడ్డిలు మాలధారణ చేయించారు. అయ్యప్ప చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## యూత్ ఫెస్ట్‌లో ప్రతిభకనబర్చిన జంగారెడ్డిగూడెం విద్యార్థులు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరు డీఎంహెచ్‌వో కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో జంగారెడ్డిగూడెం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన గమిడి విశేష్ కృష్ణ,మల్లవరపు శ్రీప్రియలు తృతీయ స్థానం సాధించారు. నేషనల్ యూత్ ఫెస్ట్-2023లో భాగంగా నాకో, ఏపీ సాక్స్, డాప్ క్యూలా సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయిన ప్రధానోపాధ్యాయురాలు కేఎస్‌వీ.లోవకుమారి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, డీఈవో టి.శ్యామ్‌సుందర్‌లు ఒక్కొక్కరికి రూ.1500లు చొప్పున నగదు ప్రోత్సాహకం, సర్టిఫికెట్లు ప్రదానం చేశారన్నారు. వీరికి గణిత ఉపాధ్యాయులు ఐవీఎస్ఆర్‌కే.ప్రసాద్ తర్ఫీదునిచ్చారన్నారు. విద్యార్థులను హెచ్ఎం లోవ కుమారి, తల్లిదండ్రుల కమిటి చైర్మన్ పచ్చిపాల మృత్యుంజయరాజు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## ఆర్డీవో కార్యాలయంలో స్పందన

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, పోలవరం, బుట్టాయగూడెం తదితర మండలాల నుంచి 16 మంది అర్జీలు అందజేశారు. సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని ఆర్డీవో ఝాన్సీరాణి వారికి తెలిపారు.

## వైకాపా పార్టీ ప్రతినిధుల సభలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు



పెనుమంట్ర, అక్టోబర్-09, ప్రభాతవార్త: విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నందు గౌరవ ముఖ్యమంత్రి అధ్యక్షతన సోమవారం జరిగిన పార్టీ ప్రతినిధుల సభ జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, పెనుగొండ ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకటరమణ, పెనుమంట్ర ఎంపీపీ కర్రీ వెంకటనారాయణ రెడ్డి (వాసు రెడ్డి) తదితరులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## విజయవాడ ప్రతినిధుల సభకు వైసీపీ నాయకులు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన సోమవారంవిజయవాడలో జరిగిన వైసీపీ ప్రతినిధుల సభకు జంగారెడ్డిగూడెం పట్టణ,మండలం నుంచి పలువురు వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సభలో జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైస్‌చైర్మన్లు కంచర్ల వాసవీరత్నం, ముప్పిడి వీరాంజనేయులు (అంజి), పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య (అచ్చిరాజు), జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 11న కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘ సమావేశం



కైకలూరు అక్టోబర్ 9 (ప్రభాతవార్త): ఈ నెల 11వ తేదీ అనగా బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కైకలూరు గుడివాడ రోడ్డులోని లోకుమూడి దత్త ఆశ్రమం నందు కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘం సమావేశం జరుగుతుందని సంఘ నిర్వాహకులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజవర్గంలో 4 మండలాలలో నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామ కమిటీలకు నియామక పత్రములు ఇచ్చి పరిచయం చేసి, నూతనంగా ఎన్నిక కాబడిన మండల కమిటీలు ప్రమాణ స్వీకార కార్యక్రమం కలదన్నారు. అనంతరం కైకలూరు నియోజకవర్గ గౌడ నూతన కమిటీని, మరియు కైకలూరు నియోజకవర్గ గౌడ వన సమారాధన కమిటీని ఎన్నుకుంటారని తెలిపారు. కావున నియోజవర్గంలో నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామ కమిటీలు,మండల కమిటీల సభ్యులందరూ, మరియు నియోజకవర్గ గౌడ సోదరులందరూ హాజరు కావలసిందిగా కోరారు.

## దత్తాశ్రమంలో దసరా మహోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ



మండవల్లి అక్టోబర్ 9 (ప్రభాతవార్త) మండలంలోని లోకుమూడి దత్తాశ్రమం నందు జరగబోయే దసరా మహోత్సవాల గోడపత్రిక ను సోమవారం ఉదయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో విడుదల చేశారు. ఈ సదర్భంగా దత్తాశ్రమ కార్యనిర్వాహణాధికారి గురజాడ ఉదయ శంకర్ మాట్లాడుతూ కోటి కుంకుమార్చన,లలితా సహస్రనామ పారాయణం, సప్తశతి శత చండీ యాగం కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులతో మునుపెన్నడూ లేని విధంగా దత్తాశ్రమంలో దసరా మహోత్సవాన్ని కోటి కుంకుమార్చనతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహా సంకల్పాన్ని ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి లోకకళ్యాణార్థం జరిపించేలా చూస్తున్నామన్నారు. ఈనెల 15 నుంచి 24 వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని మైసూర్ దత్త పీఠా గణపాటి ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో రిత్వికల బృందం ఎంతో వైబోవపేతంగా చేస్తుందన్నారు. ఈ కోటి లలితా సహస్ర కుంకుమార్చన చండీయాగము వల్ల శరీర రుగ్మతలు ,దోష నివారణ, ధన సంపదల ప్రాప్తి, సంతాన ప్రాప్తి, మాంగల్యబలం, ఆయుష్ పెంపు, కళ్యాణ ప్రాప్తి తోపాటు చుట్టుపక్కల ప్రాంతాలన్నీ సుభిక్షంగా సస్యశ్యామలంతో ఉంటాయని తెలిపారు. ఈ బృహాత్ర కార్యక్రమంలో 600 నుంచి 1000 మంది వరకు స్త్రీ పురుషులు పాల్గొని రోజుకు 10 లక్షలు సార్లు నామార్చన చేస్తున్నట్లు వివరించారు.. భారీ ఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమాలకు నియోజకవర్గంలో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.. పాల్గొనదలిచే భక్తులు ఎటువంటి రుసుము పూజా సామాగ్రి తీసుకురావాల్సిన అవసరం లేదని వాటన్నిటిని దత్తాశ్రమంలోనే ఇస్తారని చెప్పారు.. ఈ పది రోజులు పాటు పాల్గొనే భక్తులకు అన్న ప్రసాదాలను కూడా వడ్డించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఇందులో కొండ్రెడ్డి వెంకట సత్యనారాయణ, ఆర్ వి ఎస్ సూర్యనారాయణ, కే శివప్రసాద్, హరి మోహన్, రాజేంద్రప్రసాద్ ,వి.శ్రీనివాసరావు ,జవ్వాది మురళి అద్దేపల్లి మురళి, దాసరి శ్రీనివాసరాజు, శివన్నారాయణ, ఎం హైమావతి తదితరులు పాల్గొన్నారు..

## దిశా చట్టాలపై మహిళలకు అవగాహన కలిగించండి : ఏఎస్పి -దిశా పిఎస్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన క్రాంతిప్రియ



ప్రభాతవార్త-ఏలూరు : సమాజంలో మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న దిశా వంటి చట్టాలపై పూర్తి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ ఎంజెవి. భాస్కరరావు సూచించారు. ఏలూరు దిశ పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ఐగా క్రాంతి ప్రియ ఉద్యోగ భాద్యతలు స్వీకరించి ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ ఎంజెవి.భాస్కర రావుని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ దిశ యాప్ ను గురించి మహిళలకు, విద్యార్థినులకు అవగాహన కల్పిస్తూ మహిళా చట్టాల అమలుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. అదే విధంగా బాధిత మహిళలకు భరోసా కల్పించడంతో పాటు మహిళలకు అండగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా జరుగుతున్న అనర్థాల గురించి మహిళల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు పెద్ద ఎత్తున ప్రచారాలను నిర్వహించాలని ఆదేశించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన దిశా యాప్ గురించి కాలేజీల్లోనూ, హైస్కూల్లోనూ అవగాహన సదస్సులు నిర్వహించి మహిళలపై నేరాలు నిరోధానికి పటిష్ట చర్యలు తీసుకొని మహిళలకు అండగా నిలబడాలని ఎస్సై క్రాంతి ప్రియకు ఏఎస్పి ఆదేశించారు.

## పొష్టికాహారాన్ని తీసుకోండి వైద్యాధికారిణి విజయలక్ష్మి



చాట్రాయి, అక్టోబర్ 9, ప్రభాతవార్త: పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉందని చాట్రాయి మండల వైద్యాధికారిణి డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. చాట్రాయి మండలం జనార్ధనవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకుంటే రక్తహీనతను నివారించవచ్చు అని ఆమె వివరించారు. ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని దీనిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయని గ్రామీణ ప్రాంతాల్లో ఆకుకూరలపై శ్రద్ధ తీసుకోరని ప్రజల్లో ఆకుకూరలపై అవగాహన అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనార్ధనవరం సర్పంచ్ పామర్తి ఝాన్సీ లక్ష్మి, అంగన్వాడిసూపర్వైజర్, కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 11వతేది భీమడోలు మండలంలో జగనన్నకు చెబుదాం

ప్రభాతవార్త-ఏలూరు : ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జేకేసి గ్రీవెన్స్ డే నిర్వహణలో భాగంగా భీమడోలు మండలంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఈ నెల 11వ తేదీ బుధవారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. భీమడోలు జంక్షన్, బెనర్జీ ఆసుపత్రి సమీపంలో కాట్రగడ్డ కళ్యాణ మండపంలో ఈనెల 11వ తేదీ బుధవారం ఉదయం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భీమడోలు మండలం ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు. మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో అందరు జిల్లా అధికారులతో కలిసి నిర్వహించడం జరుగుతుందన్నారు.

## పారిజాతగిరిలో పవిత్రోత్సవాలు ప్రారంభం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సోమవారం పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలుత విశ్వక్సేన పూజ, అంకురార్పణ, మృత్ సంగ్రహణ ఇత్యాధి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఏడాది కాలంలో తెలిసీ తెలియక చేసిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా ఈ పవిత్రోత్సవాలు నిర్వహిస్తారని ఆలయ ప్రధానార్చకులు నల్లూరు రవికుమాచార్యులు తెలిపారు. వైఖానస ఆగమ యుక్తంగా రాజమహేంద్రవరానికి చెందిన పానంగపల్లి సత్యపవన్ కుమారాచార్యులు యజ్ఞ బ్రహ్మగా మూర్ద్రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహిస్తారని ఆలయ కార్యనిర్వహణ అధికారి మానికల రాంబాబు తెలిపారు.

## బరిలోకి దిగేందుకు రంగం సిద్ధం మాజీ ఎమ్మెల్యే రామకోటయ్య



చాట్రాయి, అక్టోబర్9, ప్రభాతవార్త : నూజివీడు నియోజకవర్గం నుండి తిరిగి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య చెప్పారు. గతంలో తెలుగుదేశం పార్టీ తరఫున నూజివీడు నియోజకవర్గం లో బరిలోకి దిగి విజయం సాధించిన ఆయన ఐదు సంవత్సరాలు పాటు ప్రజలకి నిత్యం అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో పనులు నిర్వహించారు. ముఖ్యంగా సమయపాలన పాటించడంలో ఆయన్ను మించిన నాయకుడు ఈ ప్రాంతంలో లేరనే చెప్పాలి. ఉదయం 10 గంటలకు కార్యక్రమం మొదలు పెడతామన్న పది నిమిషాలు ముందే కార్యక్రమానికి హాజరవటంలో ఆయనకు ఆయనే సాటి అని చెప్పాలి. ముందుగా ప్రజారాజ్యం పార్టీలో చేరి రాజకీయ రంగ ప్రవేశం చేసిన చిన్నం రామకోటయ్య ఆ పార్టీలో టిక్కెట్ లభించకపోవడంతో అనూహ్య పరిణామాల మధ్య తెలుగుదేశం పార్టీలో టికెట్ లభించడంతోపాటు విజయం సాధించారు. చాట్రాయి గ్రామానికి చెందిన వ్యక్తి కావడంతో తన తండ్రి చిన్నం సుబ్బారావుకు మండలంలో ఉన్న మంచి పేరుతో నాడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటైన చాట్రాయి మండలం బీటలు వారి తెలుగుదేశం పార్టీకి 108 ఓట్లు మెజార్టీ లభించింది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా చాట్రాయి మండలం కాంగ్రెస్ పార్టీకి 3000 వరకు మెజార్టీ వస్తూ ఉండటం ఆనువాయితీగా ఉండగా స్థానికుడైన రామకోటయ్యకు మెజార్టీ రావడంతో విజయం సులభతరమైంది. నియోజకవర్గంలో ఎవరికి ఏ పని ఉన్నా నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ అధికారులతో మచ్చిక చేసుకుని అందరికీ పనులు జరిగే విధంగా చూశారు. మంచి ప్రజాదరణకరణ కలిగిన నాయకుడిగా నాడు నూజివీడు నియోజకవర్గం లో పేరుగాంచారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో గ్రూపు విభేదాలు వల్ల ఆయన ఆ పార్టీకి దూరమయ్యారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీలో కొనసాగుతున్నప్పటికీ నూజివీడు నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీకి సరైన క్యాటర్ లేకపోవడంతో డైనమాలో ఉన్నారు. అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గానీ ప్రతిపక్ష తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థిగా గాని టిక్కెట్టు లభిస్తే పోటీ చేయడానికి తనకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపారు. ఆ రెండు పార్టీల నుండి టికెట్ రానిపక్షంలో స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగేందుకు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో పలువురు ప్రముఖ నాయకులను పిలిచి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాబోయే దసరా నాటికి కార్యాచరణ రూపొందించేందుకు విలేకరులు సమావేశంలో చెప్పారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం చేయాలనే తలంపుతో ఉన్నట్లు ఆయన వివరించారు. ఏది ఏమైనా ఈసారి ఎన్నికల్లో పోటీ చేయడం తథ్యమని దీనిలో ఎటువంటి సందేహం లేదని ఎంతమంది తన వెంట వస్తారో త్వరలోనే తెలుసుకుంటానని అని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న ఐదు సంవత్సరాలలో ఎటువంటి అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న దాఖలాలు లేవని అవి తనకు శ్రీరామరక్ష అవుతాయనే అభిప్రాయంలో ఉన్నట్టు ఆయన తెలిపారు.

## ఆరోగ్య పరిరక్షణకు చిరుధాన్యాలు తీసుకోవాలి



ఆగిరిపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త. : ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు చిరుధాన్యాలు పోషక విలువలు ఉన్న పదార్థాలను తీసుకోవాలని మండల పరిధిలోని చొప్పరమెట్ల గ్రామ సర్పంచ్ కూరాకుల ఊర్మిళ అన్నారు. సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆమె పాల్గొని శిశు సంక్షేమ శాఖ నేతృత్వంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాలు పరిశీలించారు. గ్రామ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పల్లగాని వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం పేదలకు ఒక వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కూరాకుల సాంబశివ పగిడేశ్వర రావు, వైద్యాధికారులు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సారా కాస్తున్న వ్యక్తి అరెస్ట్



ఆగిరిపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త. :మండల పరిధిలోని ఈదులగూడెం ఎన్ఎస్పి కాలువ ప్రక్కన గుట్టు చప్పుడు కాకుండా అర్ధరాత్రి సమయంలో సారా కాస్తున్న అనంత వెంకటేశ్వరరావును ఎస్ ఐ ఎన్ చంటిబాబు వారి సిబ్బంది మధుసూదన్ రావు రామాంజనేయులు వెంటబెట్టుకొని వెంకటేశ్వరరావును అరెస్టు చేశారు. 30 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు 200 లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేశారు. ఆ వ్యక్తిని రిమాండ్ నిమిత్తం పంపారు.

## ఇంటర్ మార్క్ లిస్ట్ పంపిణి



ఆగిరిపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2023 మార్చి మే నెలలో నిర్వహించిన ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థుల మార్క్స్ సర్టిఫికెట్లు కళాశాలకు చేరినాయని కళాశాల ప్రిన్సిపాల్ కే యోహాన్ తెలియజేశారు. ఈనెల 12వ తేదీ లోపు సర్టిఫికెట్ తీసుకువెళ్లాలని ఇప్పటికే కొంతమంది విద్యార్థులకు సర్టిఫికేట్ చేయడం జరిగిందని తెలిపారు.

## కానూరు టీచర్ గంగరాజు పై కలెక్టర్ కు స్పందనలో ఫిర్యాదు ఇచ్చిన బాధితులు



పెరవలి మండలం ప్రభాత వార్త : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో టీచర్ గంగరాజు వ్యవహారంపై బాధితులు తో కలిసి నిడదవోలు బిఎస్పి కన్వీనర్ వెన్నపు సుధాకర్ సోమవారం రాజమహేంద్రవరంలోని కలెక్టర్ స్పందన కార్యక్రమంలో ఫిర్యాదును అందజేశారు దీనిపై స్పందించిన కలెక్టర్ డాక్టర్ కె మాధవిలత ఈ టీచర్ వ్యవహారంపై వెంటనే విచారణ జరిపి 24 గంటల్లోపు నివేదికను అందజేయమని కొవ్వూరు ఆర్డీవో ఎస్ మల్లిబాబు ను కలెక్టర్ డాక్టర్ కె మాధవి లత ఆదేశించినట్లు నిడదవోలు బిఎస్పి నాయకులు వెన్నపు సుధాకర్ తెలియజేశారు దీనిపై స్పందించిన కొవ్వూరు ఆర్డీవో ఎస్ మల్లిబాబు పెరవలి తాసిల్దార్ టి రాజరాజేశ్వరితో కలిసి సోమవారం కానూరు జిల్లా పరిషత్ హై స్కూలుకు విచ్చేసి టీచర్ వ్యవహారంపై విచారణ నిర్వహించారు ఈ సందర్భంగా ఈ విషయంపై ఇప్పటికే నిజనిర్ధారణ కమిటీ వేయటం టీచర్ వ్యవహారంపై నిజనిర్ధారణ కమిటీకి బాధిత విద్యార్థినులు సంఘటన నిజమేనని తెలియజేయడం పెరవలి ఎస్ఐ ఎం సూర్య భగవాన్ కేసు నమోదు చేయటం మండల విద్యాశాఖ అధికారులు ఈ విషయంపై దర్యాప్తు చేసి జిల్లా విద్యాశాఖ అధికారి నివేదిక సమర్పించడం వంటి విషయాలు అన్ని ఆర్డీఓ ఎస్ మల్లిబాబు దృష్టికి తీసుకువచ్చినట్లు బిఎస్పీ కన్వీనర్ వెన్నపు సుధాకర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో కానూరు సర్పంచ్ భావన మధుపూర్ణ చందు కానూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యా కమిటీ సభ్యులు విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు కానూరు హై స్కూల్ విద్యా కమిటీ నెంబర్ ముసలి బంగారమ్మ వెన్నపు సుందరి కుమారి ఎం నందివర్ధన జై వాసు బావ ముసలి ముసలి గంగ భావన రాజ్యలక్ష్మి మెల్లిమీ ధనలక్ష్మి మట్టి పద్మ

## కంచుమర్రు లో జనంకోసం జనసేన కార్యక్రమం.

అత్తిలి - అక్టోబర్ 9( ప్రభాత వార్త ):అత్తిలి మండలం కంచుమర్రు గ్రామంలో జనంలోకి జనసేన జనం కోసం జనసేన కార్యక్రమం తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో విడివాడ రామచంద్రరావు ప్రతి ఇంటికి వెళ్లి పవన్ కళ్యాణ్ ఆశయాలను,సిద్ధాంతాలను, చేసిన సేవా కార్యక్రమాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అత్తిలి మండల అధ్యక్షులు దాసం ప్రసాద్, అత్తిలి మండల కమిటీ నాయకులు అత్తిలి టౌన్ కమిటీ జనసేన పార్టీ నాయకులు కంచుమర్రు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫెడ్ ధర స్థిరంగా ఉంచాలి

### ఆయిల్ ఫెడ్ సంఘ ప్రతినిధి చాట్రాతి ప్రసాద్



జీలుగుమిల్లి, అక్టోబర్-09, ప్రభాతవార్త: ఆయిల్ ఫెడ్ ధర హెచ్చుతగ్గులు వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని జీలుగుమిల్లి ఆయిల్ ఫెడ్ రైతు సంఘ ప్రతినిధి చాట్రాతి ప్రసాద్ అన్నారు. జంగారెడ్డిగూడెం పామ్ ఆయిల్ కర్మాగారం పరిధిలో వేల మంది రైతులు ఈ పంటపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఏడాదికో ధర నిర్ణయిస్తూ రైతులను నట్టేట ముంచుతోందని అన్నారు. ఆయిల్ ఫెడ్ సంఘ పెద్దలు రైతులపై పక్షపాత ధోరణి విడనాడాలని, పంట ధరలపై నిలకడ లేకుండా ఇష్టం వచ్చిన ధరలను నిర్ణయించడం తగదని కోరారు. 2022 సంవత్సరం అక్టోబర్ నెలలో పామాయిల్ ధర టన్నుకు సుమారు రూ. 22,000/- రూపాయలు నిర్ణయించగా ఆధర ఈ సంవత్సరం అక్టోబర్ లో సుమారు రూ. 12000/- రూపాయలు ఉండడం, అలాగే రూ. 825/- రూపాయలు తగ్గించడం రైతులకు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తోందని అన్నారు. పామాయిల్ పంట అన్ సీజన్లో కూడా ధరలు తగ్గించడం సరైన పద్ధతి కాదని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను దృష్టిలో ఉంచుకొని మద్దతు ధరను ప్రకటించి టన్నుకు కనీసం రూ. 20,000/- రూపాయలను అందించాలని కోరారు. అలాగే పామాయిల్ రైతులకు అండగా ఉండాలని ప్రసాద్ డిమాండ్ చేశారు.

# ధ్యానం వలన ఏకాగ్రత, జ్ఞాపకశక్తి

వీరవాసరం, ప్రభాతవార్త , అక్టోబర్ 9: స్థానిక లిటిల్ బడ్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు నందు మండల పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత ధ్యానశిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కేవీడీ ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలకు ఆటలు, పాటలు, చదువులు, పనులు, ధ్యానం అని ఫైవ్ ఫింగర్స్ కాన్సెప్ట్ ను వివరించారు. చదువు బాగా రావాలంటే సంసిద్ధత, చదవడం, గుర్తుంచుకోవడం , మరల మరలా జ్ఞప్తికి తెచ్చుకోవడం, విన్నది, చదివింది ఎంతవరకు గుర్తుందో తెలుసు కోవడానికి వాటిని పేపర్ పై వ్రాయాలి అని



తెలియజేసారు. చిన్నప్పటి నుండి ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగి విన్నది చదివింది ఎక్కువ కాలం గుర్తుండి పరీక్షలంటే భయం పోయి చక్కని అవగాహన తో పరీక్షలు వ్రాయగలుగుతారని మన జీవితం ఆరోగ్యవంతంగా ఉంటుందని తెలియజేసారు. మరొక సీనియర్ పిరమిడ్ మాస్టర్ తీడ నాగరాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాపంచిక విద్యతో పాటు ఆధ్యాత్మిక విద్యను కూడ నేర్చుకోవాలని దానికోసం ప్రతిరోజు శ్వాస మీద ధ్యాస ధ్యానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు డైరెక్టర్ జి. రాంబాబు, హెడ్మాస్టర్ కె. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని విద్యార్థులతో సామూహిక ధ్యానం చేయించారు.

## మోకాళ్ళపై శ్రీవారిని దర్శించుకున్న టిడిపి మహిళలు

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు మొగతడకల లక్ష్మీరమణి, మండల పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ సతీమణి, లంకా సితరత్నం ఆధ్వర్యంలో ద్వారకా తిరుమల వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో చంద్రబాబు గారి అరెస్టుకు నిరసనగా మెట్టల పై మోకాళ్ళ మీద వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ క్రమంలో తెలుగు దేశం పార్టీ మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సప్త నది జలాభిషేక మహోత్సవాలు ప్రారంభం.

కాళ్ల అక్టోబర్ 9, (ప్రభాతవార్త).: మండలంలోని కాళ్ళకూరు స్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో సప్త నది జలాభిషేకం పూర్వక పవిత్రోత్సవాలు వైభవంగా ప్రారంభించారు. సోమవారం సాయంత్రం వేద మంత్రోచ్ఛారణలతో ఆలయ అర్చకులు, వేద పండితులు ఫణి కుమార్ శర్మ , వెంకటరమణ ఆచార్యత్వమున శ్రీ స్వామివారి వారికి సప్త నది జలాభిషేక పూర్వక పవిత్రోత్సవములు ఈనెల 14వ తేదీ వరకు నిర్వహిస్తారు. ముందుగా శ్రీ స్వామివారిని ఆలయ ప్రదక్షిణం గావించి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ, ఋత్విక్ వరుణ,దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, నీరాజనం మంత్రపుష్పములు, తీర్థ గోష్టి, ప్రసాద వితరణ కార్యక్రమములు ఘనంగా జరిగినవి. ఈ సందర్భంగా ధర్మకర్త మండలి అధ్యక్షులు దండు వెంకట కృష్ణంరాజు (డి.వి) మాట్లాడుతూ ఈ పవిత్రోత్సవ కార్యక్రమాలు 14వ తేదీ వరకు జరుగుతాయన్నారు. 10వ తేదీన యాగశాలార్చన, అగ్ని ప్రతిష్ట , కుంభ వాహన చక్రాబ్దీమండలార్చన, పవిత్రాదివాసం, హెూమములు పవిత్ర ప్రతిష్ట హెూమాలు నిర్వహిస్తారన్నారు. 11న యాగశాలార్చన, పవిత్రాదివాస%శీ% , హెూమాలు, పవిత్ర సమర్పణ, 12న యాగశాలార్చన, పవిత్ర విసర్జన, హెూమాలు, మహా పూర్ణాహుతి 13న ధన్వంతరి హెూమం, 14న శ్రీ స్వామివారికి అమ్మవార్లకు సప్తనది జలాభిషేకం రథబలి, శాంతి కల్యాణ%శీ%, మహాదాశీర్వాచన పండితసత్కారం, నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి దేవస్థానం ధర్మకర్తల మండల అధ్యక్షులు దండు వెంకట కృష్ణంరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు గ్రామస్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్ చర్యలు తీసుకున్నారు.




## బలహీనవర్గాల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిన గొప్ప యోధుడు కాన్షిరామ్ : దళిత నేత అజయ్ బాబు

ప్రభాతవార్త-ఏలూరు : బలహీనవర్గాలకు ఆత్మస్థైర్యాన్ని నింపిన గొప్ప యోధుడు కాన్షిరామ్ అని బహుజన నాయకులు మేతర అజయ్ బాబు కొనియాడారు. సోమవారం ఏలూరులోని ఎస్సీ, ఎస్టీ, బహుజన రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ కార్యాలయంలో కాన్సిరాం 17 వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించి బహుజన నాయకులు మేతర అజయ్ బాబు, సిరా భరత్ లు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అజయ్ బాబు మాట్లాడుతూ భారత దేశ కోట్లాది ప్రజల ఆత్మస్థైర్యాన్ని, ఆత్మ గౌరవాన్ని నింపి సమ సమాజ స్థాపనకు కృషి చేసి, దేశ రాజకీయాలలో విప్లవాత్మక మైన రాజకీయ చైతన్యాన్ని నింపిన గొప్ప యోధుడని అన్నారు. పూలే, అంబేద్కర్ భావజాలంతో వారి లక్ష్యాలను ప్రజల్లో తీసుకురావడానికి కృషి చేసిన నిబద్ధత గల నాయకుడు కాన్సిరామ్ అని చెప్పారు. అంబేద్కర్ రచించిన కుల నిర్మూలన గ్రంథం ద్వారా ప్రేరేపితుడై కులనిర్మూలన, బహుజన సమాజ స్థాపితం కోసం దేశవ్యాప్తంగా సైకిల్ పై యాత్ర చేసి బహుజన నాయకత్వం వహించి ఆత్మగౌరవ రాజ్యాధికారం సాధించారని కొనియాడారు. సిరా భరత్ మాట్లాడుతూ తన జీవితాన్ని దేశం



కోసం త్యాగం చేసి, ఉన్నత ఉద్యోగాన్ని, కుటుంబాన్ని వదిలి, దేశంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప త్యాగమూర్తి కాన్సిరామ్ అని ఆయన ఆశయ సాధనకు మనందరం కృషి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి రత్నబాబు, కందుల దేవరాజ్, గురవయ్య, రాజు, సొంగ రాంబాబు, షేక్ అమీరా, మందపల్లి సునంద కుమారి, తేట్ల కృష్ణారావు, వెంకట్, తోటకూర రవి, మోషే ,సామిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం

సింహాచలం అక్టోబర్ 9, (ప్రభాతవార్త).: రుషికొండ విశాఖపట్నం చెందిన బోగోలు అశ్వని వైఫ్ అఫ్ సురేందర్ రెడ్డి శ్రీ స్వామివారి నిత్య అన్న ప్రసాదములకు ఒక లక్ష రూపాయలు చెక్కు రూపంలో సహాయ కార్యనిర్వహణాధికారి పాలూరి నర్సింగరావు కు అందించారు వీరికి స్వామి వారి దర్శ నము కప్పస్తంభం ఆలింగరము తదుపరి వేద పండితులచే వేద ఆశీర్వచనము ఇచ్చి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి భ్రమరాంబ స్వామి వారి ప్రసాదాలను అందజేశారు



## అర్జీదారులకు సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యం : కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త-ఏలూరు : జగనన్నకు చెబుదాం స్పందనలో అందిన అర్జీలకు సత్వరపరిష్కారాన్ని అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తో పాటు జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జెడ్పి సిఇఓ కె. రవికుమార్, ఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జివివి సత్యనారాయణ, జిఎస్ డబ్ల్యూఎస్ నోడల్ ఆఫీసరు రమణ, హాజరై ప్రజలనుండి ఫిర్యాదులను స్వీకరించారు. జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో 414 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ధరఖాస్తులను నాణ్యతతోపాటు నిర్ధేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో వాటి పరిష్కారానికి సంబంధించిన ఫోటోతో సహా అప్ లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని తెలిపారు. ప్రతి సోమవారం మండల టీం అర్జీల ఆడిట్ పై చర్చించారు. వివిధ సమస్యల పరిష్కారానికి తహాశీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలను ఆరగంటకు మించి వేచిచూడకుండా చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా, మండల అధికారులతో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ స్పందన అర్జీల్లో రీఓపెన్ అయిన వాటిని పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారం చేయాలన్నారు. స్వమిత సర్వేకు సంబంధించి పనులన్నీ వేగవంతం చేయాలన్నారు. పంచాయితీ కార్యదర్శి, విలేజ్ సర్వేయర్, విఆర్వోలు, ఇందుకు సంబంధించిన సర్వేని యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేలా తహాశీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈకెవైసి, రీ సర్వే, రెవిన్యూ సర్వీసెస్ కు సంబంధించిన అంశాలను పెండింగ్ లేకుండా చూడాలని తహాశీల్దార్లను ఆదేశించారు. కామవరపుకోట మండలం కళ్లచెరువుకు చెందిన ఎం. దుర్గాలక్ష్మీ అర్జీని ఇస్తూ తమ పేరునవున్న భూమిని సర్వేచేసి భూమిని ఆక్రమించుకోవడానికి ప్రత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయంపై సంబంధిత తహాశీల్దారు, డిఎస్ పి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేగేశ్న కృష్ణవేణి అర్జీనిస్తూ తన భర్త సత్యనారాయణ చేపల చెరువులో పడవ తిరగబడి ప్రమాదవశాత్తు మరణించారని ఈ దృష్ట్యా సిఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కొయ్యలగూడెం మండలం కుంతలగూడెం గ్రామానికి చెందిన షేక్ నజీమున్నీస తమ భూమి సర్వేకి సంబంధించిన పాస్ పుస్తకంలో రెండుసెంట్లు భూమి తక్కువ నమోదైయిందని దానిని సరిచేసి ఆన్ లైన్ల నమోదు చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు. కైకలూరు మండలం ఆనందరావుపేటకు చెందిన జంగం హరిబాబు తమ భూమికి దారికి కొంతమంది అడ్డుపడుతున్నారని వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయ్యాలని అర్జీ అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## హెచ్.ఐవి,ఎయిడ్స్ పై ప్రజలలో మరింత అవగాహన కల్పించేందుకు చర్యలు : పిఓ రత్న కుమారి

ప్రభాతవార్త-ఏలూరు : హెచ్.ఐవి,ఎయిడ్స్ పై ప్రజలలో మరింత అవగాహన కల్పించేందుకు 'నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్' మరియు 'ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ' ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా కలెక్టరు పర్యవేక్షణలో, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో భాగమైన జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణా విభాగం "నేషనల్ యూత్ ఫెస్ట్ -2023" కార్యక్రమంలో భాగంగా రెడ్ రిబ్బన్ క్లబ్ (అర్ అర్ సి) డిగ్రీ కళాశాలల విద్యార్థులకు 5కె రెడ్ రన్' (5కి.మీ పరుగు) కార్యక్రమాన్ని మరియు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి క్విజ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగిందని జిల్లా ప్రోగ్రాం ఆఫీసరు డా. జి. రత్నకుమారి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ,జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి బహుమతులు, సర్టిఫికేట్లు అందజేసి విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డియంహెచ్ వో డా. నాగేశ్వర రావు, డిఇవో శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు. 5కే మారథాన్ రెడ్ రన్' పరుగు పందెంలో ఏలూరు జిల్లా నుంచి పాల్గొన్న వారిలో స్థానిక సర్ సిఆర్.రెడ్డి కలశాలకు చెందిన బి. మోహన్ మరియు పి. సాయి రామ్ లు మొదటి, ద్వితీయ స్థానాలు గెలుపొందగా, ఏలూరు కోటదిబ్బ డిగ్రీ కళాశాల విద్యార్థి పి. సాయికుమార్



తృతీయ స్థానం సాధించాడు. అదే విధంగా జిల్లా స్థాయి క్విజ్ కాంపిటీషన్పోటీలో స్థానిక శనివారపు పేట ఉన్నత పాఠశాలకు చెందిన కుమారి కే. వైష్ణవి, పి. తనూషకు ప్రథమస్థానం లభించింది. మాదేపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్. జాన్ బాబు, జి. క్రిప్పస్ కు ద్వితీయ స్థానం సంపాదించగా, జంగారెడ్డి గూడెం ఉన్నత పాఠశాలకు చెందిన కుమారి ఎస్. శ్రీప్రియ, జి. విశేష కృష్ణలకు తృతీయ స్థానం లభించింది. వీరితో పాటు నూజువీడు డివిజన్ మీర్జాపురం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కుమారి ఎల్. జోయసీ రాణి కుమారి జి. త్రివేణిలకు ప్రోత్సాహక బహుమతి లభించింది. ఈ రెండు పోటీలే కాకుండా ఈ నెలలో డిగ్రీ కళాశాల విద్యార్థులకు 'నాటకం', 'రీల్స్ మేకింగ్' పోటీలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.


## రత్తయ్యను పరామర్శిస్తున్న జనసేన ధర్మరాజు

గణపవరం ప్రభాతవార్త అక్టోబర్9: రత్తయ్య త్వరగా కోలుకుని ప్రజలకు, పార్టీకి సేవలు అందించాలని ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. సోమవారం గణపవరం మండలం కొమర్రు గ్రామానికి చెందిన జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి గంగుమోలు చిన రత్తయ్య ఇటీవలే అనారోగ్యానికి గురయ్యారు. ఆయనను ధర్మరాజు పరామర్శించారు. ధర్మరాజుతో పాటు నిడమర్రు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు నిమ్మల దొరబాబు,ఉంగుటూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పంది రాంబాబు,వంగ రఘు,సూరత్తుల అయ్యప్ప,తోట శ్రీను,తానేటి జోగేశ్వరావు,మైలవరపు సురేంద్ర,వెజ్జు రాంబాబు,గౌతు బాల భాస్కర్,తాడిశెట్టి శివ ప్రసాద్,కె వీరభద్రరావు,మద్దాల ఉమ,ఇల్లిందల సురేష్,గౌతు రాజేష్,కొత్తపల్లి చంటి,వడ్డీ



వెంకట్,గౌతు వెంకన్న,నెర్సు శ్రీను,సూరి,ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేయర్ ఉరివేసుకుని ఆత్మహత్య



గణపవరం ప్రభాతవార్త అక్టోబర్9: గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న సర్వేయర్ పని ఒత్తిడి వల్ల ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గణపవరం ఎస్సై వేముల వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గణపవరం మండలం జల్లి కాకినాడ గ్రామస్తుడు అద్దేపల్లి వెంకట లక్ష్మీ దుర్గారావు అను అతను ఉండి మండలం కోలమూరు గ్రామం సచివాలయంలో సర్వేయర్ గా పనిచేస్తున్న సర్వేయర్ ఉద్యోగం ఎక్కువగా పని భారం ఉంటుందని ఒత్తిడికి గురి అవుతున్నానని తన తల్లిదండ్రులతో చెబుతూ ఉండేవాడని ఆయన తెలిపారు. ఆదివారం రాత్రి 11 గంటలకు సర్వేయర్ , అతని కుటుంబ సభ్యులు ఎవరి గదులలో వాళ్లు నిద్రించి నట్లుగా తల్లి రాత్రి ఒంటి గంట సమయంలో బాత్రూం కి వెళ్లడానికి లేచి చూడగా సర్వేయర్ వంట గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని వేలాడుతున్నట్లు గా ఆమె చూసి కుటుంబ సభ్యులు క్రిందికి దించి చూడగా సర్వేయర్ అప్పటికే మృతి చెంది ఉన్నట్లు తండ్రి అద్దేపల్లి నాగేశ్వరరావు సోమవారం పోలీస్ స్టేషన్లో ఇవ్వగా ఈ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## మత్తు పదార్థాలపై అవగాహన కల్పించాలి

భీమవరం: ప్రభాతవార్త : గంజాయి, మాదక ద్రవ్యాలు అక్రమ రవాణాను నిరోధించడంతోపాటు, పాఠశాలలు, కళాశాలలు విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధ్యక్షతన జిల్లా స్థాయి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు. రవి ప్రకాష్ తో కలిసి సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ సంబంధిత సమస్యలను పరిష్కరించడంతో పాటు గంజాయి, ఇతర డ్రగ్స్ సాగు, రవాణా, వినియోగంను నియంత్రించడంలో సంబంధిత శాఖలు సమన్వయంగా కృషి చేయాలన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలలో కార్యక్రమానికి సంబంధించి సదస్సులను నిర్వహించడంతోపాటు, సంబంధిత మాదకద్రవ్యాలు ఎలా ఉంటాయో కూడా వారికి చూపించాలన్నారు. జిల్లాలో డ్రగ్ డి-అడిక్షన్ & పునరావాస కేంద్రం కావాల్సి ఉందని, ఇందు సంబంధించిన చర్యలను తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. గంజాయిని అలవాటు చేసుకున్న కొందరు ప్రత్యామ్నాయ మత్తు పదార్థాలైన దగ్గు సిరప్ (కోడైన్),



వైటెనర్స్, నిద్రమాత్రలు వాడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. సంబంధిత షాపులను గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేసి సీజ్ చేయాలని డ్రగ్ కంట్రోలర్కు ఆదేశాలు జారీ చేశారు. గంజాయి, ఇతర డ్రగ్స్ వినియోగాన్ని, రవాణాను సమర్థవంతంగా నియంత్రించేందుకు నిత్యం తనిఖీలు నిర్వహించడం ద్వారా డ్రగ్స్ అక్రమ రవాణాపై నిఘా ఉంచాలని ఆర్టీసీ, రైల్వే అధికారులకు సూచించారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్ లో షెల్టర్ లెస్ పీపుల్స్ గమనించారన్నారు. రైల్వే అండర్ పాస్ లు, గూడ్స్ షెడ్డు తదితర ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. పోలీసులు, పెద్దఎత్తున నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి అక్రమ రవాణాదారులను గుర్తించడంతోపాటు, గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగదారులకు కౌన్సెలింగ్ సెషన్లను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

## సింగాగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష

లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 9: లింగపాలెం మండలం సింగగుడెం గ్రామపంచాయతీ సర్పంచ్ కోటగిరి వెంకట సుప్రియ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది సర్పంచ్ సుప్రియ మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్షా అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల అభ్యున్నతిని కోరుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోటగిరి వాణి మురళీకృష్ణ ఈవో అండ్ ఆర్ డి కుమార్ ఎంఈఓ రామారావు లింగపాలెం పి ఎస్ సి వైద్య అధికారిని సంధ్యారాణి ప్రవీణ్ కుమార్ వైయస్సార్ సిపి నాయకులు కోటగిరి వెంకట ధీరజ్ కృష్ణ సొసైటీ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వరరావు కోటగిరి హరీష్ పాపయ్య వైస్ ప్రెసిడెంట్ మాణిక్ల వెంకటేశ్వరావు ఉప్పు చెన్నారావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## మహిళా చట్టాలపై అవగాహన అవసరం - కైకలూరు టౌన్ సిఐ ఆకుల రఘు

కైకలూరు అక్టోబర్ 9 (ప్రభాతవార్త) మహిళా చట్టాలపై ప్రతి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని కైకలూరు టౌన్ సిఐ ఆకుల రఘు తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి, డిఎస్పీ ఇ .శ్రీనివాసుల ఆదేశాలపై కైకలూరు ఇన్స్పెక్టర్ ఆకుల రఘు ఆటపాకలోని గవర్నమెంట్ హై స్కూల్ ను సందర్శించినారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆటపాకలో గవర్నమెంట్ హై స్కూల్ భద్రతాపరమైన అంశాలలో తీసుకుంటున్న చర్యలను గురించి ప్రతి ఒక్క విద్యార్థినిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు చదువు లలో మంచి మార్కులు వచ్చేలా కష్ట పడి చదువుకోవాలి అని, ప్రతి ఒక్కరూ తల్లి తండ్రులు ఆశయాలకు అనుగుణంగా విద్యాభ్యాసం కొనసాగించాలన్నారు. విద్యార్థినులు అందరూ స్నేహపూరితమైనటువంటి వాతావరణం లో స్కూల్ నందు ఒకరిని ఒకరు అర్థం చేసుకుంటూ విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని విద్యార్థినులకు తెలియజేశారు. మహిళా చట్టాలపై వివరిస్తూ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అంశాలను గురించి సైబర్ నేరాలు మరియు సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా జరుగుతున్న అనర్థాలను గురించి ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించి, ఆపద సమయాలలో విద్యార్థిని విద్యార్థులు ఏదైనా ఆపద సంభవించిన యెడల వెంటనే ఈ ఫోన్ నెంబర్, డయల్ 100, 112 నెంబర్ లకు సమాచారం అందించిన యెడల ఐదు నిమిషాల కాల వ్యవధిలో బాధితులకు సహాయ సహకారాలను పోలీసు వారు అందిస్తారని విద్యార్థిని లకు బారోసా ఇచ్చారు. కార్యక్రమంలో కైకలూరు టౌన్ ఎస్ఐ ప్రతాప రెడ్డి,ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు

## ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం : మాజీ మంత్రి పితాని


తాడేపల్లిగూడెం,అక్టోబర్09,ప్రభాతవార్త : చట్టాన్ని తుంగలోకి తొక్కి చట్ట వ్యతిరేక చర్యలతో పరిపాలన చేస్తున్న జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాజ్యాంగబద్ధంగా ఐ.పి.సి., సి.ఆర్.పి.సి. చట్టం ప్రకారం పని చేయవలసిన పోలీసు వ్యవస్థ నేడు రాజారెడ్డి రాజ్యాంగం అమలు జరపడం దురదృష్టకరమని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక గొర్రెల సూరన్న కాంప్లెక్స్ వద్ద జరుగుతున్న తెలుగుదేశం నిరాహార దీక్షల శిబిరం వద్ద సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గని ప్రసంగించారు. రాజ్యాంగబద్ధంగా పోలీసు చట్టాన్ని ఐ.పి.సి., సి.ఆర్.పి.సి. కి లోబడి పని చేయాలని ఆయన అన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టాలకు లోబడి పని చేయాలన్నారు. ప్రజల తరపున ప్రశ్నిస్తే జైలులో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. జగన్ను అప్రజాస్వామ వాది అంటూ విమర్శించారు. తాము చేస్తున్నది ప్రజాస్వామ్య ఉద్యమం అన్నారు. ఈ ఉద్యమంతో పవన్ కళ్యాణ్ చేతులు కలిపాడన్నారు. సిపిఐ. సిపిఎం పార్టీలు కూడా చేతులు కలిపాయన్నారు. బి.జె.పి. మాత్రం ద్వంద్వ వైఖరి అవలంబిస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి బి.జె.పి. సిద్ధంగా ఉందా, లేదా అనే ప్రశ్న ప్రజల్లో ఉందన్నారు. ప్రధాని, హెూం మంత్రి, భారతీయ జనతా పార్టీలు దీనికి సమాధానం చెప్పాలని పితాని సత్యనారాయణ డిమాండ్ చేసారు.

# నిమిషంలో మెరిసిపోవడానికి..



అందంగా కనిపించాలని కోరుకోని అమ్మాయుండదు. ఉద్యోగం, వ్యాపారాలతో తీరిక లేని వారికి ముందు నుంచీ సన్నద్ధ మవడం సాధ్యం కాకపోవచ్చు. అయినా నిరుత్సాహపడొద్దు. అలాంటప్పుడు నిమిషాల్లో మెరిసిపోవడానికి ఈ ప్యాక్‌లు ప్రయత్నించేయండి.

- అరటిపండు గుజ్జుకు కాస్త తేనె, చెంచా నిమ్మరసం కలిపి ముఖానికి, మెడకి పట్టించండి. పావుగంటయ్యాక చేతిని కాస్త తడి చేసుకుంటూ రుద్ది, చల్లటి నీటితో కడిగేస్తే సరి. మృతకణాలు తొలగడమే కాదు. చర్మాన్ని మృదువుగా, మెరిసేలా చేస్తుంది.
- పావుకప్పు కలబంద గుజ్జుకు స్పూను బాదం నూనె కలిపి ముఖానికి, మెడకి రాయాలి. వీటిల్లోని విటమిన్-ఇ చర్మాన్ని ఆరోగ్యంగా కనిపించేలా చేస్తుంది. పావుగంట ఉంచుకొని కడిగేసుకుంటే చర్మానికి కావాల్సిన తేమా అందుతుంది.
- చిన్న బొప్పాయి ముక్క రెండు స్పూన్ల ఓట్స్, స్పూను పంచదార, కాస్త తేనె కలిపి మెత్తగా మిక్సీ పట్టాలి. ముఖా నికి, మెడకి పట్టించి అయిదు నిమిషాలు మర్దనా చేసి, కాసేపు వదిలేయాలి. తర్వాత వృత్తాకారంలో రుద్దుతూ కడిగేస్తే సరి.
- ముల్తానీ మట్టికి కొన్ని పుదీనా ఆకులు, కొంచెం పెరుగు కలిపి మెత్తగా చేయాలి. దీన్ని ముఖానికి రాసుకొని ఆరాక కడిగేయండి. దద్దుర్లు, యాక్నే వంటివి ఉంటే చిన్నగా అవుతాయి. ముఖమూ కాంతిమంతమవుతుంది. తరచూ రాస్తోంటే మొటిమల తాలూకు మచ్చ తగ్గుతాయి. ❑



యాపిల్స్ తరిగాక అవి త్వరగా రంగు మారిపోతాయి. అలా కాకుండా ఉండాలంటే.. వాటిపై కొద్దిగా నిమ్మరసం చల్లండి. లేదా కత్తికి కొద్దిగా నిమ్మరసం రాసి ఆ తర్వాత యాపిల్‌ను కోయండి. ❑.

చెలి చిట్కా

# వ్యాపారాన్ని వదిలి సమాజ సేవకు కదిలి..



ఆర్థికంగా ఉన్నత కుటుంబంలో పుట్టారామె.. అత్తమామలూ పేరు మోసిన వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా ఏం ఆలోచిస్తారు? కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనో లేదంటే కుటుంబ వ్యాపారాన్ని లాభాల బాట పట్టించాలనో అనుకుంటారు. షైఫాలికా పండా కూడా ఇలాగే ఆలోచించి ఉంటే. తన విజయవంతమైన వ్యాపారవేత్తగానే మిగిలిపోయేవారు. కానీ తను ప్రజల సంక్షేమం గురించి ఆలోచించారు. వెనకబడిన వర్గాలకు చెందిన మహిళల అభ్యున్నతిపె దృష్టి పెట్టారు. అందుకే ఓ సామాజిక వేత్తగా ఇప్పుడు దేశ వ్యాప్తంగా ప్రజల నోళ్లలోనానుతున్నారు. ఔత్సాహిక వ్యాపారవేత్తలు, స్థూల-సూక్ష్మ వ్యాపారాలు ప్రారంభించిన మహిళల్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారు. జి 20 సదస్సు నేపథ్యంలో. ఈసదస్సుకు సంబంధించిన పలు లక్ష్యాల గురించి ఇటీవలే పంచుకున్నా రామె. ఈ నేపథ్యంలో షైఫాలిక గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం.

షైఫాలికది ఢిల్లీ. ఇండియన్ మెటల్స్ అండ్ ఫెర్రో ఎలాయిస్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకులైన బన్సీధర్ పండా, ఇలా కోడలు ఆమె. చిన్నతనం నుంచీ వ్యాపారరంగంలోకి రావాలని కలలు కన్న ఆమె.. 2007లో ఓ సంస్థను ప్రారంభించారు. దాని అభివృద్ధికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌ని కూడా డిజైన్ చేసుకున్నారు. కానీ ఒకానొక సంఘటనతో తన మనసు మార్చుకున్నారు షైఫాలిక.

**అలా సేవ ఐపు అడుగు .....** అనుభవమే ఆలోచనకు బీజం వేస్తుందంటారు. తన జీవితం కూడా ఇలాగే మలుపు తిరిగిందంటున్నారు షైఫాలిక. ఓ రోజు ఒడిశాలోని ఓ గ్రామంలో ఉన్న మా దగ్గరి బంధువొకరు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. స్థానికంగా ఆస్పత్రికి తీసుకెళ్దామంటే. అక్కడ వైదు సదుపాయాలు లేవు. దాంతో హుటాహుటిన ఢిల్లీ తీసుకు రావాల్సి వచ్చింది. మరి, డబ్బున్న వాళ్ల పరిస్థితే ఇలా ఉంటే.. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజల పరిస్థితేంటి? అన్న ఆలోచన నా మదిలో మెదిలింది. అప్పటిదాకా నా మనసులో వ్యాపారం తప్ప మరో ఆలోచన లేదు. కానీ ఈ సంఘటన తర్వాత నేను ప్రపంచాన్ని చూసే దృష్టి కోణం మారింది. వ్యాపారం చేస్తే నేనొక్కదాన్నే ఎదగగలుగుతా. అదే గ్రామీణ ప్రాంతాల్లో సకల సదుపాయాలు కల్పించి. విద్య, వైద్యం వంటి అంశాల్లో అక్కడి వారిలో కనీసం అవగాహన కల్పిస్తే నాతో పాటు నా చుట్టూ ఉన్న వాళ్లూ ఎదగగులుగుతారనిపించింది. ఈ ఆలోనే 2011లో బన్సీధర్ అండ్ ఇలా పండా ఫౌండేషన్ పేరుతో స్వచ్ఛంద సంస్థను ప్రారంభించేలా చేసింది.. అంటున్నారు షైఫాలిక. తన అత్తగారి స్ఫూర్తితో, అత్తమామల పేరు మీద ప్రారంభించిన ఈ ఎన్జీవో ద్వారా ఇప్పటివరకు ఇడిశాలోని ఐదు జిల్లాలను అభివృద్ధి చేశారు. అక్కడి మహిళల అభ్యున్నతికీ పాటు పడుతున్నారామె.

**250 గ్రామాల్లో మార్పు....** తన ఎన్జీవో ద్వారా ఒడిశాలోని మారుమూల గ్రామాల అభివృద్ధికి నడుం బిగించిన షైఫాలిక.. ఆరోగ్యం, విద్య, తాగు నీరు పరిశుభ్రత, జీవనోపాధి.. తదితర అంశాలపై దృష్టి సారించారు. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. దేశవ్యాప్తంగా ఉన్న పలు స్వచ్ఛంద సంస్థలతో కలిసి పని చేస్తున్నారు. ఇల్లాలి చదువు ఇంటికే కాదు.. దేశానికే వెలుగు అన్న సూత్రాన్ని నమ్ముతారు షైఫాలిక అందుకే గ్రామ స్థాయిలోని మహిళలకు నాణ్యమైన విద్యను అందించడం కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే వారికి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూనే.. స్వయం శక్తితో ఎదిగేందుకు కావాల్సిన చేయూతను అందిస్తున్నారు. అంతేకాదు.. ఇంజినీరింగ్, మెడిసిన్, వివిధ రకాల కళల్లో ప్రావీణ్యం కనబరిచే పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు కూడా అందిస్తున్నారామె. ఆరోగ్యం, విద్య, నైపుణ్యాల్ని



పెంపొందించుకోవడం, జీవనోపాధి.. ఇవన్నీ ప్రతి ఒక్కరి కనీస హక్కులు. అవగాహన నడుపాయాల్లేక చాలామంది గ్రామీణ ప్రజలు వీటికి దూరమవుతున్నారు. అందుకే నా ఎన్జీవో ద్వారా ఇవన్నీ వారికి దగ్గర చేస్తున్నా. గ్రామాల్లో ఉండే మహిళల్లో 90 శాతం మంది నిరక్షరాస్యులే . వారికి నాణ్యమైన విద్య అందిస్తే.. స్వయం ఉపాధి అవకాశాల్ని అందిస్తారు. తద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఇలాంటి మహిళలకూ ఆయా అంశాల్లో చేయూతను అందిస్తున్నాం.. అలాగే వారికి ఆన్‌లైన్ ఉపయోగంపై పట్టు పెంచేందుకూ కృషి చేస్తున్నాం.. ఈ డిజిటల్ లిటరసీ విధానాన్ని వాళ్లు అందిపుచ్చుకుంటే వాళ్ల జీవితాల్లో ఎన్నో సానుకూల మార్పులు చోటుచేసుకుంటాయి. అంటున్నారు షైఫాలిక. ఇలా తన సంస్థ ద్వారా ఇప్పటివరకు ఒడిశాలోని ఐదు జిల్లాల్లో.. సుమారు 250 గ్రామాలను అని రకాలుగా అభివృద్ధి చేశారామె.

**జి 20లో ప్రధాన అంశమదే !....** ప్రస్తుతం ఓ వైపు స్వచ్ఛంద సంస్థ పనులతో బిజీగా ఉన్నప్పటికీ.. తన కుటుంబ వ్యాపారమైన ఐఎంఎఫ్ఎ సంస్థలోని కార్పొరేట్ సమాజిక బాధ్యత విభాగానికి చీఫ్ ఆఫీసర్‌గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు ఆమె. ఔత్సాహిక వ్యాపారవేత్తలు, స్థూల-సూక్ష్మ వ్యాపారాలు ప్రారంభించిన మహిళల్ని కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో పలు అవగాహన కార్యక్రాలు, వర్క్‌షాప్స్ నిర్వహిస్తున్నారు. నా దృష్టిలో మహిళలు రెండు రకాలు. ఒకటి-అవకాశాలు ఉన్నవారు, రెండోది- అవకాశాలు లేనివారు. అవకాశాలున్న వారు ఎలాగైనా ఎదగగలుగుతారు. కానీ అవకాశాలు లేని వారికి చేయూత, ప్రోత్సాహం, అన్ని విధాలుగా వారికి శిక్షణ అందించడం అవసరం. జి 20 సదస్సులో ఇదే ప్రధాన అంశం కానుంది. జి20 దేశాల్లో అవకాశాలు అందని, ప్రోత్సాహం లేని ఔత్సాహిక మహిళా వ్యాపరావేత్తల సమస్యల్ని గుర్తించి.. వారికి విద్య, జీవన నైపుణ్యాలు నేర్పించడం పైనే చర్చిస్తున్నారు. అలాగే వారికి ఆయా అంశాలపై మెంటర్‌షిప్ ప్రోగ్రామ్స్ కూడా నిర్వహిస్తున్నారు. ఇక ఆయా దేశాల నుంచి వచ్చిన మెంటర్స్ ప్రసంగాలు, వ్యాపారవేత్తల సక్సెస్ స్టోరీస్. ఔత్సాహిక మహిళలకు స్ఫూర్తినిస్తాయి అంటున్నారు షైఫాలిక . ❑

# నెయ్యి స్వచ్ఛమైందో కాదో..



దేశీ నెయ్యిలో పోషకాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలూ మెండు. దీని వల్ల రుచితోపాటు ఆరోగ్యమూ. ఇన్ని ప్రయోజనాలున్న ఈ నెయ్యి స్వచ్ఛమైందో కాదో తెలుసుకునేదెలా..

**నీళ్లతో పరీక్ష..** గ్లాసు నీటిలో చెంచా నెయ్యి వేయండి. నెయ్యి నీళ్లపై తేలితే అది స్వచ్ఛమైంది. అదే అడుగుకు చేరితే కల్తీ అని.

**వేడి చేయడం ..** పాన్‌లో రెండు మూడు చెంచాల నెయ్యి వేసి కాసేపు వేడి చేయాలి. ఆ తర్వాత ఓ రోజంతా దాన్ని అలా వదిలేయాలి. మరుసటి రోజు అది చిన్న చిన్న రేణువుల్లా మారి సువాసనలు వెదజల్లుతుంటే స్వచ్ఛమైందేనని. మద్దలానే ఉంటే కల్తీ అని.

**ఉప్పుతో..** రెండు చెంచాల నెయ్యిలో అర చెంచా ఉప్పు వేసి పక్కన పెట్టాలి. ఇరవై నిమిషాల తర్వాత నెయ్యి రంగు మారితే అది కల్తీ అనే అర్థం.

**ఇలా కూడా కనిపెట్టొచ్చు...**

- కాస్త నెయ్యిని అరచేతిలో వేసుకోండి. కాసేపటికి అది కరిగితే నాణ్యమైందని అర్థం.
- చెంచా నెయ్యిని పాన్‌లో వేసి వేడి చేయాలి. వెంటనే కరిగి ముదురు చాక్లెట్ రంగులోకి మారితే అది స్వచ్ఛమైంది. కరగడానిక ఇఎక్కువ సమయం పట్టి లేత పసుపు రంగులోకి మారితే మాత్రం తేడా ఉన్నట్లు. ❑

# వీటి నిల్వలో జాగ్రత్తలు

**శాకాహారం, మాంసాహారం.. ఏదైనా ఘుమఘుమలాడాలంటే మసాలాలు దట్టించాల్సిందే! అయితే వాటిని నిల్వ చేయడంలో కొన్ని జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. అవేంటంటే !**

దాల్చినచెక్క, లవంగం, ధనియాలు, జీలకర్ర.. ఏ మసాలాలయినా గాలి చొరని గాజు సీసాల్లో ప్యాకెట్లు చింపి గాలికి వదిలేస్తే.. తేమ చేరి బూజు పడుతుంది. ఘాటైన వాసనలూ పోతాయి. ఫలితంగా వంటకాల్లో వాడినప్పుడు రుచిని కూడా క్రమంగా కోల్పోతాయి. దినుసుల్ని నూనె లేకుండా వేటికవే దోరగా వేయించుకుని.. అప్పుడు పొడి కొట్టుకుంటే మంచి పరిమళం ఉంటుంది. ఎండుమిర్చీ, ధనియాలూ, సోంపూ, కరివేపాకూ, జీలకర్ర వంటివాటినీ విడిగా దోరగా వేయించుకుని తర్వాత తగుపాళ్లలో కలిపి మసాలా పొడిలో కలుపు కోవాలి. ఆ కొట్టిన మసాలాపొడిని కూడా గాజు సీసాల్లోనో, చిన్నజాడీలోనో వేసుకుంటే మంచిది. కాసిన్ని ధనియాలూ, కొద్దిగా ఎండు మిర్చీ, జీలకర్ర కలిపి వేయించి పొడి చేసి పెట్టుకోండి. మీ పని సులువవుతుంది. ఈ పొడి చల్లితే వేపుళ్ల సువాసన వస్తాయి. ఈమిశ్రమానికి కాస్త మిరియాల పొడిచేర్చి చాట్ మసాలాలా వాడుకోవచ్చు. ❑



# కాజూ చికెన్



**కావలసిన పదార్థాలు:**
చికెన్ (బోన్‌లెస్): ఒక కప్పు, జీడిపప్పు, పావుకప్పు, శెనపిండి రెండు టేబుల్ స్పూన్లు, కార్న్‌ఫ్లోర్, మైదా, ఒక టేబుల్ స్పూన్ చొప్పున, పచ్చిమిర్చి: రెండు , కారం రెండు టీస్పూన్లు, పసుపు: పావు టీస్పూన్, ఉప్పు తగినంత, అల్లం వేల్లుల్లి పేస్ట్ : అర టీస్పూన్, మిరియాల పొడి: పావు టీ స్పూన్, తరం మసాలా, పావు టీసూప్పన్, నూనె: సరిపడా, కరివేపాకు, కొత్తిమీర కొద్దిగా, ఫుడ్ కలర్: చిటికెడు

**తయారీ విధానం :** ముందుగా చికిన్‌ను బాగా కడిగి చిన్నచిన్న ముక్కల్లా కోసు కోవాలి. గిన్నెలో చికెన్, చికెన్, బీడి పప్పు, శెనపిండి, మైదా, కార్న్‌ఫ్లోర్, తురిమిన పచ్చిమిర్చి, కారం మిరియాల పొడి, అల్లం వెల్లుల్లి పేస్ట్ పసుపు, ఉన్ను, గరం మసాలా, ఫుడ్‌కలర్ వేసి బాగా కలిపి అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక చికెన్ మిశ్రాన్ని విడివిడిగా వేసుకుని ఎర్రగా వేయించుకోవాలి. పై నుంచి కరివేపాకు, కొత్తిమీర తురుము చల్లుకుంటే కరకరలాడే కాజూ చికెన్ పకోడి సిద్ధం. ❑

# ఈ అలవాట్లతో ఆనందంగా..

**కొంతమంది అమ్మయిలు తెల్లవారుతుందంటేనే బోరు కొడుతున్నట్లు అనిపిస్తుంది. రోజంతా ఏదో పోగొట్టుకున్నట్లు ఉంటుంది. ఈ ఆలోచన లొస్తున్నాయంటే ఈ కింది అలవాట్లు నేర్చుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.**

**నవ్వుతూ..** ముఖంపై చిరునవ్వు చెదరకూడదు. నవ్వడంవల్ల మెదడులో డోపమైన్ విడుదలై మరింత సంతోషాన్నిస్తుంది. అలాగని తెచ్చి పెట్టుకున్నట్లుగా కాకుండా మనస్ఫూర్తిగా నవ్వాలి. ఆ భావం మనసును ఉత్సాహపరుస్తుంది. నిద్ర లేవగానే అద్దంలో చూసుకొంటూ.. ఓసారి నవ్వి చూడడి. ఉల్లాసంగా రోజు మొదలవ్వడమే కాదు, ప్రతికూల ఆలోచనలూ.. రావు. నవ్వు ముఖ కండరాలకు వ్యాయామంగా మారి రక్త ప్రసరణ కూడా బాగా జరుగుతుంది. దీంతో మీ ముఖారవిందం మరింత అందాన్ని తెచ్చిపెట్టుకుంటుంది. మరింకెందుకాలస్యం.. ఉదయం లేవగానే కోపం, విసుగులను దూరంగా నెట్టేసి, ఓసారి హాయిగా నవ్వేయండి.

**వ్యాయామం ...** ఉదయం శరీరమంతా బద్ధకంగా



అనిపించొచ్చు. కండరాలకు కాస్తంత కదలిక వచ్చేలా చిన్నచిన్న వ్యాయా మాలు చేస్తే చాలు. శరీరం ఉత్సాహాన్ని తెచ్చుకుంటుంది. లేదంటే రోజంతా ఆ బద్ధకం అలాగే ఉపంది, ఏ పనీ చేయబుద్ధికాదు. నిరుత్సాహంగానూ అనిపిస్తుంది. వ్యాయామంతో రోజుని ప్రారంభిస్తే ఎంతో ఆరోగ్యం. ఒత్తిడి, ఆందోళన వంటివీ.. దూరమై సంతోషం, ఆత్మ విశ్వాసం దరిచేరతాయి. ఇవన్నీ ముఖంలో ప్రతిఫలించి అందం, ఆరోగ్యం రెండూ సొంతమవుతాయి.

**నిద్ర...** రాత్రి మంచంపైకి చేరడానికి రోజూ నిర్ణీత సమయాన్ని పాటించాలి. 6-7 గంటల సమయాన్ని నిద్ర కేటాయిస్తేనే, తెల్లారే సరికి మెదడు ఉత్సాహంగా ఉంటుంది. రోజంతా చురుకుగా పని చేయగలుగుతుంది. లేదంటే అలసటగా అనిపించి, సమయం దొరికితే చాలు.. చిన్న కునుకు వేద్దామా అనిపిస్తుంటుంది. ఏ పనిపైనా.. ఆసక్తి రాదు.

**కృతజ్ఞతగా..** మనిషిగా జీవించగలిగే అదృష్టం కలుగుతున్నందుకు కృతజ్ఞతగా ఉండాలి. ఎన్నో అనారోగ్యాలు, కష్టాలు, సమస్యలమధ్య బతుకుతున్న ఆరికన్నా మన పరిస్థితి నయం కదా అనుకోవాలి. అప్పుడే జీవితాన్ని ప్రేమించగలుగుతాం. రోజూఐ ఎవరికైనా చిన్న సహాయాన్ని చేయాలనే నియమం ఎంతో ఆనందాన్నిస్తుంది. ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉంటూ.. ప్రతి నిమిషాన్నీ సంతోషంతగా మలుకోవడానికి ప్రయత్నిస్తే చాలు అంతా ఆనందమే. ❑

# సానుకూల పెంపకం అవసరం

**సానుకూల పెంపకమేపిల్లల ఎదుగుదలకు, వారు భవిష్యత్తులో పురోభివృద్ధి దిశగా అడుగులేయడానికి ఉపయోగపడిందని ఓ అధ్యయనం ద్వారా తెలిసింది. వారి పెంపకంలో ప్రధానంగా నాలుగు రకాలు కనిపించాయి. మీదే రకమో చూడండి..**



**అధికార పూర్వకం..** ఈ తరహా పెంపకంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు కఠినంగా ఉంటూ తాము పెట్టిన నియమాలను శిరసావహించేలా చేస్తున్నారు. ఎదురు ప్రశ్నించడానికి తల్లిదండ్రులు అనుమతించరు. పిల్లల వల్ల పొరపాటు జరిగితే శిక్షించడానికి కూడా వెనుకాడరు. దీంతో పిల్లల్లో ఆత్మవిశ్వాసం కొరవడటం, ఆందోళన, ఒత్తిడి, భయం వంటివి ఎక్కువగా కనిపించాయి.

**అదో లోకం...** పిల్లలతో అతితక్కువ కమ్యూనికేషన్, వారి జీవనశైలితో ప్రమేయం లేకుండా తల్లిదండ్రులు బాధతారహితంగా ఉంటారు. ఈ పెంపకంలో పెరిగిన పిల్లలు ఎదుటి వారి భావోద్వేగాలకు ప్రతిస్పందించడంలో వెనకబడ్డారు. ఆందోళన, ఒత్తిడితో కనిపించారు. ఎదుటి వారిని ప్రేమించలేక పోవడంతోపాటు అనవసర ద్వేషాన్ని పెంచుకొని హింసకి కూడా వెనుకాడని ప్రమాదకరమైన స్వభావం ఈ పిల్లల్లో కనిపించింది.

**మితి మీరిన స్వేచ్ఛ..** పిల్లలు అడిగిన వాటన్నింటికీ అనుమతివ్వడం, క్రమశిక్షణ, నియమాలు లేకుండా పెంచడం కనిపించింది. పిల్లలతో తమకెటువంటి సంఘర్షణ ఎదురు కాకూడదని తల్లిదండ్రులు భావించారు. వారిపై నమ్మకతోపాటు ఎదురయ్యే అనుభవాలతో వారే పాఠాలు నేర్చుకుంటారనే ఉద్దేశంతో స్వేచ్ఛనిచ్చారు పిల్లల ప్రవర్తనలో చెడు కనిపిచినా హద్దులు గీయలేదు. ప్రతికూల పరిణామాలెదురైనా నిర్లక్ష్యంగా వ్యవహరిచారు. ఇలా పెరిగిన పిల్లల్లో ఆలోచన లేకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం, నియమాలను, హద్దులను అంగీకరించక పోవడం, దూకుడు స్వభావం అలవాటై పోయాయి.

**సానుకూల ధోరణి...** ముఖ్యమైన అంశాల్లో మాత్రమే చిన్నారులకు నియమాలు, నిబంధనలు విధించారు. భవిష్యత్తులో అవి ఎలా ఉపయోగపడతాయో సున్నితంగా అవగాహన కలిగించి, ఇష్ట పూర్వకంగా పాటించేలా చేశారు. సమయ పాలన విలువ తెలిసేలా చేశారు. వారికి ఎక్కవ సమయాన్ని కేటాయించడం వారు చెప్పేది వినడంతో పాటు, వారి భావోద్వేగాలకు స్పందించారు. పొరపాటు జరిగినప్పుడు మరోసారి అలా కాకుండా అవగాహన కలిగించారు. సొంత నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహిం చారు. ఇవన్నీ వారిలో అందరిపట్ల గౌరవ మర్యాదలు, ప్రేమ వంటివి కలిగేలా చేశాయి. ❑

# దేవి పద్మాక్షి



**ఆమె పద్మోద్భవ, పద్మముఖి,** ఆ దేవి పద్మాక్షి, పద్మప్రియ. ఆ తల్లి పద్మహస్త, పద్మసుందరి, అంతటి మహిమా న్విత, మహామాత పద్మావతిగా శ్రీ వేంకటేశ్వరుని వక్షస్థలంపై కొలువుతీరింది. కోటి ప్రభలతో భక్తుల పాలిట కొంగు బంగారమై కరుణరసాన్ని కురిపిస్తోంది. అలమేలు మంగగా, ఆపదమొక్కులవాడికి సమంగా ఆరాధనలు అందుకుంటోంది. తిరుమలలో తండ్రి శ్రీనివాసుడు అధినేత అయితే, తిరుచానూరులో తల్లి పద్మా వతి అధినేత్రి. అయ్యవారిది సూర్య ప్రభ అయితే అమ్మవారిది చంద్రప్రభ ! అలమేలు అర్ధభాగమై లేనినాడు మంగ పతి వైభవమూ అసంపూర్ణమేనని భక్తుల విశ్వాసం. స్వామివారి తిరుమల క్షేత్రం ఎంత ప్రాచీనమో, శ్రీలక్ష్మికి నెలవైన తిరుచానూరూ అంతే ప్రాచీనం. ఒకే దివ్యశక్తి రెండు రూపాలుగా ఇరుక్షేత్రాల్లో ప్రకటితమవుతోంది. ఈ క్షేత్రానికి అలమేలుమంగపట్నమని కూడా పేరు. పూర్వం ఇక్కడ శుకమహరి ఆశ్రమం ఉన్నందున శ్రీశుకుని ఊరుగా పిలిచే వారట. అదే 'తిరుశుక నూరు'గా తిరుచ్చుకనూరు'గా కాలక్రమంలో 'తిరుచానూరు'గా మారిందంటారు. ఊరి నడిబొడ్డునున్న పద్మ సరోవరమనే కోనేటిలోనే సాక్షాత్తూ, శ్రీమహాలక్ష్మి బంగారు పద్మంలో అవతరించిందని పురాణ కథనం. ఆ దేవియే పద్మావతి, అలమేలుమంగ పేర్లతో పూజలు అందుంటోంది. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి నుంచి పద్మావతీదేవికి పసుపు కుంకుమలు, చందనం, చీరసారె, ప్రసాదాలు పంప టం ఆనవాయితీ. ఆ రోజు తిరుమల నుంచి అర్చకులు, భక్తులు కాలినడకన, ఏనుగులపై సారెను సంప్రదాయబద్ధం గా తిరుచానూరుకు మంగళ వాయిద్యాల తో తీసుకొస్తారు. వాటితో పద్మ సరోవర తీరాన పద్మావతి అమ్మవారికి, సుదర్శన భగవానునికి ఎంతో వైభవంగా తిరు మంజనం నిర్వహిస్తారు. ❑

ఆధ్యాత్మికం

# విరాట్ కోహ్లీకి గోల్డ్ మెడల్... ఎందుకో తెలుసా..?

**న్యూఢల్లీ:** వన్డే ప్రపంచకప్‌లో టీంఇండియా శుభారభం చేసింది. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్ లో భారత్ ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. అసీస్ నిర్దేశించిన 200పరుగుల లక్ష్య చేధనలో రోహిత్, ఇషాన్ కిషన్, శ్రేయల్ అయ్యర్, విఫలమైనా కోహ్లీ (85), కేఎల్ రాహుల్ (97) నిలదొక్కుకుని భారత్‌కు అద్భుతమైన విజయాన్ని అందించాడు. ఈమ్యాచ్‌లో కోహ్లీ బ్యాటింగ్‌లోనే కాదు ఫీల్డింగ్‌లోనూ అదరగొట్టాడు. ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ కూడా మంచి డ్రైవ్‌లు చేశారు.



ఈనేపథ్యంలో మ్యాచ్‌లో అత్యుత్తమ ఫీల్డింగ్ చేసిన ఆటగాడికి "బెస్ట్ ఫీల్డర్ ఆఫ్ ది మ్యాచ్ " అవార్డుతోపాటు గోల్డ్ మెడల్ ఇవ్వాలని భారత ఫీల్డింగ్ కోచ్ దిలీప్ నిర్ణయిచారు. ఈఅవార్డు కోసం కోహ్లీ, శ్రేయస్, ఇషాన్ పోటీ పడగా.. చివరకు విరాట్‌కు అవార్డు దక్కింది. బుమ్రా బౌలింగ్‌లో అసీస్ ఓపెనర్ మిచెల్ మార్ష్ (0) ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో ఉన్న కోహ్లీ మెరుపు వేగంతో డ్రైవ్ చేసి అందుకున్నాడు. దీంతో అతడిని బెస్ట్ ఫీల్డర్‌గా ఎంపిక చేశారు. ఇషాన్ శ్రేయస్ అయ్యర్ కూడా బాగా ఫీల్డింగ్ చేశారని దిలీప్ ప్రశంసించాడు.

గోల్డ్‌మెడల్ విజేతగా కోహ్లీ పేరుతో ప్రకటించగానే భారత ఆటగాళ్లందరూ కేరింతలు కొట్టారు. అనంతరం కోచ్ దిలీప్ గోల్డ్‌మెడల్ బహుకరిస్తుంగా..కోహ్లీ మెడలో వేయాలని కోరాడు. దీంతో బంగారు పతకాన్ని కోహ్లీ మెడలో వేశాడు. అనంతరం ఫోటోలకు ఫోజులిచ్చారు.



# న్యూజిలాండ్ వరుసగా రెండో విజయం

## నెదర్లాండ్‌పై 99పరుగుల తేడాతో గెలుపు

## ఐదువికెట్లు పడగొట్టిన బౌలర్ మిచెల్ శాంటర్న్

## పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన కివీస్

**హైదరాబాద్:** వన్డేప్రపంచ కప్ 2023లో న్యూజిలాండ్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ గెలుపొందింది. ఉప్పల్‌వేదికగా నెదర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 99పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో ప్రపంచ కప్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని పదిలం చేసుకుంది. 323పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ 46.3 ఓవర్లలో 223పరుగులకు ఆలౌటైంది. నెదర్లాండ్ బ్యాటర్లలో కోలిన్ అంకెర్మాన్ (69: 73బంతుల్లో, 5ఫోర్లు ) అర్థశతకంతో రాణించగా మిగిలినవారు విఫలం అయ్యారు. కివీస్ బౌలర్లలో మిచెల్ సాంటర్నర్ ఐదువికెట్లతో నెదర్లాండ్ పతనాన్ని శాసించగా మాట్ హెన్రీ మూడు వికెట్లు, రచిన్ రవీంద్ర వికెట్ పడగొట్టారు. అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 322 పరుగులు చేసింది. కివీజ్ బ్యాటర్లలో విల్‌యంగ్ (70: 80బంతుల్లోన్ల 7ఫోర్లు, 2సిక్స్‌లు), టామ్ లాథమ్ (53: 46బంతుల్లో 6ఫోరున్ల , 1సిక్స్ ), రచిన్ రవీంద్ర (51: 51బంతుల్లో 3ఫోర్లు ,1సిక్స్ )ఆఫ్ సెంచరీలు చేశారు.

డారిల్ మిచెల్ (48: 47బంతుల్లో 5ఫోర్లు , 2సిక్స్‌లు )త్రుటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. దేవాన్ కాన్వే (32) రాణించగా ఆఖరి ఓవర్లో మిచెల్ సాంట్నర్ (36: 17బంతుల్లోన్ల 3ఫోర్లు ,2సిక్స్‌లు )దూకుడుగా ఆడటంతో కివీస్ స్కోర్ మూడు వందలు దాటింది. నెదర్లాండ్ బౌలర్లలో ఆర్యన్ దత్, పాల్ వాన్ మీకెరెన్, రోలోఫ్ వాన్‌డెర్ మెర్వేలు తలా రెండు వికెట్లు తీయగా బాస్‌డి లీడే ఓవికెట్ పడగొట్టాడు.

# స్పోర్టింగ్ నేషన్‌దిశగా భారత్ పయనం

### అందుకు ఆసియా క్రీడల ఫలితాలే ఉదాహరణ

### -ఒలింపిక్ గోల్డ్‌మెడలిస్ట్ నీరజ్‌చోప్రా




**హైదరాబాద్:** భారత్ స్పోర్టింగ్ నేషన్‌దిశగా పయనిస్తుందని ఒలింపిక్ గోల్డ్‌మెడలిస్ట్ నీరజ్‌చోప్రా అన్నారు. సోమవారం హైదరాబాద్ వచ్చిన నీరజ్ గచ్చిబౌలిలోని గోపీచంద్ అకాడమీని సందర్శించాడు. అనంతరం బంజారాహిల్స్‌లో జరిగిన ఓకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోలిస్తే క్రీడారంగ పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయన్నారు. క్రీడాకారులు, క్రీడారంగం అభివృద్ధి చెందుతుందని అనడానికి ఆసియా క్రీడల ఫలితాలే నిరద్శనం అన్నారు. గత ఆసియాకప్ కంటే ఈసారి 37పథకాలు అధికంగా సాధించడంతో పాటు 100మెడల్స్ మైలురాయిని కూడా అధిగమిచామని పేర్కొన్నారు. ఈస్ఫూర్తితో మరింత మంది క్రీడాకారులు తయారువుతారని ఇంత పెద్దదేశంలో ఇప్పటికిప్పుడు అత్యద్భుతంగా క్రీడామౌలిక సదుయాలను మెరుపర్చాలంటే కష్టమని ఇందుకు కొంత సమయం పడుతుందన్నారు. ఈలోపు యువత తమకు అదుబాటులో ఉన్న సదుయాలను ఉపయోగించి, పట్టుదల ఓపికతో లక్ష్యం దిశగా ప్రయాణం చేయాలని సూచించారు. హైదరాబాద్ గురించి మాట్లాడుతూ తాను గచ్చిబౌలి నుంచి వస్తుండగా చేస్తే ఎత్తైన భవనాలు, ఎంఎస్సీ కంపెనీలతో రూపురేఖలు మొత్తం మారిపోయాయని తెలిపారు. హైదరాబాద్‌లో స్పోర్టింగ్ కల్చర్ చాలా బాగుంటుందని ఇక్కడ బ్యాడ్మింటన్, వాటర్ స్పోర్ట్స్‌కు మంచి సదుపాయాలున్నాయని నీరజ్ చోప్రా పేర్కొన్నారు.

# ఇద్దరు క్రికెటర్లపై హెచ్‌సిఎ వేటు

### మహ్మద్ బాబిల్లేవ్, శశాంక్ మెహ్రోత్రాలపై ఐదేళ్లపాటు నిషేధం

### జట్టు ఎంపిక సమయంలో తప్పుడు పత్రాలు అందజేశారని ఆరోపణ

**హైదరాబాద్:** హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సిఏ ) తాజాగా ఇద్దరు క్రికెటరన్లపై నిషేదం వేటు వేసింది. అండర్ 19, క్రికెటర్ మహ్మద్ బాబిల్లేవ్, రిజిస్టర్ అటగాడు శశాంక్ మెహ్రోత్రాలను ఐదేళ్లపాటు నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జట్టు ఎంపిక సమయంలో వీరిద్దరూ తప్పుడు పత్రాలు సమర్పించినట్లు హెచ్‌సిఏ నిర్ధారించింది. మోసపూరితంగా పత్రాలు రూపొందించి, వాటి సాయంతో జట్టుకు ఎంపికవ్వాలని భావించారని హెచ్‌సిఏ ఆరోపించింది.

దీనిపై హైదరాబాద్ క్రికెట్ సంఘం సిఈఓ సునీల్ కాంటే స్పందించారు. తమ విచారణలో సదరు ఆటగాళ్ల దోషులని నిర్ధారణ అయియ్యిందని, దాంతో వారిని జట్ల నుంచి తొలగించామని వెల్లడించారు. హెచ్‌సిఏ నిబంధనల పట్ల క్రికెట్ క్లబ్బులు, కోచింగ్ అకాడమీలు ఆటగాళ్లకు అవగాహాన కల్పించాలని సూచించారు. మెరుగైనక్రికెట్ వ్యవస్థ కోసం తాము కృషి చేస్తున్నామని కాంటే పేర్కొన్నారు.

# చమురు ధరలు పైపైకి

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ ఇజ్రాయెల్‌పై పెద్దఎత్తున రాకెట్ల దాడి చేసింది. ఈ దాడిలో ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంతం ఎక్కువగా దెబ్బతింది. వందలాది మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి ప్రారంభించిన తర్వాత చమురు ధరలు సోమవారం 4శాతానికిపైగా పెరిగాయి. ముడిచమురు అధికంగా ఉన్న ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొనడంతో చమురు సరఫరాలపై ఆందోళనలు తలెత్తాయి. దీంతో ముడి చమురు ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఆసియా మార్కెట్లో బ్రెంట్ 4.7 శాతం పెరిగి 86.65 డాలర్లకు చేరుకోగా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియన్ 4.5శాతం పెరిగి 88.39 డాలర్లకు చేరుకుంది. రష్యా, సౌదీ అరేబియా ఉత్పత్తి కోతల కారణంగా సరఫరా తగ్గిపోవడంతో చమురు ధరలు ఇప్పటికే పెరిగాయి. తాజాగా ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధ సంక్షోభం ప్రపంచ ద్రవ్యోల్బణ ఆందోళనలను మరింత పెంచుతోంది. ప్రధాన చమురు ఉత్పత్తి దేశాల్లో ఇరాన్ కూడా ఒకటి. తాజాగా ఈ దేశం హమాస్‌కు మద్దతిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి ప్రతీకారంగా ఒకవేళ ఇరాన్‌పై దాడులు జరిగితే పరిస్థితులు దిగజారుతాయి. చమురు సరఫరాకు కీలకంగా ఉన్న హార్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతలు తప్పవు. గతంలో ఓ సారి అమెరికా యుద్ధనౌకల్ని పంపేందుకు యత్నించిన సమయంలో హార్ముజ్‌ను మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించింది. తాజా ఉద్రిక్తతలు ప్రస్తుతం ఈ ప్రాంతానికి మాత్రమే పరిమితమైతే ఫర్వాలేదు. కానీ సౌదీ అరేబియా సహా ఇతర దేశాల వరకు పాకితే మాత్రం ప్రమాదం పొంచి ఉన్నట్లేనని నిపుణులు విశ్లేషిస్తున్నారు.





# 'షెకెల్'కు సెంట్రల్ బ్యాంకు మద్దతు

**జెరూసలేం, అక్టోబరు 9:** ఇజ్రాయెల్, గాజా మధ్య నెలకొన్న యుద్ధం, సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో బ్యాంకు ఆఫ్ ఇజ్రాయెల్ సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. బహిరంగ మార్కెట్లో గరిష్టంగా 30 బిలియన్ డాలర్ల విదేశీ కరెన్సీని విక్రయించే ప్రణాళికలను సోమవారం ప్రకటించింది. దీంతో ఆ దేశ కరెన్సీ షెకెల్ భారీ నష్టాల నుంచి కోలుకుంది. గాజాలో పాలస్తీనా తీవ్రవాదులతో ఇజ్రాయెల్ పోరు నేపథ్యంలో ఆర్థిక పరిస్థితిని స్థిరీకరించే లక్ష్యంతో సెంట్రల్ బ్యాంకు ఈ నిర్ణయం తీసుకుందని నివేదిక వెల్లడించింది. స్వాప్ మెకానిజమ్ ద్వారా లిక్విడిటీని అందించేలా కృషి చేయనుంది. అలాగే మారకపు రేటులో అస్థిరత, మార్కెట్లు సాఫీగా కార్యకలాపాలకు అవసరమైన ద్రవ్యతను నిర్ధారించడానికి రాబోయే కాలంలో మార్కెట్లో జోక్యం చేసుకుంటామని తాజాగా విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. ప్రకటనకు ముందు షెకెల్ 2 శాతానికిపైగా క్షీణించింది. డాలర్ మారకంలో 3.92 వద్ద 7-1/2 సంవత్స రాల కనిష్టస్థాయికి చేరుకుంది. ఇప్పటికే బలహీనంగా ఉన్న షెకెల్ 2023లో యునైటెడ్ స్టేట్స్ కరెన్సీకి వ్యతిరేకంగా 10శాతం క్షీణతను నమోదు చేసింది. ఈ క్షీణతకు ప్రధానంగా ప్రభుత్వ న్యాయపరమైన సమగ్ర ప్రణాళిక కారణంగా చెబుతున్నారు. ఇది విదేశీ పెట్టుబడులను గణనీయంగా పరిమి తం చేసిందని కూడా తెలిపింది. ముఖ్యంగా దేశంలోని టెక్ రంగానికి విదేశీ ప్రవాహాల పెరుగుదల మధ్య 200 బిలియన్ డాలర్లకు మించిన విదేశీ నిల్వలు పేరుకుపోవడంతో, ఇజ్రాయెల్ 2008 నుంచి విదేశీ కొనుగోళ్ల ద్వారా గణనీయమైన మొత్తాన్ని సంపాదించింది. ఎగుమతిదారులను రక్షించేలా ఈ ప్రణాళికలని బ్యాంకు ఆఫ్ ఇజ్రాయెల్ గవర్నర్ అమీర్ యారోన్ రాయిటర్స్‌కు తెలియ చేశారు. కాగా ఇజ్రాయెల్ పాలస్తీనా యుద్ధంతో గ్లోబల్ క్రూడాయిల్ ధరలు భగ్గుమంటున్నాయి. ఇజ్రాయెల్‌పై హమాస్ మిలి టెంట్ల మెరుపుదాడి, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు వరుస వైమానిక దాడులు అక్కడి ప్రజలకు అతలాకుతలం చేస్తున్నాయి.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, అక్టోబరు 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభ మైన మార్కెట్లు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఉద్రిక్తతలు మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. చమురు ధరలు పెరగడమూ సూచీలను కలవరపెట్టింది. ఇదే కారణంతో అంతర్జాతీయ మార్కెట్లలోనూ అనిశ్చితులు నెలకొన్నాయి. చివరికి సెన్సెక్స్ 483.24 పాయింట్లు క్షీణించి 65,512.39 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 141.15 పాయింట్లు నష్టపోయి 19,512.35 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సి ఎల్ టెక్నాలజీ, టిసిఎస్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, ఎస్‌బిఐ, ఏసియన్ పెయింట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టైటాన్ కంపెనీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. ప్రధానమంత్రి కుసుమ్ నుంచి రూ.149.71 కోట్ల ఆర్డర్ లభించినట్లు శక్తి పంప్స్ సోమవారం వెల్లడించింది. దీంతో ఈ షేరు 1.78శాతం క్షీణించి రూ.900 వద్ద నిలిచింది. కొత్త వెబ్ ఆధారిత కమొడిటీ డెరైవేటివ్స్ ప్లాట్‌ఫామ్‌ను తెరిచేందుకు సెబి టెక్ ప్యానెల్ నుంచి తమ ఆమోదం లభించినట్లు ఎంసిఎక్స్ వెల్లడించింది. కంపెనీ షేర్లు 1.25శాతానికిపైగా పెరిగి రూ.2,065 వద్ద నిలిచింది. ఇంట్రాడేలో ఈ షేరు రూ.2,150 వద్ద యేడాది గరిష్టానికి చేరింది.

# టాప్‌గేర్‌లో రిటైల్ వాహన విక్రయాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** సెప్టెంబరులో వాహన రిటైల్ విక్రయాలు 20 శాతానికిపైగా పెరిగాయి. పండుగ సీజన్ నేపథ్యంలో విక్రయాలు ఊపందుకున్నాయని వాహన డీలర్ల సమాఖ్య సోమవారం తెలిపింది. 2022 సెప్టెంబరులో 15,63,735 యూనిట్ల విక్రయాలు నమోదైనట్లు వెల్లడించింది. అవి గత నెలలో 20శాతం పెరిగి 18,82,071 యూనిట్లకు చేరినట్లు పేర్కొంది. దేశవ్యాప్తంగా 1,352 ఆర్‌టిఒ కార్యాలయాల నుంచి సమాచారాన్ని సేకరించినట్లు వెల్లడించింది. ద్విచక్ర వాహన విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 22 శాతం పెరిగి 13,79,137 యూనిట్లకు చేరాయి. క్రితం యేడాది ఇవి 10,78,286 యూనిట్లుగా ఉన్నాయి. ప్రయాణికుల వాహన రిజిస్ట్రేషన్లు క్రితం యేడాది సెప్టెంబరులో 2,79,137 యూనిట్లుగా నమోదు కాగా, ఈ సారి అవి 19శాతం పెరిగి 3,32,248 యూనిట్లకు చేరాయి. కొత్త వాహనాల విడుదల కూడా విక్రయాలు పుంజుకోవడానికి దోహదం చేసినట్లు ఫాడా తెలిపింది. ట్రాక్టర్ల విక్రయాలు మాత్రం క్రితం యేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం సెప్టెంబరులో 10శాతం తగ్గి 54,492 యూనిట్లకు పడిపోయాయి. త్రిచక్ర వాహన విక్రయాల్లో 49శాతం వృద్ధి నమోదైంది. క్రితం యేడాది 68,937 యూనిట్లు అమ్ముడు కాగా, ఈ సంవత్సరం అవి 1,02,426 యూనిట్లకు చేరాయి. వాణిజ్య వాహన విక్రయాలు వార్షిక ప్రతిపాదికన ఐదు శాతం పెరిగి 80,804 యూనిట్లకు చేరాయి.



# పసిడి ధరలపై ఇజ్రాయెల్-హమాస్ 'వార్' ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి. వరుసగా నాలుగు రోజుల నుంచి బంగారం ధర ఏకంగా 10 గ్రాములకు రూ.1000 వరకు పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు సోమవారం రూ.200 మేర పెరిగింది. చెన్నైలో రూ.53,650, ముంబైలో రూ.53,350, ఢిల్లీలో రూ.53,500, కోల్‌కతాలో రూ.53,350, బెంగళూరులో రూ.53,500, కేరళలో రూ.53,350, వడోదరలో రూ.53,400, జైపూర్‌లో రూ.53,500, కోయంబత్తూరులో రూ.53,650, మంగళూరులో రూ.53,500, నాసిక్‌లో రూ.53,380, బళ్లారిలో రూ.53,500గా ఉన్నాయి. ఇక 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.220 మేర పెరిగింది. ఈ క్రమంలో దేశంలో ప్రముఖ నగరాల్లో ధరలనుగమనిస్తే, చెన్నైలోరూ.58,530, ముంబైలో రూ.58,200, ఢిల్లీలో రూ.58,350, కోల్‌కతాలో రూ.58,200, బెంగళూరులో రూ.58,200, కేరళలో రూ.58,200, వడోదరలో రూ.58,250, జైపూర్‌లో రూ.58,350, కోయంబత్తూరులో రూ.58,530, మంగళూరులో రూ.58,200, నాసిక్‌లో రూ.58,230, బళ్లారలో రూ.58,200 వద్ద కొనసాగుతున్నాయి. అదేవిధంగా విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,350లు ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.58,200లుగా కొనసాగుతున్నాయి. వెండి ధర కేజీకి రూ.500 పెరిగి రూ.75,500 వద్ద రిటైల్ విక్రయాలు కొనసాగుతున్నాయి.



# వాణిజ్యం

## అరేబియా పెట్రోలియం షేర్ల పతనం

**ముంబై, అక్టోబరు 9:** అరేబియా పెట్రోలియం సోమవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. మార్కెట్లోకి షేర్లు 10.57 శాతం ప్రీమియం రేటును లిస్ట్ అయ్యాయి. అయితే సోమవారం బలహీన మార్కెట్లలో అరేబియా పెట్రోలియం షేర్లు రూ.77.40 వద్ద లిస్టయ్యాయి. అయితే తర్వాత కొద్దిసేపటికే ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో 4శాతం మేర క్షీణతను నమోదుచేశాయి. దీంతో ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ ప్లాట్‌ఫారమ్‌లో కంపెనీ షేరు ధర పడిపోయి రూ.74.25కి చేరుకున్నాయి. అరేబియన్ పెట్రోలియం ఐపిఒ మొత్తం 19.91 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ ఐపిఒ రిటైల్ కోటా 23.19 రెట్లు, ఇతర కేటగిరీల్లో సభ్యత్వం 15.72 రెట్లు నమోదైంది. ఐపిఒ కోసం లాట్ పరిమాణాన్ని 2వేల షేర్లుగా కంపెనీ నిర్ణయించింది. ఎవరైనా ఇన్వెస్టర్‌ఇందులోపాల్గొనాలంటే రూ.1,40,000 కనీస పెట్టుబడిగా పెట్టారు. సెప్టెంబరు 25న తెరవబడి ఐపిఒ సెప్టెంబరు 27న ముగిసింది. ఈ క్రమంలో ఐపిఒ ధరను రూ.70గా కంపెనీ ప్రకటించింది. దీని ద్వారా కంపెనీ రూ.20.24 కోట్లను మార్కెట్ల నుంచి సమీకరించింది.

## ఇ-ఫ్యాక్టరీ ఎక్స్‌పీరియన్సెస్ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, అక్టోబరు 9:** స్టాక్‌మార్కెట్లో సోమవారం ఇ-ఫ్యాక్టరీఎక్స్‌పీరియన్సెస్ ఐపిఒ ఎంట్రీ ఇచ్చింది. స్టాక్ మార్కెట్లో 53.33 శాతం ప్రీమియంతో ఐపిఒ ఎన్ఎస్ఇలో రూ.115 ధర వద్ద అద్భుతమైన జాబితాను నమోదుచేసింది. పైగా లిస్టింగ్ జరిగిన కొద్ది సేపటికే కంపెనీ షేర్లు 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో కంపెనీ షేరు ధర రూ.120.75 స్థాయికి చేరుకుంది. ఇ-ఫ్యాక్టరీ ఎక్స్‌పీరియన్సెస్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్‌కోసం సెప్టెంబరు 27నుంచి అక్టోబరు 3 వరకు తెరవబడింది.ఐపిఒ కోసం ప్రైస్ బ్యాండ్ రూ.71 నుంచి రూ.75గా కంపెనీ నిర్ణయించింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ 25.92 కోట్లకు చేరింది. దీని కోంస 34.56 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. ఐపిఒలో ఒక్కో లాట్ పరిమాణం 1600షేర్ల చొప్పున విక్రయించింది. అంటే ఐపిఒలో పాల్గొనాలంటే ఇన్వెస్టర్లు కనీసం రూ.1,20,000 పెట్టుబడిగా పెట్టారు. ఈ ఐపిఒకు మార్కెట్ల నుంచి అపూర్వమైన స్పందన రావడంతో 4 రోజుల్లో 80 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.7.38 కోట్లను సమీకరించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.